సాక్షి 24|7
పెద్దపల్లి
సోమవారం 28-8-2017



అటకెక్కిన రైతు సర్వే!

- రైతు సమగ్ర సర్వే అంతా అస్తవ్యస్తం
- ఆన్‌లైన్ అంతా గందరగోళం
- 50 శాతం పూర్తి కాని వైనం
- రైతులకు ఇచ్చే రూ.4 వేలు అందడం కష్టమే?

వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రైతు సమగ్ర సర్వే జిల్లాలో ముందుకు సాగడంలేదు. దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ ఇంకా పూర్తికాలేదు. దీంతో రైతులకు ప్రభుత్వం అందించే ఎకరాకు రూ.4 వేలు సమయానుకూలంగా అందే పరిస్థితి కనిపించడం లేదు. జిల్లాలోని 14 మండలాల్లో 1,01,725 మంది రైతులు దరఖాస్తు చేసుకోగా... ఇప్పటి వరకు కేవలం 61, 491 దరఖాస్తులు మాత్రమే ఆన్‌లైన్ చేయడం గమనార్హం.

-కమాన్‌పూర్(మంథని)

- వివరాలు 2లో▸



టెట్ తప్పనిసరి



- ప్రైవేటు ఉపాధ్యాయులకు టెట్ తంటాలు
- 2019, మార్చి 31 నాటికి వెసులుబాటు
- కసరత్తు ప్రారంభించిన జిల్లా విద్యాశాఖ
- కొందరే అర్హులు • ప్రైవేట్ పరిస్థితి అగమ్యగోచరం

ప్రైవేట్ పాఠశాలల్లో బోధించాలనుకుంటున్నారా? అయితే మీరు టెట్(ఉపాధ్యాయ అర్హత పరీక్ష) ఉత్తీర్ణులు కావాలి. టెట్ అర్హత లేకుంటే బోధనకు అనర్హులు. ఇన్నాళ్లు డీఎస్సీ పరీక్షకు హాజరు కావాలంటే టెట్ నిబంధన ఉండేది. కానీ ప్రైవేట్ విద్యాసంస్థల్లోనూ బోధించాలంటే టెట్ అర్హత ఉండాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. టెట్ అర్హత లేని వారు 2019, మార్చి 31 నాటికి పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలని నిబం ధన విధించింది. ఈ మెలికతో జిల్లాలోని పలు ప్రైవే ట్ పాఠశాలల్లో పనిచేస్తున్న వారు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న వారిలో తక్కువ శాతం మంది మాత్రమే టెట్ అర్హులు ఉన్నారని తెలిసింది. కేంద్రం నిబంధనతో విద్యాశాఖ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల వివరాలను సేకరించే పనిలో పడింది.

- సుల్తానాబాద్/కోల్‌సిటీ - వివరాలు 2లో▸

రౌడీ షీటర్ దారుణ హత్య

గోదావరిఖనిలో ఆదివారం ఉదయం నట్టింట్లో ఓ రౌడీ షీటర్ దారుణ హత్యకు గురయ్యాడు. నగరంలోని ఉదయ్‌నగర్‌లో నివాసం ఉండే రౌడీషీటర్ ఆరుకోళ్ల శ్రీనివాస్ ఉరఫ్ బుగ్గల శ్రీను (39)ను ఆరుగురు వ్యక్తులు కత్తులతో విచక్షణా రహితంగా పొడిచి చంపారు. అడ్డుకోబోయిన భార్యపైనా దాడి చేశారు. భూ వివాదమే ఈ హత్యకు కారణమని తెలుస్తోంది. – గోదావరిఖని(రామగుండం)

- వివరాలు మెయిన్, 3లో▸



ఆరుకోళ్ల శ్రీనివాస్(ఫైల్)



పెద్దపల్లిలోని వినాయకునికి మహిళల పూజలు

గణనాథునికి హారతి

జిల్లా వ్యాప్తంగా నవరాత్రులు ఘనంగా సాగుతున్నాయి. వీధివీధిన కొలువుదీరిన గణపయ్యలు పూజలందుకుంటున్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఆయా మండపాలల్లోని వినాయకులకు భక్తులు నైవేద్యాలు సమర్పించారు. మహిళలు హారతి ఇచ్చి సల్లంగా చూడాలని వేడుకున్నారు. రాత్రి పూట పలుసాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగాయి.

- సాక్షి ఫొటోగ్రాఫర్, పెద్దపల్లి

మినీ FOCUS


- వివరాలు 7లో▸

పదావు నేలల్లో.. సింగూరు పరవళ్లు

మభ్యపెడుతున్న సీఎం కేసీఆర్

రైతులను మభ్యపెట్టేందుకు సీఎం కేసీఆర్ ఎకరానికి రూ.4 వేలు అందిస్తానని మరో కపటనాటకం ఆడేందుకు సిద్ధపడుతున్నాడని మాజీ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. దళితులకు మూడెకరాల భూమి, అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఇంటికో ఉద్యోగం ఇస్తామని మాయమాటలతో గద్దెనెక్కిన టీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను నిలువునా దగా చేసిందన్నారు.

- వివరాలు 6లో▸



లోకాన్ని చూపిద్దాం

వివరాలు 8,9లో▸

అటకెక్కిన రైతుసర్వే!

కమాన్‌పూర్(మంథని): మాభూమి – మాపంట పేరు మీద వ్యవసాయశాఖ అధికారులు చేపట్టిన రైతు సమగ్ర సర్వే కార్యక్రమం సిబ్బంది కొరతతో ఆన్‌లైన్ ప్రక్రియ నత్తనడకన కొనసాగుతోంది. జిల్లాలో 14 మండలాలు ఉండగా రామగుండం మండలం అర్బన్ మండలం మినహా మిగితా 13 మండలాల్లో 12 మండలాలకు మండల వ్యవసాయాధికారులున్నారు. ఒక మంథని మండలానికి మాత్రం మండల వ్యవసాయాధికారి పోస్టు ఖాళీగా ఉంది. అంతే గాకుండా జిల్లాలోని వివిధ మండలాల్లో 37 మంది వ్యవసాయ విస్తీర్ణ అధికారి(ఏఈవో)లు విధుల నిర్వహిస్తుండగా 11 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మండల వ్యవసాయశాఖ కార్యాలయాల్లో సిబ్బంది కొరతతో పాటు ఇటర్నెట్ సౌకర్యాల అంతరాయం కారణంగా ఆన్‌లైన్ ప్రక్రియలో తీవ్ర జాప్యం చోటుచేసుకుంది.

‘ఖరీఫ్’ వరకు పూర్తయ్యేనా?

తెలంగాణ ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ నుంచి రైతులకు ఎకరాకు రూ. 4 వేలు పెట్టుబడి కింద అందించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే వ్యవసాయశాఖ అధికారులు గ్రామగ్రామాన ఇంటింటా రైతు సమగ్ర సర్వే కార్యక్రమానికి ఈ ఏడాది మే నుంచి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో రైతుల నుంచి వ్యసాయాధికారులు దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేయాల్సి ఉంది. నెలలు గడుస్తున్నా... ప్రక్రియ ముందుకు సాగడంలేదు. దీంతో ప్రభుత్వం అందించే ఎకరాకు రూ.4 వేలు రైతులకు అందే అవకాశాలు ఎంతమేరకు సఫలమవుతాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రక్రియ పూర్తిచేస్తాం..

ఆన్‌లైన్ ప్రక్రియ ఆశించిన స్థాయిలో ముందుకు సాగడంలేదనే విషయం వాస్తవమే. సమస్యలు అధిగమించి త్వరితగతిన ఈ నెల చివరి వరకు ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తిచేసేల చర్యలు తీసుకుంటున్నాం. పెద్దపల్లి ట్రినిటీ, మంథని జేఎన్‌టీయూ కళాశాల కంప్యూటర్లను ఉపయోగించుకుంటాం. తొందర్లోనే పూర్తిచేస్తాం.

– ఏడీవో తిరుమల్‌ప్రసాద్

కార్మికుల హక్కుల కోసం పోరాడిన ‘మాదాసు’



నివాళులర్పిస్తున్న ప్రభుత్వవిప్ నల్లాల ఓదెలు

గోదావరిఖని(రామగుండం): గోదావరిఖనికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మాదాసు రామ్మూర్తి తండ్రి మాదాసు బాణయ్య అనారోగ్యంతో మృతి చెందగా.. ఆయన కుటుంబాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కుమార్ తదితరులు ఆదివారం పరామర్శించారు. గాంధీనగర్‌లోని వారి నివాసంలో బాణయ్య చిత్రపటం వద్ద పూలు సమర్పించి నివాళులర్పించారు. దళిత కుటుంబానికి చెందిన బాణయ్య గ్రామంలో దొరతనాన్ని ఎదిరించి కొత్తగూడెంలోని బొగ్గుగనుల్లో మొదట పనిచేశాడని, గోదావరిఖనిలో 1961లో బొగ్గుగనుల ప్రారంభంలో ఇక్కడ కూడా విధులు నిర్వహించారని అన్నారు. కార్మికులకు జరిగే అన్యాయాలపై అధికారులను ఎదిరించి సమస్యల పరిష్కారం కోసం ఎనలేని సేవ చేశారని వారు గుర్తు చేశారు.

30, 31న ఏకలవ్య క్రీడోత్సవాలు

కరీంనగర్‌స్పోర్ట్స్: తెలంగాణ ఎరుకుల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈనెల 30, 31 తేదీల్లో ఏకలవ్య క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఎరుకుల యువజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కెమసారం తిరుపతి తెలిపారు. కరీంనగర్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. ఎరుకుల కులస్తుల కోసం పోటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కబడ్డీ పోటీలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు.

‘టెట్’ తప్పనిసరి

సుల్తానాబాద్/కోల్‌సిటీ: ప్రైవేట్ పాఠశాలల్లో బోధించాలనుకుంటున్నారా? అయితే మీరు టెట్(ఉపాధ్యాయ అర్హత పరీక్ష) ఉత్తీర్ణులు కావాలి. టెట్ అర్హత లేకుంటే బోధనకు అనర్హులు. ఇన్నాళ్లు డీఎస్సీ పరీక్షకు హాజరుకావాలంటే టెట్(ఉపాధ్యాయ అర్హత పరీక్ష) నిబంధన ఉండేది. కానీ ప్రైవేట్ విద్యాసంస్థల్లోనూ బోధించాలంటే టెట్ అర్హత ఉండాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. టెట్ అర్హత లేని వారు 2019, మార్చి 31 నాటికి పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలని నిబంధన విధించింది. ఈ మెలికతో జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న వారు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న వారిలో 30 శాతం మాత్రమే టెట్ అర్హులు ఉన్నారని తెలిసింది. కేంద్రం నిబంధనతో విద్యాశాఖ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల వివరాలను సేకరించే పనిలో పడింది.

ఉపాధ్యాయ వృత్తిని చేపట్టే వారికి తప్పని సరిగా టెట్ ఉండాలనే నిబంధన అమలుకానున్న నేపథ్యంలో ప్రైవేటు పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా మారనుంది. జిల్లాలో ఎన్నో ప్రైవేటు విద్యాసంస్థలు నిబంధనలకు విరుద్ధంగా పుట్టుకొస్తున్నాయి. కొన్ని పాఠశాలల్లో కనీస విద్యార్హత లేని వారు సైతం బోధిస్తున్నారు. ఈక్రమంలో కేంద్రం విధించిన నిబంధనతో జిల్లాలోని చాలా పాఠశాలలు మూతపడే పరిస్థితి వచ్చేలా ఉంది.

జిల్లాలో పరిస్థితి ఇలా

పెద్దపల్లి జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలు 218 ఉన్నాయి. ఇందులో విద్యార్థులు లక్ష 3వేల25మంది ఉండగా 4500 మంది ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారు. ఇందులో టెట్ అర్హత ఉన్నవారు 1260 మంది మాత్రమే అర్హత పొందినట్లు ప్రభుత్వ రికార్డులు చెపుతున్నాయి. ప్రభుత్వం ఉత్తర్వులు పక్కాగా అమలైతే సంవత్సరాల తరబడి ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారి పరిస్థితి ఇంటి దారి పట్టాల్సిందేనని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం రానున్న రోజుల్లో టెట్ ఉత్తీర్ణత పొందిన ఉపాధ్యాయుల వెతుకులాట పనిలో పడే అవకాశాలు ఉన్నాయి. ప్రైవేట్ పాఠశాలలో ఎవరితో విద్యాబోధన చేయిస్తారో వేచి చూడాలి.

2019 వరకు వెసులుబాటు

టెట్ తప్పనిసరి నిబంధనలు అమలుకానున్న నేపథ్యంలో కేంద్రం కొంతమేరకు వెసులుబాటు కల్పించింది. 2019, మార్చి 31 నాటికి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల్లో పనిచేసే ఉపాధ్యాయులు టెట్ అర్హత సాధించి ఉండాలని స్పష్టం చేసింది. ఇంతే కాకుండా ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న అన్‌ట్రెయిన్డ్ టీచర్స్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్(ఎన్ఐఓసీ) ద్వారా ఉపాధ్యాయ శిక్షణకు తత్సమాన అర్హత పొందేలా కేంద్రం వీలు కల్పించింది.

టెట్ అమలు సబబే

ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనదే. టెట్ సాధించిన ప్రైవేట్ ఉపాధ్యాయులకు సైతం పాఠశాలల్లో టెట్ లేని వారికి సమాన వేతనాన్ని ఇస్తున్నారు. రానున్న రోజుల్లో టెట్ ఉన్న వారికి గౌరవమైన వేతనం రానుంది. నిబంధన కచ్చితంగా అమలు చేయాలి.

సురేష్, ప్రైవేట్ ఉపాధ్యాయుడు, సుల్తానాబాద్

ఎన్ఐఓసీలో ప్రవేశం పొంది రెండేళ్లలో నిర్వహించే రెండు పరీక్షల్లో అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. అప్పుడు వారికి డీఎడ్ తత్సమాన సర్టిఫికెట్ అందుతుంది.

టెట్‌పై గురి!

ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)ను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటు అనంతరం రెండుసార్లు నిర్వహించింది. గతంలో 2011, 2012, 2014లలో టెట్ పరీక్ష నిర్వహించగా తాజాగా ఈ సంవత్సరం జూలైలో నిర్వహించింది. కులాల ప్రతీకగా అర్హత శాతాన్ని నిర్ణయించడంతో చాలా మంది అభ్యర్థులు ఉత్తీర్ణులు కాలేకపోయారు.తాజాగా నిర్వహించిన టెట్ పరీక్షలో పేపర్–2లో కేవలం 19శాతం అభ్యర్థులు మాత్రమే అర్హత సాధించారు. తాజాగా టెట్ అర్హత తప్పనిసరి కానుండడంతో.. ఏటా రెండుసార్లు టెట్ నిర్వహించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఏటా వందల స్కూళ్లు మూత పడే ప్రమాదం ఉంది. 2019 నాటికి మరో మూడుసార్లు టెట్ పరీక్షను నిర్వహించాలని కోరుతున్నారు.

సర్వీస్‌చార్జీ బకాయిలు రూ.6 కోట్లు

- బిల్లులు చెల్లించేందుకు ముందుకురాని రైతన్నలు

పెద్దపల్లిరూరల్: వ్యవసాయరంగానికి సర్కార్ ఉచితంగా అందిస్తున్న విద్యుత్తును వినియోగించుకునే రైతన్నలు సర్వీస్ చార్జీలను చెల్లించేందుకు ముందుకు రావడంలేదు. ఫలితంగా జిల్లాలో రూ.6 కోట్ల మేర బకాయిలు పేరుకుపోయాయి. పంటల సాగుకు బావులు, బోరుబావుల నుంచి నీటిని తోడుకునేందుకు అవసరమైన విద్యుత్తు ఉచితంగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెల్సిందే. అయితే రైతుల పేరిట విద్యుత్ కనెక్షన్ ఇచ్చిన అధికారులు అందుకు సంబంధించిన రికార్డులను రాసేందుకు రోజుకో రూపాయి చొప్పున నెలకు రూ.30లను సర్వీస్ చార్జిలను చెల్లించాలని సూచించారు. కనీసం ప్రతి ఆరు నెలలకోసారి రూ.180లు చెల్లించాలని కోరినా.. రైతులు స్పందించడంలేదని విద్యుత్‌శాఖాధికారులు వాపోతున్నారు. జిల్లాలోని 14 మండలాలలో 61, 936 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. వీరి నుంచి రూ. 6 కోట్ల బకాయిలు వసూలు రావాల్సి ఉండగా సిబ్బంది వసూళ్ల కోసం గ్రామాల్లో తిరుగుతున్నా.. రైతులు చెల్లించడం లేదని పేర్కొంటున్నారు.

బకాయిలు చెల్లించాలి..

వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్‌ను వాడుకునే రైతులు రోజుకో రూపాయి చొప్పున ఆరు నెలలకు రూ.180 చెల్లించాలి. చెల్లించని కారణంగా బకాయిలు రూ. 6 కోట్లకు చేరాయి. చార్జీలు చెల్లిస్తేనే సర్వీస్‌పై హక్కు ఉంటుంది. కనీసం పావలావంతు కూడా వసూలు కాలేదు. ఉర్జా మిత్ర యాప్‌లో నమోదు చేసేందుకు వచ్చే సిబ్బందికి సెల్‌నంబర్, ఆధార్‌కార్డు నెంబరును చెప్పి సహకరించాలి. నమోదు ప్రక్రియ పూర్తయితే మెరుగైన సేవలు పొందేందుకు వీలుంటుంది.

– సంపత్‌రెడ్డి, డీఈఈ పెద్దపల్లి

‘ఉర్జామిత్ర’ తో బోలెడు ప్రయోజనాలు!

విద్యుత్ శాఖాధికారులు విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం రూపొందించిన ‘ఉర్జమిత్ర’ యాప్‌తో బోలెడు ప్రయోజనాలు అందించనున్నారు. ఈ యాప్‌లో ఆధార్‌కార్డు, సెల్‌ఫోన్ నెంబర్లను నమోదు చేస్తారు. ఈ నమోదు ప్రక్రియ పూర్తయితే ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగినపుడు, ఇతర సమాచారాన్ని నమోదు చేసిన సెల్‌ఫోన్ ద్వారా ముందస్తుగా సమాచారం సదరు వినియోగదారులకు అందనుంది. ఆధార్‌కార్డు నెంబరును వారి విద్యుత్ మీటర్ నెంబరుకు అనుసంధానం చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించడంతో విద్యుత్ అధికారులు ఇంటింటికి తిరుగుతున్నా ఆధార్ కార్డునెంబరు చెప్పకపోవడంతో అనుసంధానం చేసే ప్రక్రియ జిల్లాలో నత్తనడకన సాగుతోంది. ఆధార్‌కార్డు నెంబరు చెబితే ఏం జరుగుతుందోననే ఆందోళనలో విద్యుత్ వినియోగదారులు ఉన్నారని సిబ్బంది పేర్కొంటున్నారు.

గణనాథుని సన్నిధిలో ఆర్టీసీ చైర్మన్ పూజలు

గోదావరిఖని(రామగుండం): గణేష్ నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని పారిశ్రామిక ప్రాంతంలో నెలకొల్పిన గణేష్ మండపాల వద్ద ఆదివారం ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని ఎల్‌బీనగర్, గాంధీనగర్, హనుమాన్‌నగర్, మారుతినగర్, అడ్డగుంటపల్లి, దుర్గానగర్‌లోని వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ గణపతి నవరాత్రోత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ పర్యావరణానికి హాని కలగకుండా మట్టి గణపతులను పూజించాలని, మండపాలలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలని కోరారు. వినాయక నిమజ్జనానికి కావాల్సిన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం ఆధ్వర్యంలో కల్పిస్తామని తెలిపారు. అలాగే స్థానిక జవహర్‌నగర్‌లో నెలకొల్పిన వినాయకవిగ్రహం వద్ద ప్రభుత్వ విప్ కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక పూజలు చేశారు.



జవహర్‌నగర్‌లో పూజల అనంతరం స్థానిక యువతతో ప్రభుత్వ విప్ కొప్పుల ఈశ్వర్



ఎల్‌బీనగర్‌లో గణపతికి పూజలు చేస్తున్న ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ

నట్టింట్లో మట్టుబెట్టారు!

● 'ఖని'లో రౌడీషీటర్ దారుణహత్య ● కత్తులతో నరికి చంపిన ప్రత్యర్థి ● ప్రాణం తీసిన సెటిల్‌మెంట్ ● ఉలిక్కిపడిన కోల్‌బెల్ట్



సంఘటన స్థలంలో శ్రీనివాస్ మృతదేహం



శ్రీనివాస్ (ఫైల్)

గోదావరిఖని(రామగుండం): తన గూండాయిజంతో కోల్‌బెల్ట్ ప్రాంతాన్ని 15 ఏళ్లపాటు గడగడలాడించిన ఓ రౌడీషీటర్‌ను ప్రత్యర్థి అత్యంత దారుణంగా హత్యచేశాడు. తనకు సంబంధం లేని విషయంలో తలదూర్చిన రౌడీషీటర్‌తో తన ప్రాణాలకు ముప్పే అని భావించిన ప్రత్యర్థి పక్కా ప్లాన్‌తో అతడి నట్టింట్లోనే మట్టుపెట్టాడు. ఆదివారం ఉదయం జరిగిన ఈ సంఘటన గోదావరిఖనిలో సంచలనం రేపింది. స్థానికులు, హతుడి సన్నిహితులు తెలిపిన వివరాల ప్రకారం..

గోదావరిఖనిచెందిన ఆరుకోళ్ల శ్రీనివాస్ ఉరఫ్ బుగ్గల శ్రీను(39) గతంలో విద్యానగర్‌లో నివాసముండేవాడు. రెండేళ్ల క్రితం ఉదయ్‌నగర్‌లోని టీ2–265 క్వార్టర్‌లోకి తన నివాసాన్ని మార్చాడు. రియల్ ఎస్టేట్, అక్రమ భూదందా, సెటిల్‌మెంట్లు నిర్వహిస్తుండడంతోపాటు ఓ దినపత్రికలో విలేకరిగా పనిచేస్తున్నాడు. నిత్యం ఉదయం ఇంటివద్దే వాకింగ్ చేసే శ్రీనివాస్ ఎప్పుడు బయటకు వచ్చినా అతడి వెంట నలుగురు అనుచరులుండేవారు. ఇంట్లో ఉన్నప్పుడు అనుచరులు ఎవరూ ఉండరనే విషయాన్ని పసిగట్టిన ప్రత్యర్థి, ప్రశాంత్‌నగర్‌కు చెందిన పెద్ది రవిశంకర్, శ్రీనివాస్‌ను మట్టుపెట్టేందుకు పక్కా ప్లాన్ రూపొందించాడు. ఇందుకోసం రెక్కీ కూడా నిర్వహించినట్లు సమాచారం. ఆదివారం ఉదయం తన పథకాన్ని అమలు చేశాడు.



హత్య జరిగిన తీరును సీపీ విక్రమ్‌జిత్ దుగ్గల్‌కు వివరిస్తున్న శ్రీనివాస్ భార్య అంజలి

తన ప్రాణాలకే ముప్పని..

చంద్రయ్యకు చెల్లించాల్సిన డబ్బుల విషయంలో ఏ సంబంధం లేని రౌడీషీటర్ శ్రీనివాస్ జోక్యం చేసుకోవడం, తనను పిలిచి వార్నింగ్ ఇవ్వడంతో తన ప్రాణాలకు ముప్పు ఉందని రవిశంకర్ భావించాడు. ఈ విషయాన్ని అతడి మిత్రులు ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీకి చెందిన నాగరాజు, జీఎం కాలనీకి చెందిన నరేశ్, పీకే రామయ్యకాలనీకి చెందిన రవి, మరో ఇద్దరికి తెలిపాడు. ప్రాణభయంతో తానే శ్రీనివాస్‌ను చంపాలని నిర్ణయించుకున్నాడు. ఇందుకు పక్కా పథకం రూపొందించి మిత్రుల సహకారం కోరాడు. అందరూ కలిసి ఆదివారం ఉదయం దానిని అమలు చేశారు. సంఘటనా స్థలాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ విక్రమ్‌జిత్ దుగ్గల్, పెద్దపల్లి డీసీపీ విజేందర్‌రెడ్డి, గోదావరిఖని ఏసీపీ అపూర్వరావు, సీఐలు జి.కృష్ణ, వాసుదేవరావు సందర్శించారు. వివరాలు నమోదు చేసుకున్నారు. కరీంనగర్ నుంచి డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీమ్ రప్పించి ఆధారాలు సేకరించారు. నిందితుల కోసం పది బృందాలను రంగంలోకి దించి గాలింపు చేపట్టారు.

ఇదీ శ్రీనివాస్ నేరచరిత్ర..

2004లో హనుమాన్‌నగర్‌కు చెందిన ఓ యువకుడి హత్య, 2005లో తిలక్‌నగర్‌కు చెందిన మరొకరిని ఎల్కలపల్లి గ్రామ శివారులోని ఎన్టీపీసీ రిజర్వాయర్ సమీపంలో హత్యకు, 2008లో జీఎం కాలనీలో పుట్ట శారద, 2009లో అంతర్గాం సర్పంచ్ చింతల ప్రశాంత్ హత్యకు పథకం రచించినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. పుట్ట శారద, చింతల ప్రశాంత్ కేసులలో ఆరుకోళ్ల శ్రీనివాస్‌పై కేసు నమోదు చేయగా...ఆ తర్వాత కోర్టులో కొట్టివేశారు. 2010, ఫిబ్రవరి 9న రాత్రి గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఎర్రగోళ్ల రమేశ్‌ను షార్ప్‌వెపన్‌తో హత్య చేయడంతో శ్రీనివాస్‌పై హత్యకేసు నమోదైంది. 2010, జులై 30న శ్రీనివాస్‌పై వన్‌టౌన్ పోలీసులు రౌడీషీట్ ఓపెన్ చేశారు. ప్రస్తుతం కానిస్టేబుల్ రమేశ్ హత్య కేసు సీబీసీఐడీ పర్యవేక్షిస్తుండగా...అది ట్రయల్‌కు వచ్చింది.

సాధారణ వ్యక్తిగా వచ్చి..

ఉదయం 8:40 గంటలకు సాధారణ వ్యక్తిగానే రవిశంకర్ తన మిత్రులతో కలిసి ఆటోలో శ్రీనివాస్ ఇంటికి వచ్చాడు. గేటు తీసుకుని ఒక్కడే లోపలికి వెళ్లాడు. ఎదురుగా శ్రీనివాస్ కనిపించాడు. తనకు గతంలో పరిచయం ఉన్న వ్యక్తే కావడంతో 'రా.. తమ్మి' అని ఆహ్వానించాడు. శ్రీనివాస్ పక్కనే కూర్చున్న అతడి భార్య అంజలి లేచి బయటకు వచ్చింది. దీంతో రవిశంకర్ ఆటోలో ఉన్న మిత్రులకు సైగ చేశాడు. రెప్పపాటులో వారు ఇంట్లోకి వెళ్లి రవిశంకర్‌కు కత్తి ఇచ్చారు. దానిని తీసుకుని రవిశంకర్ లోపలికి వెళ్లడాన్ని గమనించిన అంజలి పరుగున వచ్చి రవిశంకర్‌ను అడ్డుకోబోయింది. అతడు తన కత్తితో ఆమెను బెదిరించి నెట్టేశాడు. దీంతో ఆమె కిందపడిపోయింది. ఇంతలో రవిశంకర్ మిత్రులు కూడా కత్తులతో లోపలికి వెళ్లారు.

కసితీరా పొడిచారు..

ఏం జరుగుతుందో అర్థం చేసుకునేలోపే అందరూ శ్రీనివాస్ ఉన్న గదిలోకి వెళ్లి అతడి తల, చేతులు, పొట్ట భాగంలో కసితీరా పొడిచారు. తల భాగంలో వేటు వేయడంతో మెదడు బయటకు వచ్చి దూరంగా పడింది. నిమిషాల్లోనే శ్రీనివాస్ ప్రాణాలు వదిలాడు. వచ్చిన పని అయిపోవడంతో అందరూ వచ్చిన ఆటోలోనే వెళ్లిపోయారు. హత్య విషయం దావానంల వ్యాపించడంతో పట్టణంలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు, శ్రీనివాస్ బాధితులు తండోపతండాలుగా ఉదయ్‌నగర్‌కు చేరుకున్నారు. శ్రీనివాస్‌కు కూతురు, కుమారుడు ఉన్నారు.



రోదిస్తున్న కుటుంబ సభ్యులు

ఆ బెదిరింపు తెచ్చిన ముప్పు

గోదావరిఖని రాంనగర్‌కు చెందిన చంద్రయ్య ఉరఫ్ ఎల్లయ్య సింగరేణిలో ఉద్యోగం చేసి రిటైర్ అయ్యాడు. వచ్చిన డబ్బులతో భూమి కొనుగోలు చేసేందుకు తనకు తెలిసిన, ప్రశాంత్‌నగర్‌కు చెందిన పెద్ది రవిశంకర్‌ను సంప్రదించాడు. అతడి సహాయంతో రూ.15 లక్షలు వెచ్చించి మంచిర్యాల జిల్లా కేంద్రంలో 20 గుంటల భూమి కొనుగోలు చేశాడు. అయితే ఆ స్థలంపై వివాదం ఉండడంతో చంద్రయ్య తన భూమి అవసరం లేదని, తన డబ్బులు తనకు చెల్లించాలని రవిశంకర్‌పై ఒత్తిడి చేశాడు. తన వద్ద డబ్బులు లేవని తెలపడంతో ఈ విషయమై మంచిర్యాల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు కూడా అయింది. చివరకు రవిశంకర్ డబ్బులు చెల్లిస్తామని రాతపూర్వకంగా హామీ ఇచ్చాడు. అయితే తర్వాత వాటిని చెల్లించలేకపోయాడు. దీంతో చంద్రయ్య గోదావరిఖని వన్‌టౌన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లగా పోలీసులు కోర్టులో తేల్చుకోవాలని సూచించారు. అయితే చంద్రయ్య కోర్టుకు వెళ్లకుండా రౌడీషీటర్ ఆరుకోళ్ల శ్రీనివాస్‌ను సంప్రదించాడు. మొత్తం వివరాలు తెలుసుకున్న శ్రీనివాస్.. రెండు నెలల క్రితం పెద్ది రవిశంకర్‌ను ఎన్టీపీసీకి పిలిపించి చంద్రయ్యకు డబ్బులు చెల్లించాలని హెచ్చరించాడు. లేకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరించాడు.

పెద్ది రవిశంకర్‌పై కేసు..

ఆరుకోళ్ల శ్రీనివాస్‌ను దారుణంగా హత్యచేశాడని పేర్కొంటూ అతడి భార్య అంజలి ప్రశాంత్‌నగర్‌కు చెందిన పెద్ది రవిశంకర్‌పై గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు రవిశంకర్‌పై వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా రవిశంకర్‌పై కూడా గతంలో ఓ మర్డర్ కేసు నమోదైనట్లు తెలిసింది.

తమ్ముడిని తీసుకొస్తూ.. మృత్యు ఒడికి

- సిద్దిపేట జిల్లా కొండపాకవద్ద లారీని ఢీకొన్న కారు
- రోడ్డు ప్రమాదంలో ఇద్దరు జిల్లావాసులు దుర్మరణం
- మరో ఇద్దరికి గాయాలు

గన్నేరువరం(మానకొండూర్): దుబాయ్ నుంచి వస్తున్న తమ్ముడిని తీసుకురావడానికి హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు వెళ్లిన అన్నను తిరుగు ప్రయాణంలో మృత్యువు రోడ్డు ప్రమాదం రూపంలో కబళించింది. ఈ సంఘటనలో అతడి మిత్రుడు కూడా దుర్మరణం చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. సిద్దిపేట జిల్లా కొండపాక వద్ద ఆదివారం వేకువజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం గన్నేరువరం, చొక్కారావుపల్లెలో విషాదం నింపింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గన్నేరువరం గ్రామానికి చెందిన బత్తిని సమ్మయ్య–సత్తవ్వ దంపతులకు ముగ్గురు కుమారులు. రెండో కుమారుడు శేఖర్ ఉపాధి నిమిత్తం కొన్ని నెలల క్రితం దుబాయ్ వెళ్లాడు. అక్కడ పని లేకపోవడంతో ఇంటి రావడానికి సిద్ధమయ్యాడు. అయితే విమానం టిక్కెట్‌కు కూడా అతడి వద్ద డబ్బులు లేకపోవడంతో కుటుంబ సభ్యులే పంపించారు. డబ్బులు అందడంతో శేఖర్ శనివారం స్వగ్రామానికి బయల్దేరాడు. ఈమేరకు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. రాత్రి హైదరాబాద్‌లోని ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. శేఖర్‌ను గ్రామానికి తీసుకురావడానికి అన్న బత్తిని రాజమల్లు(27), గ్రామ శివారులోని చాకలివానిపల్లెకు చెందిన స్నేహితుడు కూన సంతోష్ కారులో హైదరాబాద్‌కు పయనమయ్యాడు. చొక్కారావుపల్లెకు చెందిన మహంకాళి మల్లయ్య–మల్లవ్వ కుమారుడు అనిల్(26)ను కూడా వెంట తీసుకెళ్లారు. అర్ధరాత్రి ఎయిర్‌పోర్ట్‌లో శేఖర్‌ను రిసీవ్ చేసుకుని స్వగ్రామానికి బయల్దేరారు. వారు ప్రయాణిస్తున్న కారు సిద్దిపేట జిల్లా కొండపాక శివారుకు రాగానే రోడ్డు పక్కన ఆగి ఉన్న ఇసుప చువ్వల లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇనుప చువ్వలు బత్తిని రాజమల్లు, మహంకాళి అనిల్ శరీరంలోకి దూసుకుపోవడంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. వెనుక సీటులో కూర్చున్న శేఖర్, సంతోష్ గాయపడ్డారు. స్థానికులు గంటసేపు శ్రమించి అతి కష్టంమీద కారులో చిక్కుకుపోయిన క్షతగాత్రులను బయటకు తీసి సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు, గ్రామస్తులు హుటాహుటిన సిద్దిపేట ఆస్పత్రికి చేరుకున్నారు. తీవ్రంగా గాయపడ్డ సంతోష్ పరిస్థితి విషయంగా ఉండటంతో హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. శేఖర్‌ను కరీంనగర్‌లోని ఆస్పత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు.





బత్తిని రాజమల్లు(ఫైల్), మహంకాళి అనిల్(ఫైల్)





క్షతగాత్రులు కూన సంతోష్, బత్తిని శేఖర్

ఏడాది క్రితమే వివాహం..

మృతుల్లో బత్తిని రాజమల్లుకు ఏడాది క్రితమే సరితతో వివాహం జరిగింది. రెండు కుటుంబాల బాధ్యతను రాజమల్లే చూసేవాడు. తమ్ముడి కోసం మృతిచెందడంతో భార్య, తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మహంకాళి అనిల్ అవివాహితుడు. రోడ్డు ప్రమాదంలో ఒకే రోజు ఇద్దరు యువకులు మృతి చెందడంతో గన్నేరువరం, చొక్కారావుపల్లెలో గ్రామాల్లో విషాదం నెలకొంది. సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాలను కుటుంబసభ్యులు అప్పగించగా, వారు స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో పశ్చిమ తీరం, తెలంగాణలో అక్కడక్కడ, దక్షిణ చత్తీస్‌గఢ్‌లలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవచ్చు. తూర్పు రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు, ఒడిశా, మధ్య, ఈశాన్య భారతంలో అక్కడక్కడ ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది.

గుంటూరు/కరీంనగర్ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

30.8/22.5°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.7	24.8
కోల్‌కతా	32.9	26.7
బెంగళూరు	26.5	21.0
ముంబై	29.8	25.2
చెన్నై	32.9	25.8

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కాకినాడ	33.1/26.7	విజయవాడ	30.9/26.0
అనంతపురం	33.1/24.1	శ్రీకాకుళం	30.8/26.6
చిత్తూరు	33.0/26.2	విజయనగరం	30.8/26.6
తిరుపతి	33.0/26.2	కరీంనగర్	30.8/25.5
విశాఖపట్నం	31.8/27.6	గుంటూరు	30.4/25.0
నెల్లూరు	31.8/26.1	నిజామాబాద్	30.4/23.7
ఆదిలాబాద్	31.8/25.6	వరంగల్	30.3/25.0
నల్లగొండ	31.2/25.0	మహబూబ్‌నగర్	30.3/23.0
ఒంగోలు	31.1/26.6	హైదరాబాద్	30.2/23.0
కడప	31.1/25.0	రంగారెడ్డి	30.2/23.0
ఏలూరు	31.0/26.8	కర్నూలు	30.1/23.1
రాజమండ్రి	31.0/26.8	ఖమ్మం	29.8/21.6
తాడేపల్లిగూడెం	31.0/26.8	మెదక్	29.1/21.2


బుల్లితెర www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.07.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.30 నంద్యాల జడ్జిమెంట్
మ.12.00 నంద్యాల జడ్జిమెంట్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 పండగ వేళ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 ప్రేమకు స్వాగతం
ఉ.09.30 శివశంకర్
మ.12.00 కార్తికేయ
సా.06.00 లడ్డూబాబు
రా.09.00 పంజా



మూవీస్ నౌ
ఉ.10.00 ఏలియన్స్ ఇన్ ద ఎటిక్
ఉ.11.50 రష్ అవర్ 3
సా.04.45 డాన్ ఆఫ్ ద డెడ్
సా.06.45 థోర్
రా.09.00 ద కంజ్యూరింగ్



హెచ్‌బీవో
ఉ.06.00 జోనా హెక్స్
ఉ.10.52 ద డార్క్ నైట్
మ.01.23 ఐరన్ మ్యాన్ 3
సా.05.00 ద అకౌంటెంట్
రా.10.49 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.56 టర్బో
ఉ.08.47 ఇండిపెండెన్స్ డే
మ.01.22 చైనీస్ జోడియాక్
మ.03.46 ద అవెంజర్స్
సా.06.42 గూస్‌బమ్స్



మా మూవీస్
ఉ.07.00 ఆడవాళ్లే అలిగితే
ఉ.09.00 సోగ్గాడు
మ.12.00 షాపింగ్ మాల్
సా.05.00 నమో వెంకటేశ
రా.09.00 దేవరకొండ వీరయ్య



జీ క్లాసిక్
ఉ.06.17 కాళీచరణ్
ఉ.09.21 జిగ్రీ దోస్త్
మ.12.36 హైసియత్
రా.07.00 కుందన్
రా.09.00 శేష్‌నాగ్

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 27 కంపార్టుమెంట్లు నిండాయి.

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ



వేములవాడ ఆలయ సమాచారం

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 7 గంటలకు అందిన సమాచారం మేరకు...

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	03	1,000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	15	750
నందీశ్వర సాధారణ	04	350
రాజేశ్వరపురం ఏసీ	02	750
రాజేశ్వరపురం సాధారాణ	08	350
లక్ష్మీగణపతి	29	250
పార్వతీపురం స్పెషల్	35	500
పార్వతీపురంసాధారణ	38	200
శివపురం	33	150
శంకరపురం	48	50

లడ్డూప్రసాదం, పులిహోర, లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి. – వేములవాడ



చికెన్ ధరలు

లైవ్ కోడి	:	80	బోన్‌లెస్	:	350
చికెన్	:	120	మటన్ కిలో	:	500
స్కిన్‌లెస్	:	160			- కరీంనగర్



Padi-Panta

మొక్కల రక్షణకు దడులు పెట్టండి

జిల్లాలో దడుల ఏర్పాటుకు ఉపాధిహామీ

సారంగాపూర్: మొక్కల చుట్టూ కంచె నాటి చుట్టూ దడి (కట్టెలు, ముళ్లతో ఏర్పాటు చేసే కంచె) ఏర్పాటుచేస్తే ఉపాధిహామీశాఖ డబ్బులు చెల్లిస్తుంది. హరితహారం ప్రారంభించి మూడేళ్లైంది. మూడో విడత హరితహారం కార్యక్రమం గ్రామాల్లో, పట్టణాల్లో జోరుగా సాగుతోంది. మొదటి, రెండోవిడతల హరితహారం కార్యక్రమానికి భిన్నంగా అధికారులు మొక్కలను బతికించడానికి మరికొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. మొక్కచుట్టూ కట్టెలు, ముళ్లతో ఏర్పాటుచేసే కంచె (ట్రీగార్డ్)కు ఉపాధిహామీ శాఖ ద్వారా కూలీకి ఇప్పటి వరకు రూ.138 అందిస్తున్నారు.

దడి పెడితే డబ్బులే..

అటవీశాఖ భూముల్లో, రెవెన్యూ భూముల్లో, ఇతర ప్రభుత్వ భూముల్లో ఎకరాల కొద్ది మొక్కలు నాటితే వాటిని పశువులు తినేస్తున్నాయని భావించిన అధికారులు కట్టెలు, ముళ్లతో దడులు ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. కొన్నిచోట్ల అటవీశాఖ 15 నుంచి 20 ఎకరాల ప్లాంటేషన్‌లను ఏర్పాటుచేసింది. రెవెన్యూ భూములు 3 నుంచి 5 ఎకరాల వరకు ఖాళీగా ఉన్న వాటిలో మొక్కలను నాటుతున్నారు. ఈ భూముల్లో రెండు హరితహారాల్లో నాటిన మొక్కలు పశువులు, మేకలు, గొర్రెలు, అడవి జంతువులు తిరగడంతో నూటికి పది మొక్కలు కూడ దక్కలేదు. ప్రస్తుతం తిరిగి అదే భూముల్లో మూడో విడత హరితహారంలో మొక్కలు నాటాల్సిన పరిస్థితి ఏర్పడింది. మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించాలన్న ఆలోచనతో ఎంత పెద్ద విస్తీర్ణంలో మొక్కలు నాటిన, హరితవనం చుట్టూ దడులు ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. ఇందుకు దడిని ఏర్పాటుచేసే ఉపాధిహామీ కూలికి ఒక రన్నింగ్ మీటరుకు రూ. 24.40 పైసలు చెల్లిస్తున్నారు. రెండు మీటర్లకు ఒక బలమైన కర్రనాటి, మధ్యలో వెదురు లేదా, ఇతర కలపతో అడ్డంగా కర్రలను ఏర్పాటుచేయాలి. ఈ లెక్కన ఎకరంలో నాటిన మొక్కల ప్లాంటేషన్ చుట్టూ దడి ఏర్పాటుకు రూ.3,500 వరకు ఖర్చుచేస్తారు.

జిల్లాలో దడుల ఏర్పాటుకు రూ.4 కోట్లు ఖర్చు



రెవెన్యూ భూములు, అటవీ భూములు, ప్రభుత్వభూముల్లో నాటిన మొక్కల చుట్టూ ఉపాధిహామీ కూలీల ద్వారా దడులు ఏర్పాటుచేస్తున్నాం. జిల్లాలో దడుల ఏర్పాటుకు రూ.4 కోట్లు ఖర్చుచేస్తున్నాం, ప్రతి మొక్క దక్కించాలన్నదే దీని ఉద్దేశ్యం.

– లక్ష్మీనారాయణ,అడిషనల్ పీడీ



సారంగాపూర్‌లో ఏర్పాటుచేసిన దడి



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	120	140

భవిష్యం

మేషం: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. భూలాభాలు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు తొలగుతాయి.

వృషభం: చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు హోదాలు.



మిథునం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. పనులు ముందుకు సాగవు. ప్రయాణాలు వాయిదా. వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి. ఉద్యోగులకు వివాదాలు.

కర్కాటకం: రుణయత్నాలు. ప్రయాణాలలో అవాంతరాలు. బంధువులతో విభేదాలు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

సింహం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. ఇంటాబయటా అనుకూలం. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

కన్య: కుటుంబసభ్యులతో స్వల్ప వివాదాలు. ఆర్థిక లావాదేవీలు మందగిస్తాయి. శ్రమాధిక్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటుంది.

తుల: పలుకుబడి పెరుగుతుంది. ఆస్తిలాభ సూచనలు. ప్రముఖులతో పరిచయాలు. బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలలో కొత్త పెట్టుబడులు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

వృశ్చికం: కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక లావాదేవీలు మందకొడిగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొన్ని మార్పులు.

ధనుస్సు: పలుకుబడి పెరుగుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల నుంచి శుభవార్తలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు సంతోషకర సమాచారం.

మకరం: నూతన ఉద్యోగప్రాప్తి. చిన్ననాటి మిత్రుల కలయిక. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

కుంభం: పనుల్లో ప్రతిబంధకాలు. రాబడికి మించిన ఖర్చులు. అనారోగ్యం. కుటుంబ సభ్యులతో విభేదాలు. వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి. ఉద్యోగులకు పనిఒత్తిడులు.

మీనం: కుటుంబసభ్యులతో వైరం. శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు



హలో సాక్షి..

పెద్దపల్లి : 90102 77735
పెద్దపల్లి టౌన్ : 9494494498
పెద్దపల్లి అర్బన్ : 9393746070
పెద్దపల్లి రూరల్ : 97053 46653
సుల్తానాబాద్ : 9949627020
గర్రెపల్లి : 9494722433
కాల్వశ్రీరాంపూర్ : 97053 46655
ఎలిగేడు : 97053 46657
జూలపల్లి : 94419 25698
ఓదెల : 9963 557644
ధర్మారం : 9705346606

పత్తికి వడ.. రైతుకు దడ

- వడల తెగులుతో పత్తికి ప్రమాదమేమీ లేదు
- జాగ్రత్తలు పాటిస్తే నివారించొచ్చు..
- డీఏవో తిరుమల్‌ప్రసాద్

పెద్దపల్లిఅర్బన్: ఓ మోస్తారుగా కురుస్తున్న వర్షాలతో ఇప్పుడిప్పుడే పత్తి చేనుల్లోని మొక్కలు పూత దశకు చేరుకుంటున్నాయి. ఈ తరుణంలో మొక్కలకు పలు రకాల వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉందంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు. అయితే అన్ని రకాల వ్యాధులు ప్రమాదకరం కాదని, కొన్ని మాత్రమే ఆ జాబితాలో ఉంటాయని వ్యవసాయశాఖాధికారులు రైతులకు భరోసా ఇస్తున్నారు. జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు పత్తి పంటలో వడలు తెగులు (వైల్ట్ డీసీస్) ఆశించింది. ఈ తెగులు సోకినప్పుడు



తెగులు సోకి దెబ్బతిన్న పత్తి పంట

ఆకు వాలిపోయి, వేలాడుతూ కనిపిస్తాయి. వర్షం నీరు మొక్క చుట్టూ నిలిచినప్పుడు మాత్రమే ఈ తెగులు సోకుతుందని, నీరు ఇంకిన తర్వాతా మొక్క మామూలా స్థితికి చేరుకుంటుందని అధికారులు తెలియజేస్తున్నారు.

జాగ్రత్తలు పాటించాలి

వడల తెగులును పారావిల్ట్ అంటారని, దీంతో ప్రమాదం ఉండదని డీఏవో తిరుమల్‌ప్రసాద్ అన్నారు. రెండు రకాల తెగులు మాత్రమే నష్టం కలుగజేస్తాయన్నారు.

నష్టం కలగజేసే తెగుళ్లు..

ఫ్యూజేరియం వల్ట్: ఈ వడలు తెగులు సోకిన మొక్కలలో ఆకులు ఈనెల మధ్య మొదట పసుపు రంగు తర్వాత ఎరుపు తర్వాత నల్లగా మారి ఎండిపోతాయి.

వర్టీసీవియం వల్ట్: ఈ తెగుల్లో ఆకులు ఈనెల మధ్య మొదటగా పసుపుకు మారి పెద్ద నల్లమచ్చలు ఏర్పడతాయి. కాండము, వేర్లను పరిశీలించి చూస్తే గోదుమ రంగు చారలుగా ఉంటాయి.



సుల్తానాబాద్ మండలం భూపతిపూర్‌లోని రక్షిత మంచినీటి ట్యాంకు నుంచి నీరంతా లీకై వృథాగా పోతోంది. ఇలా నీరంతా నేలపై జారుతూ వెళ్తుండడంతో ఎవరికి ఉపయోగం లేకుండా పోయింది. నీటి వృథాను అరికట్టాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010277735

విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకెళ్లాలి



బహుమతులను అందిస్తున్న డీఎస్‌డీవో రాజమౌళి

సుల్తానాబాద్: విద్యార్థులు ఆటల్లో, క్రీడల్లో క్రమశిక్షణతో ముందుకు వెళ్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని డీఎస్‌డీవో రాజమౌళి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఎస్‌జీఎఫ్ ముగింపు క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందించారు. క్రీడల్లో మెలకువలు పాటిస్తే నైపుణ్యంతో విజయం సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అన్నయ్యగౌడ్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ పల్లా సురేశ్, బుర్ర శ్రీనివాస్, ఎస్‌జీఎఫ్ కన్వీనర్ నర్సింగం, పీఈటీలు శంకర్‌గౌడ్ రాజ్ కుమార్‌గౌడ్, కృష్ణవేణి, రజిత, రమేశ్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ముస్త్యాల రవీందర్, తిరుపతి, ఎస్సై రాజు పాల్గొన్నారు.

వాహనాలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి



వాహనాలు స్వాధీనం చేసుకున్న ఎస్సై రాజు

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని మార్కండేయ కాలనీలో ఆదివారం తెల్లవారు జామున పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. కాలనీలో రిజిస్ట్రేషన్ లేని ఆరు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వాహనాల వెంట పలురకాల కాగితాలతోపాటు లైసెన్స్ హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. కాలనీలోకి నూతనంగా వస్తున్న వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. అసాంఘీక కార్యకలపాలు, గుడుంబా, నాటుసారా అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందివ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై దేవేందర్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

న్యూస్ బాక్స్

ఉచిత వైద్యశిబిరానికి స్పందన

ఎలిగేడు: ఎలిగేడు మండలం ధూళికట్టలో కీ.శే.మాడూరి లక్ష్మి–కిష్టయ్య స్మారక సాంఘీక సేవా సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని కీర్తి చైతన్య ఆస్పత్రి వారు ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి స్పందన లభించింది. గ్రామంలోని 120మంది పిల్లలకు, 80మంది డయాబెటిక్, 40మంది సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కీర్తి చైతన్య ఆస్పత్రి వైద్యుడు మాడూరి శ్రీనివాస్, ట్రస్టు సభ్యులు మాడూరి లచ్చయ్య, మాడూరి రవీందర్, ప్రముఖ న్యాయవాది ఆంజనేయులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

టెక్నికల్ ఆఫీసర్‌గా తిరుపతి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి నగరపంచాయతీ కార్యాలయ టెక్నికల్ ఆఫీసర్‌గా తిరుపతి నియమితులయ్యారు. గతంలో ఈ కార్యాలయంలోనే ఏఈగా పనిచేసిన తిరుపతి గోదావరిఖనికి బదిలీ అయ్యారు. ఏఈ గా శరణ్‌తేజ పనిచేస్తుండగా అదనంగా మరో పోస్టును ఏర్పాటు చేసి తిరుపతికి టెక్నికల్ ఆఫీసర్‌గా బాధ్యతలు అప్పగించినట్లు కార్యాలయ వర్గాలు తెలిపాయి.

మినీ ట్యాంక్‌బండ్ పనులు చేపట్టండి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ చెరువుకట్టపై చేపట్టిన మినీటాంక్‌బండ్ పనులను వెంటనే చేపట్టాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుషణవేణ సురేశ్‌గౌడ్ కోరారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా పనులు కొనసాగించకపోవడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. చెరువుకట్టను అభివృద్ధి చేసి కట్టపై విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు.

వీధి దీపాలు ఏర్పాటు చేయండి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి పట్టణంలోని క్రిస్టియన్‌కాలనీలో వీధిదీపాలను వెలిగేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు వెంకటేశం, రమాకాంత్, నాగరాజు, సందీప్ అన్నారు. తమ కాలనీలో వీధిదీపాలు వెలగక కాలనీవాసులు చీకటిపడితే వెళ్లడం కష్టంగా మారిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వరకట్న ఫిర్యాదుల విచారణ కమిటీ నియామకం

కరీంనగర్‌లీగల్: పోలీస్‌స్టేషన్లతోపాటు కోర్టుకు వచ్చే వరకట్నపు వేధింపులు, 498 ఏ ఫిర్యాదుల ప్రాథమిక విచారణకు సుప్రీం కోర్టు ఆదేశాలతో ముగ్గురు సభ్యులతో కూడిన ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీని జిల్లా న్యాయసేవా అధికార సంస్థ చైర్మన్, జిల్లా న్యాయమూర్తి ఏ.వీ.పార్థసారధి నియమించారు. ఈ కమిటీలో హుజురాబాద్‌కు చెందిన పారాలీగల్ వలంటీర్ ఎ.శోభారాణి, కరీంనగర్‌కు చెందిన రిటైర్డ్ జిల్లా రెవెన్యూ అధికారి ఆరెపల్లి కొమురయ్య, జిల్లా కోర్టు న్యాయవాది కూకట్ల కొమురయ్యను నియమిస్తూ పార్థసారధి ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా వాప్తంగా ఈ కమిటీని నియమించారు. పోలీస్‌స్టేషన్‌కు, కోర్టుకు వచ్చే 498–ఏ ఫిర్యాదులను జిల్లా న్యాయ సేవా సంస్థ పర్యావేక్షణలో ఈ ఫ్యామిలి వెల్ఫేర్ కమిటీకి ఫిర్యాదుల్ని పంపిస్తారు. కమిటీ సభ్యులు విచారణ చేసి నెలరోజుల్లో తిరిగి అధికార సంస్థకు పంపిస్తారు. ప్రాథమిక విచారణ రిపోర్టు ఆధారంగా పోలీసులు, కోర్టులు తదుపరి చర్యలు చేపట్టనున్నాయి.

తెలంగాణ భాష ప్రత్యేకమైనది

ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్



మాట్లాడుతున్న కొప్పుల ఈశ్వర్

కరీంనగర్ కల్చరల్: మన భాష తెలంగాణకు ప్రత్యేకమైనదని ప్రభుత్వ చీప్‌విప్ కొప్పుల ఈశ్వర్ అన్నారు. తెలంగాణ జాగృతి రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తున్న తెలంగాణ జాగృతి కవితాంజలి కవి సమ్మేళనంలో భాగంగా ఆదివారం కరీంనగర్ జిల్లా పరిషత్ హాల్‌లో తెలంగాణం అంశంపై కవిసమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ భాషలో గొప్ప సాహిత్యం ఉందని, మన భాషతోనే ఉద్యమం ఊపందుకుని రాష్ట్రం సాధించే వరకు వెళ్లిందన్నారు. మన భాష, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుతూ.. ప్రపంచానికి చాటేందుకే జాగృతి ఆవిర్భవించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కవి సమ్మేళనాలు నిర్వహించడం దేశంలోనే ప్రప్రథమం అన్నారు. రాష్ట్ర గ్రంథాలయాల చైర్మన్ అయాచితం శ్రీధర్ మాట్లాడుతూ.. కరీంనగర్ రాష్ట్రానికి భౌతిక రాజధాని అని, ఏదైనా కరీంనగర్ నుంచే ప్రారంభం కావాలన్నారు. అన్నింట్లో ముందుండే వారు కూడా కరీంనగర్ వారేన్నారు. కొత్త, పాత కవులతో కవుల సంగమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు నవీన్ ఆచారి, సాహిత్య విభాగం రాష్ట్ర కన్వీనర్ కాంచన్‌పల్లి, రాష్ట్ర కార్యదర్శులు బాలసంకుల అనంతరావు, నంది శ్రీనివాస్, రాష్ట్ర కో కన్వీనర్ గందె కల్పన, వంగల శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ జాడి శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి గన్నమనేని రంగారావు, జిల్లా కో శాధికారి ఎ.రాజారాం, జిల్లా కో కన్వీనర్లు మంజాల శ్రీనివాస్, జిల్లా బాధ్యులు గర్రెపల్లి ర మాదేవి, పుల్లూరి రవీందర్, ఛత్రపతి శ్రీనివా స్, అంకం శివారాణి, ఉయ్యాల విష్ణు, రజి, ర వీందర్‌రెడ్డిల తో పాటు వివిధ సాహితీ సంస్థల బాధ్యులు గండ్ర లక్ష్మన్‌రావు, దాస్యం సేనాధిపతి, గాజుల రవీందర్, కెఎస్.అనంతాచార్య, కలువకుంట రామకృష్ణ, గుర్రాల మాధవ్, కొ త్త అనిల్‌కుమార్, మాడిశెట్టి గోపాల్, అన్నవ రం దేవేందర్, నాగేంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణకు చెందిన ప్రముఖ క వులు నన్నయ్య, పోతన, సురవరం ప్రతాప్ రెడ్డి, కాళోజి నారాయణరావు, మెల్ల, తెలంగాణ తల్లి వేషధారణలతో చిన్నారులు అందరిని ఆకట్టుకున్నారు. చీఫ్‌విప్ వారికి జ్ఞాపికలు అందించి అభినందించారు.

గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేద్దాం

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న గుజ్జుల రామకృష్ణారెడ్డి

పెద్దపల్లిరూరల్: గ్రామస్థాయినుంచి బీజేపీని పటిష్టం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని ఎంబీ గార్డెన్‌లో ఆదివారం ఏఐటీయూసీ నా యకుడు ముత్యం రామయ్యతో పాటు పలువురు యువకులకు కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గుజ్జుల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా అన్ని రాష్ట్రాల్లో పార్టీని బలోపేతం చేసేందుకు రాష్ట్రంలో ఇప్పటికే రెండుసార్లు పర్యటించి బూత్‌స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేసేలా సూచనలిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. మోడీ అనుసరిస్తున్న విధానాలకు ఆకర్షితులై యువకులు పార్టీలో చేరుతున్నారన్నారు. అంతకు ముందు పట్టణంలోని పురవీధుల్లో బాణసంచా కాలుస్తు ర్యాలీ తీశారు. పెద్దపల్లి మండలాధ్యక్షుడు పల్లె సదానందం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు కాసర్ల జనార్దన్‌రెడ్డి, సిలువేరు ఓదెలు, పిన్నింటిరాజు, పర్శ సమ్మయ్య, వెల్లంపల్లి శ్రీనివాసరావు, అక్కెపల్లి క్రాంతి, మిట్టపల్లి తిరుపతి, తదితరులున్నారు.

రైతులను మభ్యపెడుతున్న సీఎం


- రూ.4 వేల రాయితీ డ్రామాతో మోసం చేస్తున్న కేసీఆర్
- ఒకేసారి రుణామాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌ది
- మాజీ మంత్రి శ్రీధర్‌బాబు


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్నశ్రీధర్‌బాబు

కమాన్‌పూర్ (మంథని): రైతులను మాయమాటలతో మభ్యపెట్టేం దుకు సీఎం కేసీఆర్ ఎకరానికి రూ. 4వేలు అందిస్తానని మరో కపటనాటకం ఆడేందుకు సిద్ధపడుతున్నాడని మాజీ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం మండలంలోని గుండారం గ్రామానికి చెందిన టీడీపీ, టీఆర్‌ఎస్‌లకు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. అనంతరం శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్‌కు రైతులపై ప్రేమాభిమానం ఉంటే ఎకరానికి రూ. 4 వేలను ఈ ఏడాది నుంచి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఏడాది తర్వాత ఎన్నికలను ముందు పెట్టుకొని రూ. 4వేలతో ఓటర్లను కొనడానికి సిద్ధపడుతున్నాడని అన్నారు. దళితులకు మూడెకరాల భూమి, అర్హులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు, ఇంటికో ఉద్యోగం ఇస్తామని మాయమాటలతో గద్దెనెక్కిన టీఆర్‌ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను నిలువునా దగా చేసిందన్నారు. కాంగ్రెస్ రైతులకు ఇచ్చినహామీ ప్రకారం అధికారంలోకి రాగానే రైతుల పంటరుణాలను ఒకేసారి మాఫీ చేశామన్నారు. టీఆర్‌ఎస్ నాలుగు విడతలుగా చేసిన మాఫీ వడ్డీలకే సరిపోయిందని, తీసుకున్న రుణాలు అలాగే ఉన్నాయని దీంతో రైతులు అరిగోస పడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు రూ. 3వేలు అందిస్తామని, నిబంధన లేకుండా పింఛన్లు అందిస్తామన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఇనగంటి జగదీశ్వర్‌రావు, గ్రామాధ్యక్షుడు ఆకుల ఓదెలు, కో ఆప్షన్ సభ్యుడు రఫీక్, సర్పంచ్ తోట చంద్రయ్య, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు అక్బర్‌అలీ, పీఏసీఎస్ డైరెక్టర్ జంగిలి కనకయ్య, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ రోలర్ ఫ్రీస్టైల్ పోటీలకు పెద్దపల్లి వాసి

- వచ్చేనెల 10న చైనాలో జరిగే పోటీల్లో భారత్‌కు ప్రాతినిధ్యం


కోమల్ అట్టల్


పెద్దపల్లిరూరల్: ప్రపంచ స్థాయి రోలర్ ఫ్రీస్టైల్ పోటీలకు భారత్ తరపున ఆడే అవకాశాన్ని తెలంగా ణలోని పెద్దపల్లి జిల్లావాసి దక్కించుకుంది. హైదరాబాద్‌లోని భద్రుకా డిగ్రీ కాలేజీలో బీకాం కంప్యూటర్స్ చదువుతున్న కోమల్ అట్టల్ రోలర్ ఫ్రీస్టైల్ పోటీల్లో తన ప్రతిభను చాటుకుంటోంది. గత నెలలో ఢిల్లీలోని నోయిడాలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. ఈ పోటీల్లో రాష్ట్రం నుంచి నలుగురు పోటీ పడగా, దేశ వ్యాప్తంగా 27మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అందులో ఎంపికైన కోమల్ అట్టల్ చైనాలోని నాంజింగ్‌లో జరిగే ప్రపంచ పోటీల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించేందుకు ఆదివారం బయల్దేరి వెళ్లారు. రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో ఈ పోటీల్లో పాల్గొంటున్నట్లు కోమల్ అట్టల్ పేర్కొన్నారు. 2015లోనూ అర్జెంటీనా దేశంలోని రోసారియాలో జరిగిన పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచినట్లు వివరించారు.

మెట్‌పల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదర్శ వివాహం


పెళ్లి జంటను ఆశీర్వదిస్తున్న ట్రస్ట్ సభ్యులు

హుజూరాబాద్: హుజూరాబాద్‌లోని మెట్‌పల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఓనిరుపేద జంటకు ఆదర్శ వివాహం జరిపించారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ఎండపల్లికి చెందిన తోడేటి మహేశ్, తిరుపతమ్మ దంపతులకు ముగ్గురు కుమార్తెలు. 15 ఏళ్ల క్రితం మహేశ్, తిరుపతమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. ముగ్గురు ఆడపిల్లలను అమ్మమ్మ లస్మమ్మ చేరదీసి పోషించింది. కడు పేదరికంతో కొట్టుమిట్టాడుతుండగా.. రెండోఅమ్మాయి జయశ్రీని పెద్దపల్లి జిల్లా పాలితం గ్రామానికి చెందిన సందీప్‌కుమార్ పెళ్లి చేసుకునేందుకు ముందు కొచ్చాడు. విషయం తెలుసుకున్న మెట్‌పల్లి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు వారిద్దరికి వివాహం జరిపించి ఔదార్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీరాంరెడ్డి, సీఐ దాసరి భూమయ్య, నాయకులు కటంగూరి రాంచంద్రారెడ్డి, కంకణాల తిరుపతిరెడ్డి, పేరాల గోపాల్‌రావు, తోట రాజేంద్రప్రసాద్, కృష్ణారెడ్డి, పడాల రమేష్, తదితరులు ఉన్నారు.

ప్రాజెక్టు విహారం



సింగూరు నుంచి నీటి కేటాయింపులు (టీఎంసీల్లో)

'సింగూరు' సంక్షిప్తంగా..

ఆయకట్టు : **40** వేల ఎకరాలు

ప్రయోజనం పొందే మండలాలు : **4** (పుల్కల్, అందోలు, సదాశివపేట, మునిపల్లి)

44 గ్రామాలకు ప్రయోజనం

కాల్వల పొడవు : **197** కి.మీ.

ఎడమ కాలువ పొడవు : **24.15** కి.మీ

ప్రధాన కాలువ పొడవు : **24.10** కి.మీ



పడావు నేలల్లో..

సింగూరు పరవళ్లు

40 ఏళ్ల తర్వాత.. 40 వేల ఎకరాలకు.. - కాళేశ్వరం ద్వారా మరో 35వేల ఎకరాలకు నీరు

సంగారెడ్డి నుంచి కల్వల మల్లికార్జున్‌రెడ్డి :

ఉమ్మడి మెదక్ జిల్లా మీదుగా 120 కిలో మీటర్ల పొడవునా ప్రవహిస్తున్న గోదావరి ఉపనది మంజీరాపై 1976లో 'సింగూరు ప్రాజెక్టు' నిర్మించారు. మంజీర పరీవాహక ప్రాంతంలో నీటి పారుదల రంగాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు చేపట్టారు. నిజాం హయాంలో నిర్మితమైన ఘణపూర్, నిజాంసాగర్ పరిధిలోని ఆయకట్టును స్థిరీకరించడం కూడా ప్రాజెక్టు లక్ష్యాల్లో ఒకటి. ప్రాజెక్టు పూర్తయినా సాగునీటి కాలువలు తవ్వకుండా.. హైదరాబాద్ జంట నగరాల తాగునీటి అవసరాల కోసం ప్రాజెక్టు నీటిని వినియోగించారు. సింగూరు ప్రాజెక్టు నుంచి 40 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు 1980 అక్టోబర్ 31న జీఓ 455ను విడుదల చేశారు. అయితే సాగునీరు ఇచ్చే దిశగా అప్పటి ప్రభుత్వాలు ఎలాంటి ప్రయత్నాలు చేయలేదు.

వైఎస్ చేతుల మీదుగా..!

సింగూరు నీళ్లను సాగునీటి అవసరాలకు విడుదల చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లాలో పలు ఆందోళనలు జరిగాయి. ఎన్నికల హామీలో భాగంగా నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి 2006 జూన్ 7న రూ.88.99 కోట్ల అంచనాతో కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీంతోపాటుగా ఎత్తిపోతలకు రూ.32.68 కోట్లు కలుపుకుని మొత్తంగా 121.67 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. తొలి తెలంగాణ ప్రభుత్వంలో నీటి పారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన టి.హరీశ్‌రావు చొరవతో కాలువల పనులు పూర్తి కాగా.. ప్రస్తుతం గేట్ల మరమ్మతు పనులు పూర్తి కావొచ్చాయి.

తొలిసారిగా పంట పొలాలకు...

ప్రాజెక్టు చరిత్రలో తొలిసారి గత ఏడాది యాసంగిలో కాలువలు, చెరువుల ద్వారా పంట పొలాలకు నీటిని విడుదల చేశారు. ఈ ఏడాది కూడా నాలుగు మండలాల్లోని 44 గ్రామాల పరిధిలో 40వేల ఆయకట్టుకు నీరు అందించడం లక్ష్యంగా నీటిని విడుదల చేశారు. వరి, జొన్న, మొక్కజొన్న, కూరగాయల సాగుతో రైతుల ముఖాల్లో ఆనందం కనిపిస్తోంది. ఉపాధి వేటలో హైదరాబాద్ వలస వెళ్లిన కుటుంబాలు తిరిగొస్తున్నాయి. సింగూరు జలాశయంలో గతేడాది 59.06లక్షల చేప పిల్లలను వదిలారు.




'సింగూరు' ప్రత్యేకత

గోదావరికి ఉపనది అయిన మంజీరా నదిపై పుల్కల్ మండలం సింగూరు వద్ద 29.91 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో 1976లో ఈ ప్రాజెక్టు నిర్మించారు. రూ.29.95 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం పూర్తయ్యే నాటికి రూ.130 కోట్లకు చేరింది. ఎర్త్‌డ్యాం, స్పిల్‌వే, పవర్ హౌస్ నిర్మాణం పూర్తయిన తర్వాత.. 1999లో తొలిసారిగా ప్రాజెక్టులో పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేశారు. ఆ తర్వాత మంజీరాపై పుల్కుర్తి, సింగూరు వద్ద వంతెనలు నిర్మించారు. ఎర్త్‌డ్యాం మొత్తం పొడవు 7.11 కి.మీ.. గేట్లకు ఎడమవైపున 3.993 కిలోమీటర్లు, కుడివైపున 3.120 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. 327 మీటర్ల పొడవున ఉన్న రాతి కట్టడంపై 17 గేట్లను ఏర్పాటు చేశారు.

ఐదేళ్లలో సింగూరు ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో (మిలియన్ ఘనపుటడుగుల్లో)

సంవత్సరం	ఇన్‌ఫ్లో	ఔట్‌ఫ్లో
2012-13	6,082	11,639
2013-14	27,516	8,798
2014-15	4,122	87,600
2015-16	2,061	5,854
2016-17	1,05,987	88,798



మూడో విడత హరితహారంలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా నాటాల్సిన మొక్కలు **37.90 కోట్లు**

22.17 కోట్లు ఇప్పటివరకు హైదరాబాద్ సహా 30 జిల్లాల్లో నాటిన మొక్కలు..

"అన్ని జిల్లాల్లో కలిపి ఇంకా 42 శాతం మొక్కలు నాటాలి. వర్షాభావం వల్లే మొక్కలు నాటడంలో జాప్యం జరుగుతోందని అధికారులు చెబుతున్నారు.

మూడో 'సారి'.. 58%

అత్యధిక జిల్లాల్లో జోరుతగ్గిన హరితహారం.. ఇప్పటికీ 'లక్ష్యం'లో సగమే పూర్తి

సూర్యాపేట నుంచి నాగరాజు కాకోళ్ల :

హరితహారం అనుకున్నంత వేగంగా సాగడం లేదు. మూడో విడత లక్ష్యంలో కేవలం 58 శాతం మాత్రమే పూర్తయింది. ఈ విడతలో అన్ని జిల్లాల్లో 37.90 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా హైదరాబాద్ సహా 30 జిల్లాల్లో ఇప్పటివరకు 22.17 కోట్ల మొక్కలనే నాటగలిగారు. ఖమ్మం జిల్లాలో లక్ష్యం మేర మొక్కలు నాటగా సంగారెడ్డి జిల్లా హరితహారంలో బాగా వెనుకబడి ఉంది.

రాష్ట్ర వ్యాప్తంగా 24 శాతం మేర ఉన్న అటవీ విస్తీర్ణాన్ని 33 శాతానికి పెంచేందుకు హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం.. మొత్తంగా 230 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. అటవీ ప్రాంతంలో 100 కోట్ల మొక్కలు, మరో 130 కోట్ల మొక్కలు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నాటాలని నిర్ణయించారు. మొదటి విడతలో 15.86 కోట్లు, రెండో విడతలో 31.67 కోట్ల మొక్కలను నాటారు.

లక్ష్యంలో 50 శాతమే..

సూర్యాపేట, మహబూబాబాద్, పెద్దపల్లి, నాగర్‌కర్నూల్, సిద్దిపేట, వనపర్తి, మహబూబ్‌నగర్, మెదక్, వికారాబాద్, నిర్మల్, భూపాలపల్లి, గద్వాల, సంగారెడ్డి జిల్లాల్లో ఇచ్చిన లక్ష్యంలో 50 శాతంలోపు మొక్కలు మాత్రమే నాటారు.


ఇంకా 15 కోట్ల మొక్కలు

ఇంకా 42 శాతం మొక్కలు.. అంటే 15.73 కోట్ల మొక్కలు నాటాల్సి ఉంది. సెప్టెంబర్ వరకు వర్షాకాలం పూర్తవుతుంది. అప్పటిలోగా మిగతా 15.73 కోట్ల మొక్కలు నాటడంలో అధికార యంత్రాంగం సఫలం అవుతుందా లేదా అనేది వేచి చూడాలి.


"వర్షాభావం కారణంగా డిసెంబర్ మాసాంతం వరకు మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగించే అవకాశాలు ఉన్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు.

హరితహారంలో ఖమ్మం జిల్లా తర్వాత జనగామ, ఆదిలాబాద్, కొత్తగూడెం, మేడ్చల్, నిజామాబాద్, మంచిర్యాల, సిరిసిల్ల, కరీంనగర్, రంగారెడ్డి జిల్లాలు ముందు వరుసలో ఉన్నాయి.

హరితహారం కార్యక్రమం ముందుకు సాగకపోవడానికి తీవ్ర వర్షాభావ పరిస్థితులే కారణంగా తెలుస్తోంది. రెండో విడతలో నాటిన చాలా వరకు మొక్కలు పరిరక్షణ లేక ఎండిపోయిన విషయం తెలిసిందే."



58% మూడో విడతలో ఇప్పటివరకు నాటిన మొక్కల శాతం
42% మొత్తం 31 జిల్లాల్లో నాటాల్సిన మొక్కల శాతం



13 50 శాతం లోపు మొక్కలు నాటిన జిల్లాలు రాష్ట్రంలో 13 ఉన్నాయి.

17 రాష్ట్రంలో 17 జిల్లాల్లో 50 శాతానికిపైగా మొక్కలు నాటారు.

హరితహారంలో వెనుకబడిన కొన్ని జిల్లాలు..

జిల్లా	లక్ష్యం	నాటినవి (లక్షల్లో)
సిద్దిపేట	200.00	78.29
వనపర్తి	80.00	41.10
మహబూబ్‌నగర్	200.00	59.77
మెదక్	130.00	70.94
వికారాబాద్	125.00	45.82
నిర్మల్	100.00	33.12
భూపాలపల్లి	115.00	72.40
గద్వాల	80.00	53.47

కొత్త కొత్తగా..

ఇంజినీరింగ్ అదో సరికొత్త ప్రపంచం. పుష్కరకాల విద్యాభ్యాసంలో కనీవిని ఎరుగని కొత్త పరిసరాలు. సహచర విద్యార్థుల పరిచయాలు. మూడేళ్ల సీనియర్ల చిలిపి అల్లర్లు. అధ్యాపకులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల హుందాతనం. సరికొత్తల్యాబ్‌లు. ఇలా ఇంజినీరింగ్ కళాశాలలు కొత్తకొత్తగా ఉంటాయి. ఇంటర్ పూర్తి చేసుకుని జీవిత లక్ష్యాన్ని ఎంచుకుని విద్యార్థులు సరికొత్త ఆశలతో నెలరోజుల క్రితం ఇంజినీరింగ్‌లో అడుగు పెట్టారు. ఈ సందర్భంగా వారి అనుభూతులపై కథనం..


పరిచయం చేసుకుంటున్న విద్యార్థులు

- కొత్త పరిసరాలు.. సరికొత్త పరిచయాలు
- ఇంజినీరింగ్‌లో అడుగుపెట్టిన ఫ్రెషర్స్
- లక్ష్యంవైపు తొలి అడుగు
- సీనియర్లు.. అధ్యాపకుల సహకారం
- విజయతీరాలకు చేరుతామంటున్న 'టెక్' స్టూడెంట్స్

అల్గునూర్(మానకొండూర్): తిమ్మాపూర్ శివారులో శ్రీచైతన్య, వాగేశ్వరి, జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయి. ఒక్కో కళాశాలలో ట్రిపుల్‌ఈ, ఈసీఈ, మెకానికల్, సివిల్, కంప్యూటర్స్ కోర్సులు ఉన్నాయి. ప్రతీ కోర్సులో 60 మంది చొప్పున ప్రతీ కళాశాలలో ఈసారి 500 మంది విద్యార్థులు అడుగు పెట్టారు. మూడు కళాశాలల్లో కలిసి 1500 మంది విద్యార్థులు జాయిన్ అయ్యారు.

క్యాంపస్‌లో కొత్తకొత్తగా..

ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు ఎన్నో ఆశలతో అడుగు పెట్టిన ఫస్టియర్ విద్యార్థులకు ఆయా కళాశాలలు అందమైన మొక్కలు, పచ్చని వాతావరణం స్వాగతం పలుకుతున్నాయి. విశాలమైన క్యాంపస్ పరిసరాలు వారిలో టెన్షన్ తొలగిపోయేలా చేస్తున్నాయి.

సీనియర్ల స్వాగతం

ఆయా కళాశాలల్లో చదువుతున్న సీనియర్ ఇంజినీరింగ్ విద్యార్థులు జూనియర్లకు సాదర స్వాగతం పలుకుతున్నారు. ఇంజినీరింగ్ అంటే సీనియర్ల ర్యాగింగ్, వేధింపులు ఉంటాయను కున్న కొత్త విద్యార్థులు సీనియర్లు అందిస్తున్న సహకారం చూసి ఆశ్చర్యపోతున్నారు.

సీనియర్లతో పరిచయం

జూనియర్లు, సీనియర్లు పరిచయం చేసుకుంటున్నారు. సీనియర్లే జూనియర్ల తరగతి గదులకు వెళ్లి.. ప్రతీ విద్యార్థి నిర్భయంగా మాట్లాడేలా ప్రోత్సహిస్తున్నారు.. పరిచయం కొత్తగా, వినూత్నంగా ఉండాలని సూచిస్తున్నారు. కొత్తకొత్త ఆలోచనలు, భావన, ఊహలకు అవకాశం కల్పిస్తున్నారు.

అనుభవ పాఠాలు పంచుతూ..

సీనియర్లు మూడేళ్లుగా కళాశాలలో తాము నేర్చుకున్న పాఠాలు, అనుభవాలు జూనియర్లకు వివరిస్తున్నారు. లక్ష్యాన్ని సాధించేందుకు దిశానిర్దేశం చేస్తున్నారు. తాము నేర్చుకున్న పాఠాలు, రికార్డులు, రైటింగ్ నోట్స్ అందించి వారికి ఉపయోగకరమైన అంశాల తెలియజేస్తున్నారు.

అధ్యాపకుల దిశానిర్దేశం

ఉన్నత లక్ష్యం.. అత్యున్నత ఆశయంలో కళాశాలలో అడుగుపెట్టిన నూతన విద్యార్థులకు ఆయా కళాశాలల్లోని అనుభవజ్ఞులైన అధ్యాపకులు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ప్రతీ విద్యార్థితో ముఖాముఖి పరిచయం చేసుకుని వారి లక్ష్యాన్ని, కుటుంబ నేపథ్యం గురించి తెలుసుకుంటున్నారు. ఆందోళన, భయం, టెన్షన్ ఫీల్‌అవుతున్నవారికి సైకాలజిస్టులతో కౌన్సెలింగ్ ఇప్పిస్తున్నారు. గమ్యం వైపు ధైర్యంగా సాగేలా ప్రోత్సహిస్తున్నారు. భవిష్యత్‌లో అవకాశాల గురించి వివరిస్తున్నారు.

నాన్న ఆశయం నెరవేరుస్తా



మా స్వగ్రామం జగిత్యాల జిల్లా సారంగాపూర్. మానాన్న స్వామిరెడ్డిరైతు. మేము ఇద్దరం అన్నదమ్ములం. మమ్మల్ని ఉన్నత స్థితిలో చూడాలనేది నాన్న ఆశయం. ఆయన ఆశయం నెరవేరుస్తా. మెకానికల్ ఇంజినీర్ అవుతా.

– పి.రాకేశ్, మెకానికల్, వాగేశ్వరి కళాశాల

అమ్మానాన్నల కష్టం తీరుస్తా



మాది చొప్పదండి. అమ్మానాన్న వ్యవసాయం చేస్తూ కష్టపడి నన్ను చదివిస్తున్నారు. చిన్నతనం నుంచి మాకోసం వాళ్లు నిరంతరం శ్రమిస్తున్నారు. నేను బీటెక్ పూర్తిచేసి మంచి ఉద్యోగం సాధించి అమ్మానాన్న కష్టాలు తీరుస్తా.

– జాహ్నవి, సీఎస్ఈ, జ్యోతిష్మతి కళాశాల

ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యం



మా స్వగ్రామం కొత్తపల్లి. ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే నాలక్ష్యం. టెక్నికల్ కోర్సులు చదవితే మంచి ఉద్యోగం వస్తుందనే ఈసీఈ కోర్సులో జాయిన్ అయ్యాను. కళాశాల వాతావరణం బాగుంది. సీనియర్లు సహకారం అందిస్తున్నారు.

– సాయిశ్రీజ, ఈసీఈ, శ్రీచైతన్య కళాశాల

కొత్త ఆవిష్కరణలకు ఆస్కారం



మన ఆలోచనలో కొత్తగా ఉండాలని ఎప్పుడూ మానాన్న అంటుంటారు. అందుకే నేను బీటెక్‌లో సివిల్ ఇంజినీరింగ్ కోర్సు ఎంచుకున్న. ఉన్నత చదువు చదివి నూతననిర్మాణాలు చేపడతా. మా కాలేజీలో సీనియర్ల ప్రోత్సాహం బాగుంది.

– సాహిత్య, సివిల్, శ్రీచైతన్య కళాశాల

విజయోస్తు...



కొత్తగా ఇంజినీరింగ్‌లో చేరిన విద్యార్థులు బీటెక్ విధ్య ఇంతవరకు చదివిన చదువుకు చాలా భిన్నమైనది. ఇంటర్‌లో నిర్దేశించుకున్న లక్ష్యం నెరవేర్చుకునే సదావకాశం ఇది. మన కోసం తల్లిదండ్రులు ఎంత కష్టపడుతున్నారనే ఆలోచన మదిలో ఉండాలి. లక్ష్యం నిత్యం మన కళలో మెదలాలి. అప్పుడే విజయం మన దరిచేరుతుంది.

– జువ్వాడి సాగర్‌రావు, జ్యోతిష్మతి విద్యాసంస్థల చైర్మన్

కలలు నిజం చేసుకోవాలి..



ప్రతీ విద్యార్థికి ఒక లక్ష్యం ఉండాలి. మా కళాశాలలో బీటెక్ ఫస్టియర్‌లో చేరిన విద్యార్థులంతా లక్ష్యసాధనకు మార్గాలు అన్వేశిస్తూ ఇక్కడకు వచ్చారని భావిస్తున్నాం. వారు గోల్ రీచ్‌కావడానికి సాకారం అందిస్తాం.విద్యార్థి వేసే ప్రతీ అడుగును నిశితంగా గమనిస్తాం.విజయ తీరాలకు చేరుస్తాం.

– గండ్ర శ్రీనివాస్‌రెడ్డి, వాగేశ్వరి విద్యాసంస్థల కరస్పాండెంట్

ఉన్నత భవిత



ఉన్నత లక్ష్యంతో ఇంజినీరింగ్ చదివేందుకు మా కళాశాలలో అడుగు పెట్టిన ప్రతీ విద్యార్థి భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దుతాం. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కన్న కలలు, వారి ఆకాంక్షలు అధ్యయనం చేస్తాం. ప్రతీ విద్యార్థి శక్తి సామర్థ్యాలను అంచనా వేస్తాం. ఆదిశగా బోధన అందిస్తాం.

– ముద్దసాని రమేశ్‌రెడ్డి, శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్

'సర్వేంద్రియా
నాం నయనం
ప్రధానం'.. అన్నారు పెద్ద
లు. అందమైన సృష్టిని
చూడాలంటే కంటిచూపు
ముఖ్యం. చీకట్లో మగ్గుతున్న
వారెందరో కంటిచూపు కోసం ఎదురు
చూస్తున్నారు. మనం మరణించిన
తరువాత నేత్రాలు వృథాగా మట్టిలో కలవ
కుండా, బూడిద కాకుండా.. మరొకరికి
నిద్దాం. మనకళ్లకు పునర్జన్మను ప్రసాదిద్దాం.
ంగత రాజీవ్‌గాంధీ, సోనియా గాంధీ 1986
న మొట్టమొదటి సారిగా నేత్రదాన వాగ్దానం
ు. నాటి నుంచి ఏటా దేశవ్యాప్తంగా జాతీయ
పక్షోత్సవాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం
ారంభమైన పక్షోత్సవాలు సెప్టెంబర్8 వరకు
గనున్నాయి. ఈ నేపథ్యంలో 'సాక్షి' కథనం..

మరణించి... ఇద్దరిగా జీవిద్దాం
కు కంటి చూపును ప్రసాదిద్దాం
ారం చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు
జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు'



లోకాన్ని చూపిద్దాం

సర్వేంద్రియానాం.. నయనం ప్రధానం

లో ఏటా కోటి మందికిపైగా వివిధ కారణాలతో మృతి
పైచిలుకు మంది కార్నియా అంధత్వంతో బాధపడుతు
2 సంవత్సరాలోపు చిన్నారులే ఉన్నారనే నివేదికలు కల
ంతా కార్నియల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ కోసం ఎదురుచూస్తు
సులు నమోదవుతున్నాయి. రెండు లక్షనేత్రాలు అవసర
నేత్రాలను సేకరిస్తున్నారు. నేత్రదానంలో హైదరాబాద్
, ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెండో స్థానం ఉంది. ఇప్పటి
ల ద్వారా 6 వేలకు పైగా నేత్రాదాన అంగీకర పత్రాలు
సేకరించారు. 3100కు పైగా నేత్రాలు సేకరించారు.

కార్నియల్ అంధత్వం అంటే...

ా కనిపించే పొరనే కార్నియా(శుక్ల పటలం) అంటారు.
, గాయమైనా కార్నియా చెడిపోతే కంటి చూపు మంద
ర్భాల్లో చూపును కోల్పోవడం జరుగుతుంది. దెబ్బ తగ
తీసుకోకపోవడం, వంశపారంగా సంక్రమించే వ్యాధి,
తదితర కారణాలతో కంటి చూపు మసకబారుతుంది.
త్రం ద్వారా కార్నియా మార్పిడితో, పోగొట్టుకున్న కంటి
చూపును తిరిగి పొందవచ్చు.

ఒకరి నేత్రాలు.. ఇద్దరికి చూపు

ంతో ఇద్దరికి చూపు ప్రసాదించవచ్చు. 6 గంటల లోపు
మరణించిన వ్యక్తి నేత్రాలు సేకరించాలి.
నేత్రదానం చేయడానికి
వయస్సు పరిమితి లేవు.
మరణించిన వ్యక్తి నేత్రా
ల్లోని కార్నియాను
స్టెరైల్ పద్ధతి
ద్వారా అనుభవ
జ్ఞులైన ఆఫ్థాలి
మిక్ అసి
స్టెంట్లు
లేదంటే శిక్ష
ణ పొందిన
వైద్యసిబ్బం
ది సేకరిస్తా
రు. మరణిం
చిన వ్యక్తి
కంట్లోని టిష్యూ
తడిగా ఉండేందుకు
జాగ్రత్తలు పాటించాలి.
నేత్రదానం చేయాలను
కున్న వారు దగ్గరలోని స్వచ్ఛందసంస్థలకు, ఐబ్యాంక్
లకు సమాచారం ఇవ్వాలి. మరణించిన వ్యక్తి ఇదివరకే
నేత్రాలు దానం చేస్తున్నట్లు ప్రతిజ్ఞ చేసినా, చెయ్యకపో
యినా వారి కుటుంబ సభ్యుల అనుమతితో
నేత్రాలను తీసుకోవచ్చు.

దానం చేసిన కళ్లు విక్రయించొద్దు

మనదేశంలో దానం చేసిన కళ్లకు కొరత ఏర్పడింది.
కళ్లను తొలగించిన తర్వాత వాటిని ఐ బ్యాంకులో విశ్లే
షించి ప్రాసెస్ చేస్తారు. కార్నియాను 96 గంటలలోపు
ట్రాన్స్‌ప్లాంట్ చేస్తారు. ఐ బ్యాంకులు మానవ అవయవ
మార్పిడి చట్టం పరిధిలోకి వస్తాయి. దానం చేసిన కళ్లను
కొనరాదు, విక్రయించరాదు. అది చట్ట ప్రకారం నేరం.

విస్తృత ప్రచారం...

జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకొని
పలు స్వచ్ఛంద సంస్థలు నేత్రదానం ఆవశ్యకతపై కరప
త్రాలు, సినిమా స్లైడ్స్. గోడప్రతులు ద్వారా ప్రచారం
చేస్తున్నాయి. ఇప్పటికే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని
పలు స్వచ్ఛంద సంస్థలు, కరీంనగర్‌లో రేకుర్తి లయన్స్
క్లబ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నేత్రదానంపై అవ
గాహన కల్పిస్తున్నారు. గోదావరిఖనికి చెందిన
'సదాశయ ఆర్గాన్ ఫౌండేషన్'
సంస్థ విస్తృత ప్రచారం చేస్తోంది.



మరణించిన వ్యక్తినుంచి నేత్రాలు స్వీకరిస్తున్న వైద్యులు



కోల అన్నారెడ్డికి సన్మానం (ఫైల్)

ంజినీర్.. సమాజసేవ

ోని కాపువాడకు చెందిన
ది వృత్తి ఇంజినీర్. ప్రవృత్తి
ినీర్‌గా లయన్స్, అలయన్స్
యన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి ట్రస్టు
రు. ఇప్పటి వరకు 4 వేలకు పైగా
వారికి కంటిపాపగా నిలుస్తున్నా
్వచ్ఛందసంస్థ ఎడ్యూకేషన్ ఎక్స్
క్లబ్, అలయన్స్ క్లబ్, రెడ్‌క్రాస్
ార్డు, 2014లో రాజీవ్‌గాంధీ
్పటి కేంద్రమంత్రి చిరం
2012లో పీఎంజీఎఫ్
దుకున్నారు.

నేత్రాలు సేకరించే సంస్థలు

- జిల్లా ప్రధానాస్పత్రి నేత్రదాన సేకరణ కేంద్రం: 0878-2240337
- లయన్స్ క్లబ్ ఉదార కంటి ఆస్పత్రి రేకుర్తి, కొత్తపల్లి మండలం: 0878-2253131, 2285318
- లయన్ కోల అన్నారెడ్డి, నేత్రవైద్యశాల ట్రస్టుబోర్డు సభ్యుడు: 9849059538
- టి.శ్రవణ్‌కుమార్, సదాశయ ఆర్గాన్ ఫౌండేషన్, గోదావరిఖని: 9848609591
- తానిపర్తి గోపాల్‌రావు, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, నేత్రాల సేకరణ ఇన్‌చార్జి: 9849084589
- ఎల్‌వీ ప్రసాద్ ఐ బ్యాంక్ హైదరాబాద్: 9849545822, 040-23548266
- ఐ బ్యాంక్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంస్థ: టోల్‌ఫ్రీ 1919/1053

నేత్రదానానికి ప్రతిజ్ఞ చేశా



మరణానంతరం నా రెండు కళ్లు దానం చేయ్యడానికి 2014 ఆగస్టులో ప్రతిజ్ఞ చేశా. చూపులేని అంధులను చూస్తుంటే బాధగా ఉంటుంది. నేత్రదానంపై ప్రజల్లో అవగాహన రావాలి. ప్రతీ ఒక్కరూ నేత్రాలు దానం చేయడానికి ముందుకు రావాలి.

– కొంకటి లక్ష్మీనారాయణ, రామగుండం నగర మేయర్

220 మందికి చూపునిచ్చాం



సదాశయ ఆర్గాన్ ఫౌండేషన్ ద్వారా 400కు పైగా కార్యక్రమాలు చేపట్టడంతో నేత్ర, అవయవదానంపై వేలాది మంది ముందుకు వచ్చారు. ఇప్పటి వరకు మరణించిన 110 మంది నుంచి కార్నియాలను సేకరించి. 220 మందికి కంటి చూపును అందించడానికి కృషి చేశాం.

– టి.శ్రవణ్‌కుమార్, గోదావరిఖని

ప్రత్యేక చట్టం రావాలి



మనిషి మరణించాక కళ్లు వృథాకాకుండా నేత్ర దానం చేయండి. ఇందు కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలి. కొన్ని దేశాల్లో మృతదేహాలను ప్రభుత్వం స్వాదీనం చేసుకొని అవయవాలను మరొకరిని అమర్చుతుంది. ఈ దిశగా కృషి చేయాలి.

– డి.నిరంజన్, నేత్ర వైద్యనిపుణులు

సింగరేణి ఎన్నికలకు ఏర్పాట్లు

పోలింగ్ కేంద్రాల గదులను పరిశీలించిన అధికారులు

యైటింక్లయిన్‌కాలనీ(రామగుండం): అక్టోబర్–5న సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించడానికి ఆదేశాలు జారీ కావడంతో ఎన్నికల ఏర్పాట్లలో సింగరేణి అధికారులు నిమగ్నమయ్యారు. ఈమేరకు ఆర్జీ–3 ఏరియాలో గుర్తింపు సంఘం ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో కార్మికులు ఓటింగ్‌ను స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు గదులను పరిశీలించారు. ఎస్‌వోటూ జీఎం శ్రీనివాసు, సివిల్ డీజీఎం పి.నాగేశ్వర్‌రావు, పర్సనల్ మేనేజర్ శ్రీనివాస్, ఈ.లక్ష్మినారాయణల బృందం అన్ని గనుల్లో పర్యటించింది. ఆర్జీ–3 అండ్‌ఏపీఏ ఏరియాలో 5500 మంది ఓటర్లు ఉండగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఓసీపీ–1లో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. సైటాఫీస్ సమీపంలోని డ్రాగ్‌లైన్ సెక్షన్‌లో ఆపరేషన్స్ కార్మికులు, పీవో ఆఫీస్ కాన్ఫరెన్స్ హాలులో ఓసీపీ–1కు చెందిన ఇతర కార్మికులు ఓట్లు వేసేందుకు వీలుగా పోలింగ్ కేంద్రాలను నిర్ణయించారు. జీడీకే–10వ గనిలో ఒకటి, అడ్ర్యాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో ఒక్కటి, ఓసీపీ–2 ఒక్కటి, డిపార్ట్‌మెంట్, ఎస్అండ్‌పీసీ సిబ్బందికోసం ఎస్అండ్‌పీసీ క్యాంపు ఆఫీస్‌లో ఒక్కటి ఏర్పాటు చేస్తున్నారు. అయితే ఆర్ఎల్‌సీ, ఏఎల్‌సీ మరోసారి పరిశీలించి పోలింగ్ కేంద్రాలను ఖాయం చేయనున్నారు.


పోలింగ్ కేంద్రాల గదులను పరిశీలిస్తున్న అధికారులు

రూ.5 వేలకోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి

ఎలిగేడు(పెద్దపల్లి) : రాష్ట్రంలో రెడ్డి సంక్షేమ సంఘానికి ప్రభుత్వం ఐదు వేల కోట్లతో రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని రెడ్డి పెద్దపల్లి జిల్లా జాగృతి అధ్యక్షుడు ఎర్రం తిరుపతిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఎలిగేడు మండలకేంద్రంలో మండల సమావేశం జరిగింది. ముఖ్యఅథితిగా హాజరైన తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రెడ్డిలలోని నిరుపేద విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలని, పొలంబాటలోని ప్రతీ రైతుకు 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, విద్యార్థులకు పూర్తిగా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని కోరారు. అనంతరం రెడ్డి జాగృతి మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కొత్తిరెడ్డి శాంతిరెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా ఏలేటి రాజేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కల్వల సీతారాం రెడ్డి, కాసర్ల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొత్తిరెడ్డి అశోక్ రెడ్డి, కార్యదర్శిగా మూసాల మనోహర్‌రెడ్డి రైతు విభాగం అధ్యక్షుడిగా కరివేద సుధాకర్‌రెడ్డి, రెడ్డి జాగృతి యువజన విభాగ మండల అధ్యక్షుడిగా గడ్డం తిరుపతిరెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా కొత్తిరెడ్డి శరత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కల్వల సంపత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొప్పెర మహిపాల్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు తిరుపతిరెడ్డి పేర్కొన్నారు.

టీఎస్‌సీపీఎస్‌ఈఏ రాష్ట్ర కార్యదర్శిగా చంద్రశేఖర్

పెద్దపల్లిటౌన్: తెలంగాణ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా జూలపల్లి మండల పరిషత్‌లో టైపిస్టుగా పని చేస్తున్న ఆకుల చంద్రశేఖర్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల కృష్ణకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సహకరించిన పుప్పాల కృష్ణకుమార్‌కు హన్మాండ్ల భాస్కర్, లింగం శ్రీనివాస్, ఇతర సంఘం బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.


ఆకుల చంద్రశేఖర్

1న డీటీఎఫ్ 'చలో పెద్దపల్లి'

- పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలి
- డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్యాం



మాట్లాడుతున్న శ్యాం

పెద్దపల్లిటౌన్: జిల్లాకేంద్రంలో డీటీఎఫ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న నిర్వహిస్తున్న సీపీఎస్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుర్రి శ్యాం, పాకాల అశోక్‌రెడ్డి పిలుపునిచ్చారు. పెద్దపల్లిలో ఆదివారం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహించిన జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా ఆగస్టు 7, 8 తేదీల్లో అన్నిమండల కేంద్రాల్లో ధర్నా సక్సెస్ చేశామన్నారు. ఇదే స్ఫూర్తితో ఉపాధ్యాయులంతా ఏకమై సామూహికంగా సెలవులు పెట్టి జిల్లా కేంద్రంలో నిర్వహించే సీపీఎస్ విద్రోహదినానికి భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. నాయకులు సత్యనారాయణరెడ్డి, రాజమౌళి, నరహరి, రాజ్‌కుమార్, వెంకటేశ్వర్లు, కోటేశ్వర్‌రావు, వివిధ మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఖనిలో తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్


జెండా ఆవిష్కరిస్తున్న ఆర్జీ–1 జీఎం


హాజరైన స్కౌట్ విద్యార్థులు

గోదావరిఖనిటౌన్ : ఆర్జీ–1 పరిధిలోని స్థానిక ఆర్‌సీఓఏ క్లబ్ వద్ద ఉన్న బెడేన్ పావెల్ పార్క్‌లో 5 రోజులపాటు తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఇల్లందు, కొత్తగూడెం, మణుగూర్, శ్రీరాంపూర్ ప్రాంతాల స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులు హాజరయ్యారు. సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జీఎం విజయపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జెండాను ఆవిష్కరించారు. సింగరేణి ప్రాంతంలోని స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులు రాష్ట్రపతి అవార్డును స్వీకరించేలా కృషి చేస్తామని తెలిపారు. దీని కోసం ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు, పాఠశాలల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఐదురోజులపాటు ఇవ్వనున్న శిక్షణ క్యాంప్‌లో విద్యార్థులు పూర్తిస్థాయిలో తర్ఫీదు పొంది ముందుగా గవర్నర్ అవార్డు సాధించాలని కోరారు. ఇన్‌చార్జి డీజీఎం పర్సనల్ మంచాల శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ అధికారి గంగాధర్, సింగరేణి డిస్ట్రిక్ట్ స్కౌట్ ఆర్గనైజర్ రమణ, తృతీయ సోపాన్ లీడర్ భాస్కర్, ఆర్జీ–1 రోవర్ రాంచందర్, స్కౌట్ మాస్టర్లు సాయి నిరంజన్, సుధాకర్, రవి కిరణ్ చారి, వేణు, కుమార్, సాజిత్, ప్రకాశ్‌రావు, కుమార స్వామి పాల్గొన్నారు.

సెక్యూరిటీ సిబ్బందికి క్యాడర్ స్కీం అమలుకు కృషి

- హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మద్

గోదావరిఖని: సింగరేణిలో పని చేస్తున్న సెక్యూరిటీ సిబ్బందికి క్యాడర్ స్కీంను అమలు చేసేందుకు కృషి చేస్తానని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మద్ హామీ ఇచ్చారు. ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని యూనియన్ కేంద్ర కార్యాలయంలో మాట్లాడారు. సింగరేణిలో వేల కోట్ల రూపాయల ఆస్తులు కాపాడడానికి సైనికుల్లా పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బందికి ప్రత్యేక ప్రమోషన్ పాలసీ ఏర్పాటు చేస్తామన్నారు. 38 మంది సెక్యూరిటీ సిబ్బంది హెచ్ఎంఎస్‌లో చేరారు. నాయకులు యాదగిరి సత్తయ్య, వి.ప్రతాప్‌రావు, షబ్బీర్‌అహ్మద్, తోట ప్రభాకర్, కన్నం సత్యనారాయణ, గంగుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెరిగిన సెలూన్ ధరలు

- వస్తు సామగ్రి రేట్లు పెరగడంతోనే నిర్ణయమన్న కమిటీ

రామగుండం: వస్తు సామగ్రి ధరలు పెరగడంతోనే సెలూన్ రేట్లు పెంచామని నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మండల పోశం, జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకు పోశం అన్నారు. ఆదివారం పట్టణంలోని ఏ పవర్‌హౌజ్ చమన్ ప్రాంగణంలో రామగుండం, అంతర్గాం మండల నాయీబ్రాహ్మణులతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కటింగ్, షేవింగ్‌లతోపాటు ఇతరత్రా సేవలకు వినియోగించే కాస్మోటిక్ సామగ్రి ధరలు పెరగడంతోనే రేట్లు పెరిగాయన్నారు. రామగుండం నియోజకవర్గవ్యాప్తంగా తాము పెంచిన రేట్లు తెలిపేందుకే ఒక రోజు సెలూన్లు మూసివేశామన్నారు. అనంతరం నూతన సేవల రుసుం పట్టికను ప్రకటించారు. కార్యక్రమంలో సంఘం అంతర్గాం మండల అధ్యక్షుడు కొదురుపాక దేవేందర్, తంగళ్లపల్లి తిరుపతి, సూరంపల్లి ప్రసాద్, నారాయణదాసు అంజయ్య, రామగుండం అడ్డా కమిటీ కన్వీనర్ సమ్మెట తిరుపతి, సంయుక్త కార్యదర్శి చిలువేరు తిరుపతిలను నియమించినట్లు ప్రకటించారు.

అవయవదానంపై 'టెలీఫిలిం'


టెలీఫిలిం చిత్రీకరిస్తున్న బ్లడ్‌డోనర్స్ క్లబ్

పెద్దపల్లిరూరల్: మద్యం మత్తులో యువకులే రోడ్డు ప్రమాదాలకు కారకులవుతున్నారు. అలాంటి వారిలో మార్పు తీసుకురావడంతోపాటు ప్రమాదాలకు గురై ఆసుపత్రుల్లో చేరిన వారికి అవసరమైన రక్తం, ఇతర అవయవాలను దానం చేసేలా ప్రోత్సహించాలన్న ఆలోచనతోనే టెలీఫిలింను చిత్రీకరిస్తున్నట్లు డైరెక్టర్ సాగర్ అన్నారు. పెద్దపల్లి మండలం పెద్దకల్వల, పెద్దబొంకూర్, రంగంపల్లి గ్రామాల్లో ఆదివారం పలువురు యువకులతో చిత్రీకరించారు. ప్రతీ మూడు మాసాలకోసారి రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చేలా సందేశాన్ని ఇచ్చేలా చిత్రీకరించి సమాజంలోని పౌరుల్లో ఆలోచన కలిగించాలన్నదే తమ ఆశయమన్నారు. మరణానంతరం అవయవాలను దానం చేస్తే ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. చొప్పరి సంపత్‌కుమార్, బండారి సతీశ్, కాదాసి నరేశ్, మోదుంపల్లి సతీశ్, చుక్క శ్రీకాంత్, చందు, పూర్ణ చంద్రరావు, సంజీవ్, రమేశ్, అరుణ్, తరుణ్, మనోజ్, విక్కీ , కెమెరామెన్ పుట్ట సతీష్ ఉన్నారు.

1న రాష్ట్ర స్థాయి జూడో పోటీలు

సుల్తానాబాద్(పెద్దపల్లి): పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో సెప్టెంబర్ 1న రాష్ట్రస్థాయి జూడో పోటీలు నిర్వహిస్తున్నట్టు జిల్లా జూడో సంఘం అధ్యక్ష కార్యదర్శులు రంజిత్ కుమార్, సిలువేరు మహేందర్ తెలిపారు. కరీంనగర్‌లో 26న నిర్వహించిన జూడో పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన పెద్దపల్లి జట్టును ప్రకటించారు. అభ్యర్థులు ఒరిజినల్ ఆధార్‌కార్డుతో 1వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల వరకు సుల్తానాబాద్‌లో రిపోర్ట్ చేయాలని కోరారు. వివరాలకోసం 9949830494ను సంప్రదించాలని కోరారు.

బాలుర జట్టు : ఎస్.వంశీ 50 కేజీలు, మహేందర్ 55 కేజీలు, వినయ్ 40 కేజీలు, రాజశేఖర్ 45 కేజీలు, దేవేందర్, 45 కేజీలు, అనుదీప్ 35, మనోజ్ 25 కేజీలు.

బాలికల జట్టు : అనూష 44కేజీలు, సౌమ్య 48, సోను 48, అశ్వీత 40, దీపిక 44, శ్రావణి 46, లావణ్య 25, ఆకాంక్ష 30, హరిక 20 కేజీల విభాగంలో రాష్ట్ర జట్టులో పోటీపడనున్నారు. వీరికి కోచ్‌లుగా మహేందర్, రాజ్ కుమార్, సత్యనారాయణ, ప్రసాద్ వ్యవహరించనున్నారు.

'ఒంటరిగానే పోటీ చేస్తాం'

గోదావరిఖని: సింగరేణి సంస్థలో 6వ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయనున్నామని హెచ్ఎంఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు యాదగిరి సత్తయ్య తెలిపారు. ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని యూనియన్ కేంద్ర కార్యాలయంలో మాట్లాడుతూ హెచ్ఎంఎస్ ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా లేదని ఆదివారం జరిగిన కేంద్ర కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామన్నారు. నాయకులు వి.ప్రతాపరావు, ఎన్.దశరథంగౌడ్, షబ్బీర్‌అహ్మద్, కొలిపాక వీరస్వామి, కాటిక శ్రీనివాస్, ఎన్.గంగారాం తదితరులు పాల్గొన్నారు.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



కనుక్కోండి

కింద ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



మీకు తెలుసా?



జింకలు పుట్టిన అరగంటకే నడుస్తాయి



డైనోసార్లు భూమ్మీద 150 మిలియన్ సంవత్సరాలు బతికాయి

నాన్నా చెప్పవా?

ఎక్స్‌రే టెలిస్కోపులు దేనికోసం ఉపయోగిస్తారు


కాంతితాలూకు విభిన్న రూపాలలో కేవలం మన కంటికి కనిపించే కాంతి మాత్రమేగాక రేడియో తరంగాలు, సూక్ష్మతరంగాలు, పరారుణ కాంతి, అతినీలలోహిత కాంతి, ఎక్స్-కిరణాల కాంతి, గామా కిరణాల కాంతి ఉన్నాయి. విశ్వంలోని వివిధ ఖగోళ పదార్థాల ధర్మాలను, వాటి ఉష్ణోగ్రతలనుబట్టి వేర్వేరు రకాలకు చెందిన కాంతి వాటి నుంచి ఉద్గారమవుతుంది. ఉదాహరణకు సున్నా డిగ్రీ సెల్సియస్ కన్నా కొన్ని వందల డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతతో ఉండే వస్తువుల నుంచి చాలా తక్కువ శక్తితో కూడిన రేడియో, ఇంకా



మైక్రోవేవ్ కాంతి కణాలు విడుదలవుతుంటాయి. సున్నా డిగ్రీ కన్నా ఎగువన కొన్ని వందల డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే వస్తువులనుంచి ఎక్కువగా పరారుణ కాంతి విడుదలవుతుంటుంది. లక్షలాది డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే ఖగోళ రాశుల నుంచి వెలువడే శక్తి ప్రధానంగా ఎక్స్-రే కిరణాల వంటి వాటి రూపంలో ఉంటుంది. ఉదాహరణకు నక్షత్ర మండలాల్లో చోటుచేసుకునే భారీ విస్ఫోటనాలు, తీవ్రంగా ఉండే అయస్కాంత క్షేత్రాలు, అతి శక్తివంతమైన గురుత్వాకర్షణ క్షేత్రాలు, న్యూట్రాన్ తారలు, కృష్ణ బిలాలు (బ్లాక్ హోల్స్) ఎక్స్-రే కిరణాల వంటి శక్తినే ఎక్కువగా విడుదల చేస్తుంటాయి. అయితే ఈ తరహా కాంతిని మనం మామూలు టెలిస్కోపులతో గ్రహించి, విశ్లేషించడానికి వీలు కాదు. మనకంటికి కనపించే కాంతి దర్పణాలపై పడినప్పుడు పరావర్తనం చెందితే, ఎక్స్-రే కిరణాలు మాత్రం అందులోంచి చొచ్చుకుని ముందుకు సాగిపోతాయి. అందుకని విశ్వంలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఎక్స్ కిరణాలను సేకరించి, ఆయా ఖగోళ పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనేందుకు మామూలు టెలిస్కోపులకు బదులుగా ప్రత్యేకంగా రూపొందించే ఎక్స్-రే టెలిస్కోపులను ఉపయోగిస్తారు.

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


mango
onion
ladder
bamboo
peanut
lolipop
compost
apricot




e	u	t	u	n	a	e	p	l
e	e	f	e	z	i	t	r	o
t	j	p	s	j	u	o	e	l
s	r	o	t	s	g	c	d	i
o	k	n	s	j	w	i	d	p
p	a	i	z	o	e	r	a	o
m	w	o	b	f	s	p	l	p
o	e	n	o	g	n	a	m	v
c	c	b	a	m	b	o	o	o

నీడను గుర్తించండి

కింద ఇచ్చిన 5 నీడల్లో పైన ఉన్న డైనోసార్ అసలైన నీడ ఏదో గుర్తించండి



కింద ఇచ్చిన చేప బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి







వెండితెర



లై
శ్రీనివాస్
(పెద్దపల్లి –222 756) 11.30, 2.30, 6.30, 9.30

అర్జున్‌రెడ్డి
సంగీత
(పెద్దపల్లి –222 756) 11.30, 2.30, 6.30, 9.30)

పూజలందుకోవయ్యా.. బొజ్జ గణపయ్య..



ధూళికట్టలో పూజలు చేస్తున్న జెడ్పీటీసీ తార



అమర్‌నగర్‌లో పూజలు చేస్తున్న భక్తులు



అప్పన్నపేటలో పూజలు చేస్తున్న విజయరమణారావు

పెద్దపల్లిఅర్బన్/పెద్దపల్లిరూరల్/జూలపల్లి/ఓదెల/సుల్తానాబాద్/ఎలిగేడు/జూలపల్లి/కాల్వశ్రీరాంపూర్/ధర్మారం: పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఉత్సాహంగా సాగుతున్నాయి. మా పూజలందుకోవయ్యా.. బొజ్జ గణపయ్య అంటూ చిన్నారుల నుంచి అన్ని వర్గాల వారు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. పెద్దపల్లి వైశ్య భవన్‌లోని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి హోమం నిర్వహించి ప్రసాద వితరణ చేశారు. నిర్వాహకులు చేపట్టిన భక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పెద్దపల్లి మండలం అప్పన్నపేట, ఓదెల మండలం గుండ్లపల్లి, సుల్తానాబాద్‌లోని శాస్త్రీనగర్‌లో మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు, ఎలిగేడు మండలం ధూళికట్టలోని అంగడిబజార్‌లో నిలిపిన విఘ్నేశ్వరునికి జెడ్పీటీసీ పడాల తార పూజలు నిర్వహించారు.



పెద్దపల్లి సాగర్‌రోడ్‌లోని వినాయక మండపం

నిట్టూరులో చిన్నారులు సందడి చేశారు. అనంతరం మండపాలలో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.



పెద్దపల్లి తెనుగు వాడలో కొలువైన గడ్డి గణనాథుడు

మండల పీఎంపీ నూతన కార్యవర్గం ఎంపిక

సుల్తానాబాద్: సుల్తానాబాద్ మండలం పీఎంపీ నూతన కార్యవర్గాన్ని మండల కేంద్రంలోని శ్రీవాణి జూనియర్ కళాశాలలో ఆదివారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఏబీ చారి(చిన్నబొంకూర్), ప్రధాన కార్యదర్శిగా పి.నరేశ్(సుద్దాల), కోశాధికారిగా రామిడి శ్రీనివాస్(సుల్తానాబాద్), ఉపాధ్యక్షులుగా లట్టి రమేశ్, జి.లత, ఎం.నాగబాబు, సహాయ కార్యదర్శిగా అబ్దుల్ రజాక్‌లు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలు డాక్టర్ అయిల రమేశ్, కందుకూరి నర్సింహాచారి, మైలారం నారాయణల పర్యవేక్షణలో జరిగాయి.

29న జోనల్ ఎస్‌జీఎఫ్ క్రీడలు

సుల్తానాబాద్: ఈనెల 29 నుంచి సెప్టెంబర్ 3వ వరకు ఎస్‌జీఎఫ్ జోనల్ క్రీడలు నిర్వహిస్తున్నట్టు డీఈవో వెంకటేశ్వరరావు, ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరి అంతటి శంకర్‌గౌడ్ తెలిపారు. సుల్తానాబాద్, పెద్దపల్లిలో 29 నుంచి సెప్టెంబర్ 1వరకు, మంథని, రామగుండంల్లో ఈనెల 30 నుంచి సెప్టెంబర్ 3 వరకు టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

ఎస్‌వైఎస్‌ఎస్ పట్టణ అధ్యక్షుడిగా రమాకాంత్



సంటి రమాకాంత్

పెద్దపల్లిఅర్బన్: విద్యార్థి యువజన సంఘాల సమితి పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడిగా సంటి రమాకాంత్‌ను నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు సిలివేరి మధు నియామకపు పత్రాన్ని జారీ చేశారు. ఈ సందర్భంగా రమాకాంత్ మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ఎప్పటికప్పుడు ఉద్యమాలు చేపట్టేలా కృషి చేస్తానని తెలిపారు.

మనోధైర్యమే కొండంత బలం



మాట్లాడుతున్న ఎస్సై దేవేందర్

జూలపల్లి: రోగులకు అందించే మనోధైర్యమే వారికి కొండంత బలమని జూలపల్లి ఎస్సై దేవేందర్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన మండల ఆర్‌ఎంపీ, పీఎంపీల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. స్థానిక పీఎంపీ, ఆర్‌ఎంపీలు కాలం తీరు మారాలన్నారు. సీనియర్ల సూచనలు, సలహాలు తీసుకుని ముందుకు సాగాలని హితువు పలికారు. పోలీసులు, పీఎంపీలు ఓపికతో మాట్లాడాలన్నారు. ప్రథమ చికిత్సలు మాత్రమే చేయాలని చెప్పారు. వారి పరిధి దాటి పనిచేస్తే ఇబ్బందులు తప్పవన్నారు. ఎస్సైకి పీఎంపీ అసోసియేషన్ పక్షాన ఘనంగా సన్మానం జరిపారు. కార్యక్రమంలో వాసుదేవ ఆసుపత్రి డాక్టర్ ఏ.శ్రీనివాస్, పీఎంపీల సంఘం మండలాధ్యక్షుడు చీగురు రవీందర్‌రెడ్డి, ఆవుల పోచాలుయాదవ్, దారవేని మహేందర్‌యాదవ్, అయిల రాజిరెడ్డి, ముమ్మాడి సత్యం, పోతు రాజయ్య, రామస్వామి , రవీందర్ పాల్గొన్నారు.

29న డివిజన్ క్రీడోత్సవాలు

సుల్తానాబాద్: సుల్తానాబాద్ డివిజన్ పాఠశాలల క్రీడోత్సవాలు ఈనెల 29 నుంచి సెప్టెంబర్ 1వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్టు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పంజాల కొమురయ్య తెలిపారు. టోర్నమెంట్‌లో సుల్తానాబాద్, కాల్వశ్రీరాంపూర్, ఎలిగేడు, జూలపల్లి మండలాల జట్లు పాల్గొంటాయని, క్రీడాకారులకు భోజన సదుపాయంతోపాటు బహుమతులను అందిస్తామన్నారు. 29న వాలీబాల్ ఇండియన్ పబ్లిక్ స్కూల్, 30న అథ్లెటిక్స్ సెయింట్ మెరీస్, 31న ఖోఖో విజ్ఞాన్ హైస్కూల్, 1న కబడ్డీ కేరళ మోడల్ స్కూల్‌లో నిర్వహిస్తున్నట్టు బాలబాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా తిరుపతి



తిరుపతి

ధర్మారం: కాంగ్రెస్ పార్టీ ధర్మారం మండల ఉపాధ్యక్షుడిగా పైడిచింతలపల్లికి చెందిన రేవెళ్లి తిరుపతిని నియమిస్తూ మండల పార్టీ అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా తిరుపతి మాట్లాడుతూ మండలంలో పార్టీని పటిష్టపర్చేందుకు కృషి చేస్తానన్నారు.

'ఆదర్శ' హాస్టల్‌లో 29న ఇంటర్వ్యూలు

జూలపల్లి: మండలంలోని ఆదర్శ పాఠశాల బాలికల హాస్టల్‌లో వంట చేయడానికి ఇద్దరు మహిళలకు ఈనెల 29న ఉదయం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మురళీధర్‌స్వామి తెలిపారు. ఇంటర్వ్యూలకు వచ్చే వారు హాస్టల్ నిబంధనలకు లోబడి 24గంటలు పనిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

ఇంటర్వ్యూ





గోళి అంజిరెడ్డి
అంశం : రుణాల పంపిణీ
సీఈవో, పొత్కపల్లి

ప్రశ్న: పొత్కపల్లి సింగిల్ విండో సంఘం ద్వారా రైతులకు రుణాలు ఇస్తున్నారా?

జవాబు: రైతులకు పొత్కపల్లి సహకార సంఘం ద్వారా రైతులకు పంట రుణాలు ఇస్తున్నాం. రైతులు పట్టాదారు పాసుపుస్తకాలతోపాటు టైటిల్‌డీడ్‌లతో దరఖాస్తులు చేసుకోవాలి.

ప్రశ్న: ప్రస్తుత రబీసీజన్‌లో రైతులకు ఎరువులు సరఫరా చేస్తున్నారా?

జవాబు: పొత్కపల్లి సహకార సంఘం ద్వారా ఎరువులు సరఫరా చేస్తున్నాం. అందుబాటులో ఉన్నాయి. ఎలాంటి ఇబ్బందులులేవు.

ప్రశ్న: రైతులకు ఎలాంటి దీర్ఘకాలిక రుణాలను ఇస్తున్నారు?

జవాబు: గేదెలు, గొర్లు, ట్రాక్టర్లు లాంటి దీర్ఘకాలిక రుణాలను మంజురు చేస్తున్నాం. రైతులు నేరుగా కార్యాలయంలో దరఖాస్తులను చేసుకోవాలి.

ప్రశ్న: గ్రామాల్లో సొంతభవనం ఉన్న రైతులకు ఎరువులను సరఫరా చేస్తున్నారా?

జవాబు: ఆయాగ్రామాల్లో సొంతగా ఉన్న భవనాల రైతులకు నేరుగా ఎరువును పంపిణీ చేస్తున్నాం. ఎలాంటి ఇబ్బందులు లేవు.

– ఓదెల

టీవీవైఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఆశిష్

పెద్దపల్లిటౌన్: తెలంగాణ విద్యార్థి యువజన సమితి జిల్లా అధ్యక్షుడిగా బాలసాని ఆశిష్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు కర్ర శ్రీధర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరిఖనికి చెందిన బాలసాని ఆశిష్ సేవలను గుర్తించి జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన శ్రీధర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులకు ఆశిష్ కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టీసీలో ఉచిత ప్రయాణం

సుల్తానాబాద్: మండలంలోని కాట్నపల్లికి చెందిన తాళ్లపల్లి మనోజ్‌కుమార్ జన్మదినం సందర్భంగా ఆదివారం ఆర్టీసీ ప్రయాణికులకు ఉచితంగా ఏర్పాటు చేశారు. సుల్తానాబాద్ మండల కేంద్రం నుంచి కాల్వశ్రీరాంపూర్ వరకు ఉచితంగా నడిపించారు. ఆర్టీసీలో వెళ్లే ప్రయాణికులందరికీ టికెట్ల డబ్బులను ఆయన చెల్లించారు. అనంతరం ఆర్టీసీ బస్సు ముందు కేక్‌ను కత్తిరించి స్వీట్లు పంపిణీ చేశారు. సుల్తానాబాద్ సర్పంచ్ అంతటి అన్నయ్యగౌడ్, మాజీ ఎంపీపీ రామరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మోహన్‌రెడ్డి, మల్లయ్య, శ్రీనివాస్, రాజలింగం నాయకులు ఆగయ్యగౌడ్, అబ్బయ్యగౌడ్, బుర్ర శ్రీనివాస్, శ్రీపతి శ్రీనివాస్, శేఖర్ పాల్గొన్నారు.

భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు



జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. న్యూమూర్ దీవులు ఏ ప్రాంతంలో ఉన్నాయి?
   1) మన్నార్ సింధుశాఖ
   2) చిలకా సరస్సు
   3) గంగా–బ్రహ్మపుత్ర డెల్టా
   4) గోదావరి డెల్టా
2. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
   1) ఫిరం దీవులు – కథియవార్ తీరం
   2) నౌరా దీవులు – కచ్ తీరం
   3) ఆలియా బెట్ దీవులు – నర్మద, తపతి ముఖద్వారం
   4) ఎలిఫెంటా – కొచ్చిన్ తీరం
3. 'బాలాసోర్' దీవి ఏ ప్రాంతంలో ఉంది?
   1) చిలక సరస్సు 2) కొల్లేరు సరస్సు
   3) పులికాట్ సరస్సు
   4) మన్నార్ సింధుశాఖ
4. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
   i) వైఫిన్ a) మన్నార్ సింధుశాఖ
   ii) సాగర్ b) కథియవార్ తీరం
   iii) పాంబన్ c) కొచ్చిన్ తీరం
   iv) బైసాలా d) గంగాడెల్టా
   1) i-b, ii-c, iii-d, iv-a
   2) i-c, ii-d, iii-a, iv-b
   3) i-b, ii-d, iii-a, iv-c
   4) i-c, ii-a, iii-d, iv-b
5. 'అబ్దుల్ కలాం దీవి' ఏ రాష్ట్రంలో ఉంది?
   1) తమిళనాడు 2) కేరళ
   3) గుజరాత్ 4) ఒడిశా
6. 'కరంజ' దీవి ఏ రాష్ట్రంలో ఉంది?
   1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
   3) మహారాష్ట్ర 4) కర్ణాటక
7. కింది వాటిలో సరికానిది ఏది?
   1) వైడా, డయ్యు దీవులు కచ్ తీరంలో ఉన్నాయి
   2) సాల్‌సెట్టి దీవులు కథియవార్ తీరంలో ఉన్నాయి
   3) సాగర్ దీవులు పశ్చిమ బెంగాల్‌లో ఉన్నాయి
   4) క్రొకడైల్ దీవులు మన్నార్ సింధు శాఖలో ఉన్నాయి
8. 8° చానల్ ఏ దీవి ద్వారా వెళుతోంది?
   1) మినికాయ్ దీవి 2) సుహేలి దీవి
   3) న్యూమూర్ దీవి 4) పాంబన్ దీవి
9. కింది వాటిలో సరికానిది ఏది?
   1) 'డంకన్ పాసేజ్' అనేది దక్షిణ అండమాన్, లిటిల్ అండమాన్ దీవుల మధ్య ఉంది
   2) సుహేలి దీవికి, మినికాయ్ దీవులకు మధ్య 9° చానల్ ఉంది
   3) కోకో దీవికి, అండమాన్ దీవులకు మధ్య 'కోకో చానల్' ఉంది
   4) అమీన్ దీవులు గుజరాత్ రాష్ట్రంలో ఉన్నాయి
10. 'మాజులీ' దీవి ఏ నది మూలంగా ఏర్పడింది?
    1) గంగా 2) కృష్ణా
    3) సింధూ 4) బ్రహ్మపుత్ర
11. 'గల్ఫ్ ఆఫ్ మన్నార్' ఎక్కడ ఉంది?
    1) గుజరాత్‌కు పశ్చిమం వైపు
    2) తమిళనాడుకు తూర్పు వైపు
    3) పశ్చిమబెంగాల్‌కు ఉత్తరం వైపు
    4) ముంబైకి దక్షిణం వైపు
12. మినికాయ్, మాల్దీవులను వేరు చేసే జల మార్గం ఏది?
    1) 9° జలమార్గం 2) 8° జలమార్గం
    3) కోకస్ జలమార్గం
    4) సెయింట్ జార్జెస్ జలమార్గం
13. మినికాయ్ దీవి ఏ ప్రాంతంలో ఉంది?
    1) అండమాన్ 2) నికోబార్
    3) లక్షదీవులు 4) మన్నార్ సింధుశాఖ
14. కింది వాటిలో భారత్, శ్రీలంక మధ్య ఉన్న ద్వీపాలు ఏవి?
    1) ఎలిఫెంటా 2) నికోబార్
    3) రామేశ్వరం 4) సాల్సెట్టి
15. కింది వాటిలో సరైంది ఏది?
    1) లక్షదీవులు 'ప్రవాళ భిత్తిక'లతో ఏర్పడ్డాయి
    2) లక్షదీవుల మొత్తం విస్తీర్ణం 32 చ.కి.మీ.
    3) లక్షదీవుల్లో అతి పెద్ద దీవి 'కచ్చల్' దీవి
    4) లక్షదీవుల్లో జనాభా లేని దీవి – పిట్లీ
16. పాంబన్ దీవి ఏ రెండు దేశాల మధ్య ఉంది?
    1) భారత్, పాకిస్తాన్
    2) భారత్, శ్రీలంక 3) భారత్, బంగ్లాదేశ్
    4) భారత్, మయన్మార్
17. 'కపిలధార' జలపాతం ఏ నదిపై ఉంది?
    1) నర్మద 2) తపతి
    3) కృష్ణా 4) ఇంద్రావతి
18. దేశంలోని జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిలో సరికానిది?
    1) పైకారా జలపాతం – కావేరి నది
    2) కుంతాల జలపాతం – కడెం నది
    3) డుడుమా జలపాతం – వంశధార నది
    4) చిత్రకూట్ జలపాతం – ఇంద్రావతి నది
19. ధువన్‌ధార జలపాతం ఏ నదిపై ఉంది?
    1) మహానది 2) కావేరి
    3) కృష్ణా 4) నర్మద
20. జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
    జలపాతం నదులు
    i) జోగ్ a) సువర్ణరేఖ
    ii) యెన్నా b) కావేరి
    iii) శివసముద్రం c) కృష్ణా
    iv) హుంద్రు d) శరావతి
    1) i-d, ii-a, iii-b, iv-c
    2) i-d, ii-c, iii-b, iv-a
    3) i-d, ii-b, iii-a, iv-c
    4) i-b, ii-a, iii-d, iv-c
21. హుంద్రు జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) మధ్యప్రదేశ్ 2) బిహార్
    3) జార్ఖండ్ 4) కర్ణాటక
22. జలపాతాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి సరికానిది ఏది?
    1) ధువన్‌ధార – మధ్యప్రదేశ్
    2) శివసముద్రం – పశ్చిమ బెంగాల్
    3) జొరసొప్పా – కర్ణాటక
    4) చిత్రకూట్ – చత్తీస్‌గఢ్
23. 'తలకోన' జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
    3) కర్ణాటక 4) మహారాష్ట్ర
24. కపిలధార జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) పశ్చిమ బెంగాల్
    2) హిమాచల్‌ప్రదేశ్ 3) మధ్యప్రదేశ్
    4) కర్ణాటక
25. 'గహిర్మాత' బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
    1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
    3) మహారాష్ట్ర 4) కేరళ
26. కింది వాటిలో సరికానిది ఏది?
    1) మెరీనా బీచ్ – తమిళనాడు
    2) మైపాడు బీచ్ – ఆంధ్రప్రదేశ్
    3) కోవలం బీచ్ – మహారాష్ట్ర
    4) గంగాసాగర్ బీచ్ – పశ్చిమ బెంగాల్
27. దేశంలోని బీచ్‌లు, అవి ఉన్న రాష్ట్రాలను జతపరచండి.
    i) అర్జున a) కేరళ
    ii) చెరాయ్ b) గోవా
    iii) శంకరపూర్ c) గుజరాత్
    iv) గోపినాథ్ d) పశ్చిమ బెంగాల్
    1) i-c, ii-d, iii-b, iv-a
    2) i-d, ii-a, iii-b, iv-c
    3) i-c, ii-a, iii-d, iv-b
    4) i-b, ii-a, iii-d, iv-c
28. దిగా బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
    1) తమిళనాడు 2) గోవా
    3) పశ్చిమ బెంగాల్ 4) కర్ణాటక
29. 'జహు' బీచ్ ఏ రాష్ట్రానికి చెందింది?
    1) మహారాష్ట్ర 2) గుజరాత్
    3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
30. 'బారెన్' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
    1) అండమాన్ దీవులు
    2) నికోబార్ దీవులు
    3) లక్షదీవులు 4) మాల్దీవులు
31. 'రాస్' దీవి ఎక్కడ ఉంది?
    1) గంగా డెల్టా 2) లక్షదీవులు
    3) అండమాన్ దీవులు
    4) ముంబైకి దక్షిణంగా
32. 'వీలర్ ఐలాండ్' ఏ రాష్ట్రానికి చెందింది?
    1) తమిళనాడు 2) కేరళ
    3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
33. కింది వాటిలో ఏ దీవులను మొదటిసారిగా సూర్యకిరణాలు తాకుతాయి?
    1) సుహేళి దీవులు 2) మినికాయ్ దీవి
    3) కమోటా దీవి 4) కచ్చల్ దీవులు
34. మహారాష్ట్రలోని తీర ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
    1) కొంకణ్‌తీరం 2) కెనరాతీరం
    3) మలబార్ తీరం
    4) కోరమాండల్ తీరం
35. కింది వాటిలో సరికాని జత ఏది?
    1) కెనరాతీరం – కర్ణాటక
    2) మలబార్ తీరం – కేరళ
    3) ఉత్కల్‌తీరం – పశ్చిమ బెంగాల్
    4) సర్కార్‌తీరం – ఆంధ్రప్రదేశ్
36. 'వంగ తీరం' అని ఏ రాష్ట్ర తీర ప్రాంతాన్ని పిలుస్తారు?
    1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
    3) గోవా 4) తమిళనాడు
37. తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
    3) తమిళనాడు 4) పుదుచ్చేరి
38. కింది వాటిలో సరైన జత ఏది?
    1) కళింగ తీరం – ఒడిశా
    2) కోరమాండల్ తీరం – తమిళనాడు
    3) రాణా ఆఫ్ కచ్ తీరం – గుజరాత్
    4) పైవన్నీ సరైనవే
39. 'ఉత్కళ్' తీర మైదానం అని ఏ రాష్ట్ర తీరాన్ని పిలుస్తారు?
    1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
    3) ఆంధ్రప్రదేశ్ 4) తమిళనాడు
40. దేశంలో ఎన్ని రాష్ట్రాలు తీర ప్రాంతాన్ని కలిగి ఉన్నాయి?
    1) 8 2) 9 3) 10 4) 11
41. దేశంలో అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు
    3) మహారాష్ట్ర 4) గుజరాత్
42. దేశంలో అతి తక్కువ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) కర్ణాటక 2) కేరళ
    3) గోవా 4) పశ్చిమ బెంగాల్
43. మనదేశంలో 'లాగూన్'లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
    1) గుజరాత్ 2) మహారాష్ట్ర
    3) పశ్చిమ బెంగాల్ 4) కేరళ
44. 'ఆలివ్ రిడ్లే' తాబేళ్లకు ప్రసిద్ధి చెందిన చిలక సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
    1) ఒడిశా 2) తమిళనాడు
    3) కేరళ 4) గోవా
45. 'సరస్సుల నగరం' అని దేన్ని పిలుస్తారు?
    1) శ్రీనగర్ 2) ఉదయ్‌పూర్
    3) జైపూర్ 4) అజ్మీర్
46. భారతదేశంలో అతిపెద్ద మంచినీటి సరస్సు ఏది?
    1) సాంబర్ 2) దాల్
    3) లూనార్ 4) ఊలార్
47. భారత్‌లో అతి పొడవైన ఉప్పునీటి సరస్సు ఏది?
    1) సాంబార్ 2) చిలకా
    3) పులికాట్ 4) పుష్కర్
48. లక్షదీవుల్లో దక్షిణంగా ఉన్న దీవి?
    1) రాస్ 2) సుహేళి
    3) పిట్లీ 4) మినికాయ్
49. న్యూమూర్ దీవులు ఏ రెండు దేశాల మధ్య వివాదస్పదమైనవి?
    1) భారత్, మయన్మార్
    2) భారత్, మాల్దీవులు
    3) భారత్, బంగ్లాదేశ్
    4) భారత్, శ్రీలంక
50. భారతదేశ ప్రాదేశిక జలాల పరిధి ఎంత?
    1) 12 నాటికల్ మైళ్లు
    2) 120 నాటికల్ మైళ్లు
    3) 200 నాటికల్ మైళ్లు 4) 12 కి.మీ.
51. భారతదేశ దక్షిణాగ్ర ప్రాంతమైన 'పిగ్మోలియన్ పాయింట్' లేదా 'ఇందిరా పాయింట్' ఎక్కడ ఉంది?
    1) ఉత్తర అండమాన్ దీవులు
    2) లిటిల్ అండమాన్ దీవులు
    3) గ్రేట్ నికోబార్ దీవులు
    4) లక్షదీవులు
52. అండమాన్ నికోబార్ దీవుల రాజధాని 'పోర్టు బ్లెయిర్' ఏ ప్రాంతంలో ఉంది?
    1) ఉత్తర అండమాన్
    2) మధ్య అండమాన్
    3) దక్షిణ అండమాన్
    4) కార్ నికోబార్
53. భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి ఏది?
    1) గ్రేట్ నికోబార్ 2) కార్ నికోబార్
    3) దక్షిణ అండమాన్
    4) మధ్య అండమాన్
54. 'నార్కొండం' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
    1) మినికాయ్ దీవులు 2) లక్షదీవులు
    3) ఉత్తర అండమాన్ 4) గ్రేట్ నికోబార్

సమాధానాలు

1) 3	2) 4	3) 1	4) 2	5) 4
6) 3	7) 2	8) 1	9) 4	10) 4
11) 2	12) 2	13) 3	14) 3	15) 3
16) 2	17) 1	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 1	30) 1
31) 3	32) 3	33) 4	34) 1	35) 3
36) 2	37) 3	38) 4	39) 1	40) 2
41) 4	42) 3	43) 4	44) 1	45) 2
46) 4	47) 2	48) 4	49) 3	50) 1
51) 3	52) 3	53) 1	54) 3	

What price should the dealer..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No.1-5): Data related to the number of visitors in two museums (A&B) during 4 day's.

Days	Museum A		Museum B	
	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors
Monday	190	30%	480	40%
Tuesday	280	40%	188	50%
Wednesday	350	60%	200	60%
Thursday	400	35%	120	75%

1. In Museum A, on Wednesday 30% of male visitors and 70% of female visitors were from school X. What was the number of visitors (male + female) in Museum A from school X on Wednesday?
a) 161 b) 183 c) 181
d) 153 e) 157

2. The number of visitors (male + female) in Museum A and B increased by 50% and 15% respectively from Thursday to Saturday. If the total number of female visitors in Museum A and B together was equal on Thursday and Saturday, what was the total number of male visitors in Museum A and B together on Saturday?
a) 458 b) 438 c) 442
d) 448 e) 452

3. In Museum B, the ratio of female visitors on Tuesday to Friday was 2:3. If female visitors constituted 50% of the number of visitors (male+female) on Friday, what was the number of visitors (male + female) to Museum B on Friday?
a) 288 b) 296 c) 294
d) 282 e) 276

4. In Museum A, what is the difference between the total number of male visitors on Monday and Tuesday together and that on Wednesday and Thursday together?
a) 183
b) 177
c) 185
d) 187
e) 181

5. What is the average number of male visitors in Museum B on Monday, Wednesday and Thursday?
a) 134 b) 188 c) 185
d) 175 e) 184

Directions (Q.No. 6-10): In each of the following questions two equations I and II are given. You have to solve both the equations and Give answer.
a) If $x > y$ b) If $x \le y$
c) If $x < y$ d) If $x \ge y$
e) $x = y$ or relationship between x and y cannot be established

6. I. $14x^2 + 29x - 18 = 0$
II. $8y^2 - 25y - 28 = 0$

7. I. $6x^2 + 23x - 35 = 0$
II. $7y^2 - 9y - 46 = 0$

8. I. $x^2 = 6889$
$y = \sqrt{7142 - 253}$




9. I. $6x - 11y = 132$
II. $8x + 9y = 34$


10. I. $6x^2 - 21x + 18 = 0$
II. $7y^2 - 46y - 21 = 0$

Directions (Q.No. 11 - 15): Study the following pie-charts carefully to answer the questions.

The following pie-charts show the regional distribution of aid from DAC member.



Year 2011



Year 2016

11. If the total aid received by all the countries in 2011 and 2016 was Rs. 740 billion and Rs. 1150 billion respectively, then which group of region show the maximum difference between 2016 and 2011?
a) South and Central Asia
b) Unspecified c) Europe
d) South of Sahara
e) Latin America and Caribbean

12. The aids received by South and Central Asia in 2011 and by South of Sahara in 2016 are Rs. 192.4 billion and Rs. 552 billion respectively. What is the difference between the total aid received by them in 2016 and that in 2011? (in Rs. billion)
a) 780 b) 820
c) 815 d) 860
e) 845

13. If Europe gets Rs. 74 billion aid in 2011, then the amount of aid received by South and Central Asia and East Asia and Pacific together is how much percentage less than that by South of Sahara and Middle East and North Africa together in the same year?
a) 31.12% b) 39.82%
c) 24.28% d) 34.28%
e) 36.78%

14. If the ratio of aids received by Unspecified region in 2011 to that in 2016 is 22 : 23 and the Unspecified regions get Rs. 264.5 billion in 2016 then what is the ratio of the aids received by Latin America and Caribbean in 2011 to that in 2016?
a) 1687 : 4025 b) 1683 : 4031
c) 4031 : 1683 d) 4025 : 1686
e) None of these

15. If Middle East and North Africa get Rs. 148 billion in 2011, then the aids received by Unspecified regions is what percent more than that received by South of Sahara?
a) 33.33% b) 23.33%
c) 16.66% d) 24.68%
e) None of these

Directions (Q.No.16-20): What value should come in place of question mark (?) in the following questions?

16. $8.6 \times 4.5 \times 30.2 = ?$
a) 1168.74 b) 1248.24
c) 1186.74 d) 1824.14
e) None of these

17. $\frac{17}{9}$ of 1638 of $\frac{19}{7}$ of $\frac{27}{13} = ?$
a) 12442 b) 18462
c) 19628 d) 17442
e) None of these

18. $25897 - 2434 + 3246 - 2642 = 7456 + ?$
a) 26421 b) 15211
c) 16611 d) 14211
e) None of these

19. $23^{2.3} \times 23^{2.6} \times 23^{475.2} = 23^{345 + ?}$
a) 126.1 b) 135.1
c) 145.1 d) 129.1
e) None of these

20. $7\frac{2}{3} + 8\frac{7}{9} + 2\frac{8}{9} + 4\frac{7}{12} = ?$
a) $39\frac{5}{12}$ b) $26\frac{7}{12}$ c) $23\frac{11}{12}$
d) $40\frac{7}{12}$ e) None of these

Key & Solutions

1. Number of (male + female) visitors in Museum A from School X on Wednesday
$= 350 \times \frac{60}{100} \times \frac{30}{100} + 350 \times \frac{40}{100} \times \frac{70}{100}$
= 63 + 98 = 161 ***Ans: a***

2. Total number of visitors in Museum A on Saturday
$= 400 \times \frac{150}{100} = 600$
Total number of visitors in Museum B on Saturday
$= 120 \times \frac{115}{100} = 138$
Now, total number of female visitors in Museum A and B together on Thursday
$= \left(400 \times \frac{65}{100} + 120 \times \frac{25}{100}\right) = 290$
∴Total number of male visitors in Museum A and B together on Saturday = (600 + 138) – 290
= 738 – 290 = 448 ***Ans: d***

3. Number of female visitors on Friday in Museum B = 50% of
$188 \times \frac{3}{2} = \frac{1}{2} \times 188 \times \frac{3}{2} = 47 \times 3 = 141$
Number of (male + female) visitors in Museum B on Friday
∴50% ⟹ 141
∴100% ⟹141×2=282 ***Ans: d***

4. Required difference = (60% of 350 + 35% of 400) – (30% of 190 + 40% of 280) = (210 + 140) – (57 + 112) = 181 ***Ans: e***

5. Required average
$= \frac{40\% \text{ of } 480 + 60\% \text{ of } 200 + 75\% \text{ of } 120}{3}$
$= \frac{192 + 120 + 90}{3} = \frac{402}{3} = 134$
Ans: a

6. $14x^2 - 7x + 36x - 18 = 0$
$(2x-1)(7x + 18) = 0$
$x = \frac{1}{2}, \frac{-18}{7}$
$8y^2 + 32y - 7y - 28 = 0$
$(y + 4)(8y - 7) = 0$
$y = -4, \frac{7}{8}$
Hence relation cannot be established ***Ans: e***

7. $6x^2 + 30x - 7x - 35 = 0$
$(x + 5)(6x - 7) = 0$
$x = -5, \frac{7}{6}$
$7y^2 + 14y - 23y - 46 = 0$
$(y + 2)(7y - 23) = 0$
$y = -2, \frac{23}{7}$
Hence, relation cannot be established ***Ans: e***

8. I. $x^2 = 6889$
$\therefore x = \sqrt{6889} = \pm 83$
II. $y = \sqrt{7142 - 253} = \sqrt{6889} = 83$
Hence $x \le y$ ***Ans: b***

9. I. $6x - 11y = 132$ ——— (i)
II. $8x + 9y = 34$ ——— (ii)
Equation (i) × 4 – (ii) × 3 gives
$24x - 44y = 528$
$24x + 27y = 102$
$-71y = 426$ $\therefore y = -6$
Putting the value of y in equation (i), we get $x = 11$
Hence, $x > y$. ***Ans: a***

10. I. $2x^2 - 4x - 3x + 6 = 0$
$(x - 2)(2x - 3) = 0$
$x = 2, \frac{3}{2}$
$7y^2 - 49y + 3y - 21 = 0$
$(y - 7)(7y + 3) = 0$
$y = 7, \frac{-3}{7}$
Hence, relation can't be established ***Ans: e***

11.

Country	2016	2011	Difference
Latin America & caribbean	11.50× 14 = 161	7.4× 8 = 59.2	101.8
Middle East & North Africa	11.50 × 8 = 92	7.4×10 =74	18
Europe	11.50 × 10 = 115	7.4 × 4 =29.6	85.4
Unspecified	11.50 × 23 =264.5	7.4 × 30 =222	42.5
South of Sahara	11.50 × 24 = 276	7.4 × 25 =185	91
South and Central Asia	11.50 × 15 = 172.5	7.4 × 13 96.2	76.3

Hence the maximum difference is Rs. 101.8 billion ***Ans: e***

12. Required difference
$= \frac{552}{24} \times 100 - \frac{192.4}{13} \times 100 = \text{Rs. } 820$
Ans: b

13. Required % =
$= \frac{(25+10) - (13+10)}{(25+10)} \times 100$
$= \frac{35 - 23}{35} \times 100 = 34.28\%$
Ans: d

14. The aids received by Unspecified region in 2011 = Rs. 253 billion
Required Ratio
$= \frac{\frac{253}{30} \times 8}{\frac{264.5}{23} \times 14} \Rightarrow \frac{67.47}{161}$
$\Rightarrow \frac{1686.75}{4025} \Rightarrow \frac{1687}{4025}$ ***Ans: a***

15. $\text{Req.}\% = \frac{30 - 25}{25} \times 100 = 20\%$ ***Ans: e***

16. $8.6 \times 4.5 \times 30.2 = 1168.74$
Ans: a

17. $\frac{17}{9} \times 1638 \times \frac{19}{7} \times \frac{27}{13} = 17442$ ***Ans: d***

18. 25897 – 2434 + 3246 – 2642 = 7456 + ? Or, ? = 24067 – 7456 = 16611 ***Ans: c***

19. 345 + ? = 2.3 + 2.6 + 475.2
? = 135.1 ***Ans: b***

20. $? = (7 + 8 + 2 + 4)\left(\frac{2}{3} + \frac{7}{9} + \frac{8}{9} + \frac{7}{12}\right)$
$= 21 + \left(\frac{24 + 28 + 32 + 21}{36}\right) = 23\frac{11}{12}$
Ans: c

స్వచ్ఛత.. పరిశుభ్రత

సింగరేణిలో ఉద్యమంలా స్వచ్ఛ పక్వాడ కార్యక్రమం

గోదావరిఖని,యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): దేశ ప్రధాని నరేంద్రమోదీ స్వచ్ఛ భారత్‌లో ఇచ్చిన పిలుపుమేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలోని సింగరేణి సంస్థ కూడా పరిశుభ్రత పక్షోత్సవాలు నిర్వహిస్తోంది. ఆగస్టు 16వ తేదీ నుంచి 31వ తేదీ వరకు స్వచ్ఛ పక్వాడ కార్యక్రమం చేపట్టింది. సింగరేణి వ్యాప్తంగా ప్రతీ గని, ఓసీపీ, డిపార్ట్‌మెంట్‌లో పరిశుభ్రతను మెరుగుపరుస్తోంది.

రోజూ గంట పాటు..

సింగరేణిలో చేపట్టిన స్వచ్ఛ పక్వాడ కార్యక్రమంలో రోజూ ఉదయం గంటపాటు శుభ్రత, పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రతీ గని, డిపార్ట్‌మెంట్‌లో నిర్వహిస్తున్నారు. ఉదయం హాజరు పడిన తర్వాత అధికారులు, కార్మికులు, ఉద్యోగులందరు కలిసి గని, డిపార్ట్‌మెంట్, ఓసీపీల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగిస్తున్నారు. చెత్తను ఏరివేసి, అదే స్థలంలో మొక్కలను నాటుతున్నారు. మొక్కలను రెండేళ్ల వరకు సంరక్షించేలా అధికారులు, కార్మికులు బాధ్యత తీసుకుంటున్నారు.

అవగాహన కార్యక్రమాలు

స్వచ్ఛ పక్వాడ కార్యక్రమ ఉద్దేశాన్ని ప్రజలందరికీ తెలిపేందుకు వీలుగా సింగరేణి అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, సేవా సమితి సభ్యులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛ భారత్ ఎలా ఉండాలనే అంశంపై వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖన పోటీలను ఏర్పాటు చేసి శుభ్రత, పరిశుభ్రత గురించి వివరించారు.



ఆర్జీ-2 ఏరియాలో గనులపై పిచ్చి మొక్కలను తొలగిస్తున్న కార్మికులు



ఆర్జీ-1 ఏరియాలోని మేడిపల్లి ఓసీపీలో చెత్త తొలగిస్తున్న దృశ్యం

"గాంధీజీ కలలు కన్న భారత దేశం కోసం అందరూ శ్రమించాలి. అది స్వచ్ఛత, పరిశుభ్రతతోనే సాధ్యమవుతుంది. ప్రతీ మనిషి సంవత్సరానికి వంద రోజులు, వారానికి రెండు గంటలు స్వచ్ఛ భారత్ కోసం కేటాయించాలి. పచ్చదనం, పరిశుభ్రతకు తోడ్పాటు నందిస్తూ వచ్చే అక్టోబర్ 2 గాంధీజీ 150వ జయంతి నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలి"

– ప్రధాని నరేంద్రమోదీ

కార్మిక వాడల్లోనూ..

స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని కార్మిక వాడల్లో కూడా నిర్వహించాలని కార్మిక కుటుంబాలకు అవగాహన కల్పిస్తున్నారు. క్వార్టర్ల పరిసరాల్లో చెత్త ఉండడం వల్ల కలిగే నష్టాలను వివరించి అప్పటికప్పుడు వారి సహకారంతో చెత్తను తొలగించి శుభ్రం చేస్తున్నారు. క్వార్టర్ల ఏరియాలో చెత్తను కింద పడేయకుండా కుండీలను ఏర్పాటు చేశారు. కార్మిక వాడల్లో కూడా కార్మిక కుటుంబాలతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

పరిసరాల పరిశుభ్రత కోసమే..



కాలనీలలోని రహదారులను కంపెనీ పక్షాన శుభ్రం చేస్తుండగా...ఇంటి పరిసరాలను, గనిలో వారు పనిచేసే చోట పరిసరాలను ఎవరికి వారు శుభ్రం చేసుకునేందుకు కార్మికులకు అవగాహన కల్పిస్తున్నాం. మొక్కల పెంచడం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ వాటిని విరివిగా నాటేలా చర్యలు తీసుకుంటున్నాం.

– వి.విజయ్‌పాల్‌రెడ్డి, ఆర్జీ–1 జీఎం

ప్రాధాన్యమిస్తున్నాం



స్వచ్ఛ పక్వాడకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నాం. కార్మిక వాడలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమవుతుంది. సంస్థ సీఎండీ ఆదేశాల మేరకు డివిజన్‌లోని అన్నిగనులు, కార్మిక వాడల్లో పరిశుభ్రతా పక్షోత్సవాలను చేపట్టాం. ఈ నెల 22,23వ తేదీల్లో రెండు రోజుల పాటు ఆర్జీ–2 ఏరియాలో నిర్వహించారు.

– జీఎం విజయబాబు, ఆర్జీ–2 ఏరియా

టీబీజీకేఎస్ ఎన్నికల ప్రణాళిక సిద్ధం

కోల్‌బెల్ట్ ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలకు బాధ్యతలు అప్పగింత

కొత్తగూడెం/కోల్‌బెల్ట్(భూపాలపల్లి): అక్టోబర్ 5న సింగరేణిలో జరుగనున్న గుర్తింపు సంఘం ఎన్నికలకు ప్రణాళికలను తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) సిద్ధం చేసింది. ఆదివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో యూనియన్ అగ్ర నాయకులతో పాటు వివిధ ఏరియాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం నిర్వహించారు. ఈమేరకు ఆయా ఏరియాల ఎమ్మెల్యేలు, ఎంపీలకు ఏరియాల వారీగా ఎన్నికల బాధ్యతలను అప్పగించారు. ఇల్లెందు, మణుగూరు ఏరియాలను ఎంపీ సీతారామ్‌నాయక్‌కు, కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్‌లను ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి, శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాలను బాల్కసుమన్‌కు, ఆర్జీ–1, ఆర్జీ–2, ఆర్జీ–3 ఏరియాలను ఎంపీ వివేక్‌కు అప్పగించారు. భూపాలపల్లి పసునూటి దయాకర్‌కు, గొల్లేటి ఏరియాకు ఆయా ఏరియా ప్రతినిధులకు అప్పగించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు జలగం వెంకటరావు, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, పుట్ట మధు, నల్లాల ఓదేలు, దుర్గం చిన్నయ్య, కోవ లక్ష్మి, దివాకర్‌రావు, పురాణం సతీష్, భానుప్రసాద్, నారద లక్ష్మణ్‌రావు, పాతూరి సుధాకర్‌రెడ్డి, టీబీజీకేఎస్ నాయకులు ఆకునూరి కనరాజు, కెంగెర్ల మల్లయ్య, వెంకట్రావ్, మిరియాల రాజిరెడ్డి, సారంగపాణి, కార్యకర్తలు నాయకలు పాల్గొన్నారు.

జీకే ఓసీని సందర్శించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ

పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి రక్షణ, పర్యావరణ చర్యలను వివరించిన డైరెక్టర్లు



పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను తిలకిస్తున్న స్టాండింగ్ కమిటీ సభ్యులు, సింగరేణి అధికారులు



ఫొటో స్టాల్‌ను పరిశీలిస్తున్న స్టాండింగ్ కమిటీ సభ్యులు

సింగరేణి (కొత్తగూడెం): ఏరియాలోని గౌతంఖని ఓపెన్ కాస్టు గనిని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ (సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్రీ)కి చెందిన చైర్‌పర్సన్ రేణుకాచౌదరి, 13 మంది సభ్యులు ఆదివారం సందర్శించారు. జీకే ఓసీని సందర్శించేందుకు వచ్చిన చైర్‌పర్సన్ రేణుకాచౌదరి, కమిటీ సభ్యులను సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్, ఇతర డైరెక్టర్లు సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఓసీ వ్యూ పాయింట్ నుంచి ఓసీలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి, వెలికితీత, రవాణా తదితర విషయాలను సింగరేణి చైర్మన్, ఇతర డైరెక్టర్లు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి వివరించారు. అనంతరం సింగరేణి వ్యాప్తంగా ఏర్పాటు చేసిన రక్షణ, ఎన్విరాల్‌మెంట్, హరిత హారానికి సంబంధించిన ఫొటోప్ర్యాచర్స్‌ను చైర్మన్, డైరెక్టర్లు వివరించారు. వ్యూపాయింట్ ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ సేఫ్టీ పరికరాలు, ప్లాంటేషన్, ఓబీ మిషనరీ, రెస్క్యూ మెటీరియల్‌ను బృందానికి పరిచయం చేసి, ఏవిధంగా ఉపయోగపడతాయో వివరించారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఓసీలలో యాజమాన్యం చేపడుతున్న పర్యావరణ చర్యలు, ఓబీలపై ఏర్పాటు చేసిన ప్లాంటేషన్ల వివరాలను, ఇటీవల కాలంలో సింగరేణి వ్యాప్తంగా నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కల వివరాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డైరెక్టర్లు కమిటీకి వివరించారు. అనంతరం ఓబీపై ఉన్న డంప్‌యార్డ్ వద్దగల ప్లాంటేషన్‌ను కమిటీ బృందం పర్యవేక్షించింది. వెంకటేష్‌ఖని భూగర్భగనిలోకి దిగి గనిని సందర్శించి, గనిలో గల యంత్రాల వివరాలను, కార్మికుల సంక్షేమ పథకాలు, రక్షణ చర్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు జె.పవిత్రన్‌కుమార్, జి.భాస్కర్‌రావు, చంద్రశేఖర్, శంకర్, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, ఆర్డీఓ ఎం.వి.రవీంద్రనాథ్, చుంచుపల్లి తహసీల్దార్ స్వామి, డీఎస్పీ సురేందర్‌రావు, సీఐలు శ్రీనివాస్, సక్రు, సింగరేణిలోని అన్ని విభాగాల జీఎంలు, అధికారులు, హెచ్‌ఓడీలు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులకు..

హైపవర్ వేతనాలు అమలు చేయాలి

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి జె.సీతారామయ్య

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): కోలిండియాలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను ఒక్కతాటిపై తీసుకొచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి జె.సీతారామయ్య వెల్లడించారు. ఆదివారం స్థానిక ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కోలిండియా స్థాయిలో లక్షమంది కాంట్రాక్టు కార్మికులు అన్ని విభాగాల్లో పనిచేస్తున్నారన్నారు. వీరందరికి నేషనల్ వేజ్ బోర్డు అగ్రిమెంట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

కాంట్రాక్టు కార్మికులకు వెంటనే హైపవర్ వేతనాలను అమలు చేయాలన్నారు. 2013 జనవరిలో హైకోర్టు ఇచ్చిన తీర్పుప్రకారం యాజమాన్యం ముందుకు సాగాలన్నారు. సమానపనికి సమాన వేతనం కాంట్రాక్టు కార్మికులకు చెల్లించాలని కోరారు. దీని కోసం దేశ వ్యాప్తంగా ఉన్న బొగ్గు గనుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను ఒక్కతాటిపైకి తీసుకొచ్చేందుకు గత నెల 30న కోల్‌కతా రాష్ట్రంలోని అస్సోసోల్‌లో సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు ఎ.వెంకన్న, నరేష్, తోకల రమేష్, దుర్గయ్య, రాజనర్సు, శంకర్, నిర్మల, వాసుదేవరెడ్డి, సమ్మయ్య, సుధాకర్, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వారసత్వ ఉద్యోగాల సాధనలో విఫలం

హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): సింగరేణి యాజమాన్యంతో పోరాడే సత్తా ఉన్న హెచ్‌ఎంఎస్ యూనియన్‌ను గెలిపించాలని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ కోరారు. ఆదివారం ఆర్జీ–2 ఏరియా ఓసీపీ–3 కృషి భవన్‌లో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో కార్మికుల నుద్దేశించి ప్రసంగించారు. గుర్తింపు యూనియన్ వైఫల్యం మూలంగా కార్మికుల అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ముఖ్యంగా వారసత్వ ఉద్యోగాల విషయంలో గుర్తింపు యూనియన్ కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. ప్రశ్నించే నాయకులు లేకపోవడంతో కనీసం స్ట్రక్చర్ సమావేశాలు కూడా నిర్వహించుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.

హెచ్‌ఎంఎస్ యూనియన్ పుట్టింది ఓసీపీ–3 నుంచి అన్నారు. ఈసారి ఎన్నికల సమర శంకారావం ఇక్కడి నుంచే ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ప్రాతినిధ్య సంఘంగా అన్నీ పారదర్శకంగా పనులు చేయించామన్నారు. కార్మికుల బరోసా ఉంటే మరిన్ని విజయాలు సాధిస్తామని పేర్కొన్నారు. గేట్ మీటింగ్‌లో నాయకులు దశరథంగౌడ్, వీరస్వామి, ప్రతాప్‌రావు, మామిడి తిరుపతి, సోమయాజులు, రామయ్య, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పసిబిడ్డల వైద్యానికి గ్రహణం..!



రూ.50లక్షలతో నిర్మించిన అధునాతన ఎస్‌ఎన్‌సీయూ కేంద్రం


అధునాతన వైద్య పరికరాలు


ఎస్‌ఎన్‌సీయూ విభాగంలో సెంట్రల్ ఆక్సిజన్

- పీడియాట్రిస్టులు లేని ఎస్‌ఎన్‌సీయూ కేంద్రం
- ఎంబీబీఎస్ వైద్యులతో నెట్టుకొస్తున్న వైనం
- ఎమర్జెన్సీ సేవలకు దూరం
- 'ఖని'లో గాడి తప్పిన లక్ష్యం

కోల్‌సిటీ(రామగుండం): గోదావరిఖని ప్రభుత్వ 100 పడకల ప్రాంతీయ ఆస్పత్రి జిల్లాలోనే అతి పెద్దది. ఇది పేద ప్రజలకు ధర్మాస్పత్రి. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్లాది నిధులను ఆస్పత్రి అభివృద్ధికి వెచ్చిస్తోంది. కానీ వైద్యుల మధ్య ఏర్పడిన సమన్వయ లోపంతో లక్ష్యం గాడి తప్పింది. ఫలితంగా ఆస్పత్రిలో పసిబిడ్డల వైద్యానికి కష్టం వచ్చింది. అత్యవసర సేవలకు ప్రైవేట్ పిల్లల ఆస్పత్రులకు రెఫర్ చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. సిబ్బందే స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆస్పత్రుల పేర్లు చెప్పి మరీ పంపిస్తున్నారని తెలిసింది.

ఎంబీబీఎస్ వైద్యులే దిక్కు

నవజాత శిశువుల మరణాలను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం రూ.50లక్షలతో అధునాతన స్పెషల్ కేర్ నియోనటల్ యూనిట్(ఎస్‌ఎన్‌సీయూ) కేంద్రాన్ని నిర్మించింది. కార్పొరేట్ తరహాలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో నలుగురు వైద్యులు నవజాతి శిశువుల (అప్పుడే పుట్టిన బిడ్డలు)కు వైద్యం అందించాల్సి ఉండగా, ఒక్క డాక్టర్ కూడా లేరు. ఫలితంగా ఆస్పత్రిలో పుట్టిన పసిబిడ్డల వైద్యానికి కష్టాలు వచ్చిపడ్డాయి. పిల్లల వైద్య నిపుణులు లేక ప్రస్తుతం ఎంబీబీఎస్ వైద్యులతో నెట్టుకొస్తున్నారు. ప్రత్యేకంగా నలుగురు పీడియాట్రిస్టులను నియమించారు. వారు వెళ్లిపోవడంతో ముగ్గురు ఎంబీబీఎస్ వైద్యులు సేవలందిస్తున్నారు. వీరిలో ఇద్దరు ఎంబీబీఎస్ వైద్యులకు నిలోఫర్ ఆస్పత్రిలో 21 రోజులపాటు ప్రత్యేక శిక్షణ ఇప్పించారు.

రూ.50లక్షలతో కార్పొరేట్ హంగులు

గోదావరిఖని ప్రభుత్వాస్పత్రిలో 20 పడకల ప్రత్యేక అధునాతన ఎస్‌ఎన్‌సీయూ కేంద్రాన్ని కేంద్ర ప్రభుత్వ జాతీయ ఆరోగ్య మిషన్(ఎన్‌ఆర్‌హెచ్‌ఎం) సుమారు రూ.50లక్షల వ్యయంతో ఏడాదిన్నర క్రితం నిర్మించింది. కార్పొరేట్ ఆస్పత్రులను తలపించేవిధంగా అందంగా తీర్చిదిద్దారు. అధునాతన ఇంక్యూబెటర్లు, ఫొటోథెరపీ పరికరాలు, ఎయిర్ కండీషనర్లు, సెంట్రల్ ఆక్సిజన్ సౌకర్యం, అందుబాటులో 20 ఆక్సిజన్ సిలిండర్లు తదితర పరికరాలను ఏర్పాటు చేశారు. వైద్యులు ఓపీ చూసేందుకు ప్రత్యేక గది, వారికి రెస్ట్‌రూం, బాలింతలకు ప్రత్యేక వార్డు, మెడికల్, ల్యాబ్‌కు కూడా ప్రత్యేక గదులను కేటాయించారు.

27 మంది సిబ్బంది

ఎస్‌ఎన్‌సీయూలో విధులు నిర్వహించడానికి మొత్తం 27 మంది వైద్య సిబ్బందిని ఎన్‌ఆర్‌హెచ్‌ఎం ఇంటర్వ్యూలు నిర్వహించి తీసుకుంది. ఇందులో నలుగురు ప్రత్యేక పిల్లల వైద్య నిపుణులు, 14 మంది స్టాఫ్‌నర్స్‌లు, నలుగురు సెక్యూరిటీ గార్డులు, ముగ్గురు ఆయాలు, ఒక ల్యాబ్ టెక్నీషియన్‌తోపాటు డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులున్నాయి. అయితే డ్యూటీలో చేరిన నలుగురు వైద్యులు వరుసగా రాజీనామాలు చేసి వెళ్లిపోయారు.

ఎమర్జెన్సీ సేవలకు దూరం

ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఆస్పత్రికి వస్తున్న గర్భిణులకు ఆపరేషన్లు చేసి చేతులు దులుపుకుంటున్న అధికారులు.. పుట్టిన నవజాత శిశువులకు అత్యవసరం వైద్య సేవలు అందించడంపై మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఎస్‌ఎన్‌సీయూ కేంద్రంలో పిల్లల వైద్య నిపుణులు లేక.. గత్యంతరం లేక ప్రైవేట్‌కు ఆస్పత్రులకు పరుగులు తీయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

పీడియాట్రిస్టుల నియామకంపై దృష్టి

ఎస్‌ఎన్‌సీయూ విభాగంలో పీడియాట్రిస్టుల నియామకంపై ప్రత్యేక దృష్టి పెట్టాం. పిల్లల వైద్య నిపుణులు అందుబాటులో ఉంటే వారిని విధుల్లోకి తీసుకోవాలని, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి ఆదేశించారు. పీడియాట్రిస్టుల కోసం చూస్తున్నాం. ప్రస్తుతం నిలోఫర్ ఆస్పత్రిలో ఇద్దరు ఎంబీబీఎస్ చేసిన వైద్యులకు శిక్షణ ఇప్పించాం. మరో ఎంబీబీఎస్ వైద్యురాలికి శిక్షణ ఇప్పిస్తాం. వీరు ప్రస్తుతం ఎస్‌ఎన్‌సీయూలో శిశువులకు సేవలందిస్తున్నారు. అన్ని రకాల మందులు, ఎమర్జెన్సీ సేవలకు ఆక్సిజన్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయి. అత్యవసరమైతే ప్రైవేట్ ఆస్పత్రి నుంచి పిల్లల వైద్య నిపుణులను పిలిపిస్తున్నాం.

– డాక్టర్ సూర్యశ్రీరావు, సూపరింటెండెంట్

మల్లన్న సన్నిధిలో భక్తుల రద్దీ

ఓదెల: జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఓదెల మల్లికార్జునస్వామి ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల, మంచిర్యాల, సిరిసిల్ల జిల్లాలతోపాటు మహారాష్ట్ర నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారు. స్వామికి వారికి ప్రత్యేక పూజలు చేయడంతోపాటు ఒగ్గు పూజారులచే పట్నాలు వేయించి మొక్కులు తీర్చుకున్నారు. పొత్కపల్లి ఎస్సై ఓంకార్ యాదవ్ మల్లన్నను దర్శించుకుని పూజలు చేశారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

యైటింక్లయిన్‌కాలనీ: నిరంతర యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చని ఆర్జీ–2 జీఎం విజయబాబు అన్నారు. స్థానిక ఎన్‌సీ క్వార్టర్లలో యోగా షెడ్డును ప్రారంభించారు. రూ.2లక్షలతో నిర్మించిన ఈ షెడ్డును జీఎం ప్రత్యేక పూజలు చేసి ప్రారంభోత్సవం చేశారు. గోదావరిఖని టూటౌన్ సీఐ దేవారెడ్డి, ఎస్‌ఓటూజీఎం రవీందర్, డీజీఎం సివిల్ రామక్రిష్ణ, అధికారుల సంఘం అధ్యక్షుడు రమేశ్, డీజీఎం పర్సనల్ ఎన్‌వీరావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటం

- పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరెడ్డి


మాట్లాడుతున్న చెన్నకేశవరెడ్డి

పెద్దపల్లిటౌన్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పీఆర్టీయూ నిరంతరం పోరాటాలను సాగిస్తుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం చెన్నకేశవరెడ్డి అన్నారు. పెద్దపల్లిలోని ట్రినిటి డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన జిల్లా సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీపీఎస్ రద్దు కోసం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేసి ఉపాధ్యాయుల సమస్యను జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఘనత పీఆర్టీయూకే దక్కిందన్నారు. వచ్చేనెల 1న సీపీఎస్ రద్దు డిమాండ్ చేస్తూ భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలపాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర నాయకుడు నరహరి లక్ష్మారెడ్డి ప్రభుత్వం ఉపాధ్యాయులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అవగాహన కల్పించారు. నాయకులు పి.సత్యనారాయణరెడ్డి, ఎం.నారాయణ, కె.శ్రీనివాస్, ఎం.తిరుపతిరెడ్డి, ఎం.రాంరెడ్డి, ఎంవీఆర్ రాజు, జగన్మోహన్ గుప్తా, ప్రభాకర్‌రావు, శ్రీకాంత్‌రావు, నాగేశ్వర్‌రావు, టి.రామస్వామి, బి.రవినందన్‌రావు, రాజన్న, రాజమల్లు, వి.నర్సయ్య, ఆంజనేయశర్మ, సదాశివ, సురేశ్ పాల్గొన్నారు.

పాపం.. లావణ్య

- పదేళ్లుగా మంచానికే పరిమితం
- వేధిస్తున్న నరాల వ్యాధి
- చదవాలని ఉన్నా.. కదలలేని పరిస్థితి
- రూ.2.50లక్షల సాయమందితేనే వైద్యం

చదుకోవాల్సిన కూతురు ఇంట్లో మంచానికే పరిమితం కావడంతో ఆ తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతంగా ఉంది. కండరాల ఎదుగుదల లేక నిత్యం ఆమె పడుతున్న అవస్థ అంతాఇంతా కాదు. చికిత్స చేయిద్దామంటే ఆర్థిక స్తోమత లేదు. మానవత్వం ఉన్న దాతలు స్పందించి ఆర్థిక సాయం అందజేయాలని వారు కోరుతున్నారు.


మంచానికే పరిమితమైన లావణ్య, పక్కన తల్లిదండ్రులు


లావణ్య

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన కల్వకోట లావణ్య పదేళ్లుగా మంచానికే పరిమితమైంది. కండరాల ఎదుగుదల లోపించడంతో నరకయాతన పడుతోంది. నిరుపేద దంపతులు కల్వకోట ప్రభాకర్, జగదీశ్వరి కుమార్తె లావణ్య 15 ఏళ్ల క్రితమే ఈ వ్యాధి బారిన పడింది. ఆ సమయంలో వైద్యులు సరిగా గుర్తించకపోవడంతో వ్యాధి తీవ్రరూపం దాల్చింది. చదువులో ముందుండే లావణ్య ఇంటర్ చదివేందుకు కాలేజీకి వెళ్లలేక ఇబ్బందులు పడింది. కాలేజీలో నిలబడలేని స్థితిలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు రాసిన తర్వాత చదువు ఆగింది. చికిత్స కోసం కరీంనగర్, వరంగల్, హైదరాబాద్ పలు ఆసుపత్రుల చుట్టూ తిరిగినా ఫలితం దక్కలేదని తండ్రి ఆవేదన వ్యక్తం చేశాడు. కుడి వైపు కాలి కండరాలు ఎదగడం లేదని, నయం చేయాలంటే హిప్‌ను మార్చాల్సి ఉంటుందని హైదరాబాద్ వైద్యులు తెలిపారని పేర్కొన్నాడు. ఇందుకు రూ.2.50లక్షలు ఖర్చవుతాయని అంచనా వేశారని తెలిపాడు. పెద్దపల్లి పట్టణంలో సైకిల్ రిపేరింగ్ చేస్తూ జీవనం సాగించే తనకు అంత మొత్తం ఖర్చు చేసే స్తోమత లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. రంగాపూర్ మాజీ ఎంపీటీసీ రమేశ్ సమస్యను తెలుసుకుని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారన్నారు. సీఎం సహాయ నిధి నుంచి రూ.లక్షన్నర మాత్రమే మంజూరు చేసినట్టు పత్రాన్ని ఇచ్చారని చెప్పాడు. ఆ మొత్తం సరిపోదని, తన కూతురు వ్యాధిని నయం చేయించేందుకు అవసరమైన మొత్తాన్ని సమకూర్చాలని ప్రభాకర్, జగదీశ్వరి దంపతులు వేడుకుంటున్నారు. ఎంతో చలాకీగా తిరగాల్సిన తన కూతురు మంచానికే పరిమితమైందని, లావణ్యను ఆ స్థితిలో చూడలేకపోతున్నామని కన్నీటిపర్యంతమయ్యారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి అవసరమైన మొత్తాన్ని సమకూర్చేలా సహకరించాలని వేడుకుంటున్నారు.



పాలకుర్తి: జయ్యారం ఉన్నత పాఠశాలలో రెండు గదులు శిథిలావస్థకు చేరుకున్నాయి. సక్సెస్ స్కూల్ అయిన ఈ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకనుగుణంగా గదుల్లేవు. 6వతరగతి తెలుగు మీడియం విద్యార్థులు పాత గదుల్లోనే కూర్చుంటున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010201669

నిరుపయోగంగా బస్ షెల్టర్లు

- పట్టించుకోని అధికారులు

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన బస్ షెల్టర్లు ప్రస్తుతం నిరుపయోగంగా మారాయి. స్థానికంగా మంచిర్యాల, మంథని రహదార్లపై నిర్మించిన 8 బస్ షెల్టర్లను ప్రయాణికులు వినియోగించుకోవడం లేదు. బస్సులను ఆపే స్థలాల వద్ద షెల్టర్లు లేక అవి నిరుపయోగంగా మారాయి. స్థానిక ప్రధాన చౌరస్తా వద్ద గతంలో నిర్మించిన బస్ షెల్టర్‌ను ప్రస్తుతం కూల్చేశారు. దాని స్థానంలో మరొకటి నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఫైవింక్లయిన్ వద్ద నిర్మించిన బస్ షెల్టర్ బైక్ పార్కింగ్, జంతువులకు నిలయంగా మారింది. జీఎం కాలనీ, మంచిర్యాల రహదారి, గంగానగర్‌లోని బస్ షెల్టర్లు నిరుపయోగంగా మారాయి.

షెల్టర్ ముందు ఆపక పోవడంతోనే..

బస్ షెల్టర్ల ముందు బస్సులను ఆపకపోవడంతోనే అవి నిరుపయోగంగా మారుతున్నాయని స్థానికులంటున్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని బస్ డ్రైవర్లకు ఆదేశాలను జారీ చేస్తే తప్పకుండా సెలటర్లు వినియోగంలోకి వస్తాయని అంటున్నారు. ఎండ, వానలో ఉండే ఇబ్బందులు తప్పుతాయని పేర్కొంటున్నారు.



జయశంకర్ ప్రయాణ ప్రాంగణం



ప్రధాన చౌరస్తా వద్ద ఎండలో ప్రయాణికులు

ఆదేశాలు జారీ చేయాలి



స్థానికంగా ఉన్న బస్ షెల్టర్ల వద్ద మాత్రమే బస్సులను నిలపాలని డ్రైవర్లకు డిపో అధికారులు ఆదేశాలు జారీ చేయాలి. అప్పుడు తప్పకుండా షెల్టర్లు వాడుకలోకి వస్తాయి. ప్రయాణికులకు ఇబ్బంది తప్పుతుంది.

- శంకర్

న్యూస్ బాక్స్

చెక్కులు పంపిణీ

గోదావరిఖని: వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఏడుగురు లబ్ధిదారులకు ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ అందజేశారు. స్థానిక గౌతమినగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కండె రాయమల్లమ్మకు రూ.14వేలు, సీహెచ్ శంకరయ్యకు రూ.18వేలు, ఒ.వెంకటస్వామికి రూ.16వేలు, సీహెచ్ సదానందంకు రూ.14వేలు, ఎం.నారాయణకు రూ.28వేలు, పి.మారుతికి రూ.32వేలు, ఎండీ అఫ్జల్‌కు రూ.30వేల చెక్కులను అందించారు. ఎంపీపీ రాజేశం, టీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సత్యప్రసాద్, డెప్యూటీ ఫ్లోర్ లీడర్ తిరుపతి, తిరుపతిగౌడ్, మొగిళి, భిక్షపతి, సీహెచ్ రాజ్‌కుమార్, అజీం, మేకల సదానందం పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తేయాలి

యైటింక్లయిన్‌కాలనీ: రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసిన మాజీ మంత్రి శ్రీధర్‌బాబుపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తేయాలని ఎన్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షుడు పరకాల ప్రశాంత్ డిమాండ్ చేశారు. యైటింక్లయిన్‌కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం వినతిపత్రం అందజేశారు. శ్రీధర్‌బాబుతోపాటు 300మంది రైతులపై కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. నాయకులు అనిల్, శ్రీకాంత్, రాజు, శ్రీనునాయక్, రమేశ్, కిషోర్, ప్రసాద్, రాము, కోలేటి సంతోష్, నిరంజన్ పాల్గొన్నారు.

నేత్రదానానికి ముందుకు రావాలి

కోల్‌సిటీ: ప్రతిఒక్కరూ నేత్ర, అవయవ, దేహదానం చేయడానికి ముందుకు రావాలని జీపీపీపీపీజీ ప్రధాన కార్యదర్శి ఎల్.రాజయ్య కోరారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం లక్ష్మీనగర్ గణేశ్ మిత్ర మండలి మండపం ఆవరణలో గోదావరిఖని లయన్స్ క్లబ్ ఆఫ్ లెజెండ్స్, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రావణ్‌కుమార్ నేత్ర, అవయవ, శరీరదానాల ఆవశ్యకత వివరించారు. పల్లె శ్రీనివాస్‌కుమార్ నేత్రదానం చేయడానికి ముందుకొచ్చారు. సత్యనారాయణ, లక్ష్మణ్‌గౌడ్, శ్రీనివాస్, రామస్వామి, ఎన్.సారయ్య, కేశవ్, శ్రీనివాసరావు, సతీష్, సుదర్శన్, గోపాల్, తిరుపతి, ఎ.రాజమౌళి, జమీల్, సతీష్, శివ పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

గోదావరిఖని: బతుకమ్మ పండుగకు చీరెలు పంపిణీ చేయనున్న ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తూ ఆదివారం గోదావరిఖనిలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సంధ్యారాణి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమం చాలా గొప్పదని, రాష్ట్రంలోని పేద మహిళలకు ప్రభుత్వం బతుకమ్మ కానుకను ఇవ్వబోతోందని తెలిపారు. సెప్టెంబర్ 18, 19, 20ల్లో రేషన్ షాపుల ద్వారా వీటిని పంపిణీ చేస్తున్నారని, రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన పేద మహిళలందరికి ఇవ్వనున్నారన్నారు. లక్ష్మీ, సుగుణ, అన్నపూర్ణ, శైలజ, వసంత, సునీత, రాజేశ్వరి, నాయకులు కందుల పోచం, దాసరి శ్రీనివాస్, పులిపాక సురేష్, రవీందర్, సంటి సదానందం, కల్వల ఉదయ్, శనిగరపు నాగరాజు, అనిల్, ప్రసాద్, నర్సయ్య, మహేష్, శ్రీధర్ పాల్గొన్నారు.



క్షీరాభిషేకం చేస్తున్న జెడ్పీటీసీ సంధ్యారాణి

లోకల్ వాయిస్

బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి



పాలకుర్తి మండలం కన్నాల గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై బోడగుట్టపల్లి గ్రామ శివారులో గల రైల్వే గేటు కారణంగా స్థానికులతోపాటు రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు అవస్థలు పడుతున్నారు. సమీప గ్రామాల నుంచి గోదావరిఖనికి వెళ్లే రహదారి కావడంతో నిత్యం వాహనదారులు గంటల తరబడి రైల్వే గేటు వద్ద నిరీక్షించాల్సి వస్తోంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి.

- బదావత్ రాజునాయక్, కన్నాల తండా
- పాలకుర్తి

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాజునాయక్

Zone Guide

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం వెంకట్రావ్‌పల్లి పంచాయతీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బుక్యా రాజునాయక్‌ను నియమించినట్లు మండల అధ్యక్షుడు కె.మనోహర్‌రావు తెలిపారు. స్థానిక ప్రెస్‌భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

వెండితెర



వీఐపీ 2
శ్రీనివాస(ఫోన్–241688)
11:30, 2:30, 6:30, 9:30.

అర్జున్‌రెడ్డి
రాజేశ్(ఫోన్–244807)
11:00, 2:00, 6:00, 9:15.

ఫిదా
న్యూఅశోక(ఫోన్– 244885)
11:30, 2:30, 6:00, 9:00.

జయ జానకి నాయక
ఊర్వశి(ఫోన్–244885)
11:30, 2:30, 6:00, 9:00.

అన్నదానం



జీఎం కాలనీలో అన్నదానం

గోదావరిఖనిటౌన్: రామగుండం కార్పొరేషన్ పరిధి జీఎం కాలనీలోని వినాయక మండపంలో పూజలు చేశారు. భక్తులు హాజరై కుంకుమ పూజ నిర్వహించారు. లక్ష్మినగర్‌లోని వినాయకుని వద్ద అభిషేక కార్యక్రమాలు చేశారు. మార్కండేయకాలనీలోని ఎలక్ట్రానిక్ సెంటర్ వినాయకుని వద్ద పూజలు చేశారు. అన్నదానం చేశారు.

పుట్టినరోజు



కేక్ కట్ చేస్తున్న శ్రీసత్య

కోల్‌సిటీ: గోదావరిఖని తిలక్‌నగర్‌లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద అడిచెర్ల లావణ్య, శ్రీనివాస్ దంపతుల కుమార్తె శ్రీసత్య పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అన్నదానం చేశారు.

పాహిమాం.. ఆదిదేవా..

భక్తుల సందడి



పూజలు చేస్తున్న చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్

జ్యోతినగర్: గణపతి నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం ఎన్టీపీసీ రామగుండం ఏరియాలోని గణేశ్ మండపాల్లో భక్తుల సందడి నెలకొంది. భవానీ యూత్ ఆధ్వర్యంలోని కొలువుదీరిన గణపతికి ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్, ఆర్టీసీ చైర్మన్ సత్యనారాయణ పూజలు చేశారు. యూత్ కమిటీ సభ్యులు అతిథులను సత్కరించారు. ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్‌లోని ఆటో యూనియన్ ఆధ్వర్యంలోని వినాయక మండపం ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని ఎన్టీపీసీ ఎస్సై చంద్రకుమార్ ప్రారంభించారు.

ఆర్యవైశ్య సంఘం మండపంలో..



అన్నదానం చేస్తున్న ఆర్టీసీ చైర్మన్ సత్యనారాయణ

రామగుండం: రైల్వేస్టేషన్ ఏరియాలోని ఆర్యవైశ్య సంఘం వినాయక మండపంలో నిర్వహించిన పూజల్లో ఎమ్మెల్యే సత్యనారాయణ పాల్గొన్నారు. ఆర్టీసీ చైర్మన్‌ను ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు సన్మానించారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు రామిని శశిధర్, కాసనగొట్టు శ్యాంసుందర్, కట్కూరి రాజేంద్రప్రసాద్, లక్ష్మణ్, ఇల్లందుల శ్రీనివాస్, అజయ్, రాజశేఖర్, తాటిపెల్లి శివప్రసాద్ పాల్గొన్నారు.

సేఫ్టీ గణేశ్..!



అగ్నిమాపక పరికరాలు(వృత్తంలో)

జ్యోతినగర్: పర్యావరణ గణేశునికి మహా రక్షణ కల్పించారు. ఎన్టీపీసీ అన్నపూర్ణకాలనీలోని త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పది అడుగుల గణపతి విగ్రహం మండపంలో అగ్నిమాపక పరికరాలను ఉంచారు. అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు వీటిని ఉపయోగించి రక్షణ పొందేందుకు ఏర్పాటు చేసినట్లు యూత్ సభ్యులు వెల్లడించారు.

వర్కర్స్ కాలనీలో..



అన్నదానం చేస్తున్న నాయకులు

పాలకుర్తి: పాలకుర్తి మండలం బసంత్‌నగర్ వర్కర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద కేశోరాం పర్మినెంట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ రాజేశం తోపాటు సంఘం ప్రధాన కార్యదర్శి రవికుమార్, నాయకులు గణేశునికి పూజలు చేశారు. కన్నాల సర్పంచ్ సునీత, నాయకులు సూర సమ్మయ్య, ఎర్రం స్వామి, మాదాసు రాజ్‌కుమార్, కచ్చపాక తిరుపతి, సూర రవి, పొన్నం రామలింగం, నరేందర్, ముత్యం సంతోష్, తలారీ సంతోష్, సదానందం పాల్గొన్నారు.

విశ్వభారతిలో..

జ్యోతినగర్: ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీ విశ్వభారతీ పాఠశాలలో సామూహిక సరస్వతీ పూజలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలోని వినాయక సన్నిధిలో పాఠశాల చైర్మన్ యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సరస్వతీ పూజలు చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

సాయిమారుతి నగర్‌లో..

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్ కాలనీ సాయిమారుతినగర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున అన్నదానం జరిపారు. గోదావరిఖని టూటౌన్ సీఐ దేవారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కమిటీ అధ్యక్షుడు గడ్డం తిరుపతి పాల్గొన్నారు. పోతనకాలనీలోని వినాయక మండపం వద్ద అన్నదానం చేశారు. ఎన్‌సీ క్వార్టర్స్‌లోని వినాయకుని వద్ద సరస్వతి పూజలు నిర్వహించారు.



పూజలు చేస్తున్న సీఐ దేవారెడ్డి

తిరుమల సేవకు వెళ్తున్నవారికి చేయూత

జ్యోతినగర్: తిరుమల దేవస్థానంలో సేవ చేయడానికి వెళ్తున్న మహిళాబృందానికి స్థానిక కార్పొరేటర్ సోమారపు లావణ్య రూ.10వేలను అందించారు. గౌతమినగర్‌లోని ఆంజనేయస్వామి దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో 20 మంది మహిళలకు ట్రైన్ చార్జీలకు గాను అందించినట్లు వెల్లడించారు. హన్మాన్ ఆలయ కమిటీ సభ్యులు లింగమూర్తి, మురళీధర్‌శర్మ, మంజుల పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందిస్తున్న సోమారపు లావణ్య

కూరగాయల ధరలు

కిలో రూ.ల్లో..

టమాటా 50, మిర్చి 30, బీరకాయ 40, కాకర 30, క్యాబేజీ 40, క్యారెట్ 50, దొండకాయ 25, వంకాయ 60, ఆలుగడ్డ 20, పాలకూర 50, తోటకూర 40, కొత్తిమీర 100, మెంతికూర 120, మునగకాయలు 80

హలో సాక్షి..
మంథని : 9440381258
సెంటినరీకాలనీ : 9866444343
కమాన్‌పూర్ : 9849433556
ముత్తారం : 9705346624

సాక్షి పెద్దపల్లి
మన మంథని
సోమవారం | ఆగస్టు | 28 | 2017



విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించడానికి రామగిరి మండలం కల్వచర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్లు అలంకారప్రాయంగా ఉన్నాయి. బోధించే ఉపాధ్యాయులను నియమించకపోవడంతో వృథాగా మారాయి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440381258

పత్తి సాగు కలిసొచ్చేనా..?

- అనుకూలంగా వర్షాలు
- భారీగా పెట్టుబడులు పెడుతున్న రైతులు

కమాన్‌పూర్: ఈఏడాది మండలంలో రైతులు సాగు చేసిన పత్తిపంటలకు అనుకూలంగా వర్షాలు పడుతుండంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ ఏడాది అతివృష్టి, అనావృష్టితో పత్తి రైతులు కుదేలవుతున్నారు. గతేడాది పత్తిపంట సాగు చేయొద్దని ప్రభుత్వం ముమ్మర ప్రచారం చేయడంతో రైతులు వెనక్కి తగ్గి కొంత మేర పత్తిసాగు తగ్గించి ఇతర పంటలను సాగు చేశారు. పండించిన పత్తికి ప్రభుత్వం మద్దతు ధర క్వింటాల్‌కు రూ.4160 ప్రకటించినప్పటికీ ప్రయివేటు వ్యాపారులు పోటీ పడి రూ.5వేల నుంచి 6వేల వరకు కొనుగోలు చేయడంతో రైతులు ఈ ఏడాది మండల పరిధిలో గతేడాది కన్న 2500 ఎకరాల్లో పత్తిసాగు చేశారు.

భారీగా పెట్టుబడులు

పత్తిపంటలకు అనుకూలంగా వర్షాలు పడుతుండంతో పంటపై చీడపీడలు, తెగుళ్లు సోకుండా మందస్తుగా రైతులు సవ్యరక్షణ చర్యలు తీసుకుంటున్నారు. పంటను కంటికి రెప్పల కాపాడుకోవాడానికి రైతులు భారీగా పెట్టుబడి పెడుతున్నారు. దుక్కిదున్నుడు మొదలుకుని విత్తనాలు, ఎరువుల కొనుగులు, కూలీలు, కలుపు, అడుగుమందు వరకు రైతులు ఇప్పటికికే ఎకరాకు రూ.15 వేల వరకు పెట్టుబడి పెట్టారు. పత్తిపంటలపై చీడపీడల నివారించడానికి మార్కెట్‌లో వచ్చిన పరుగు మందులను కొనుగోలు చేయడానికి రైతులు వడ్డీ వ్యాపారులను అశ్రయిస్తున్నారు. పురుగు మందులను కొనుగోలు చేసి పంటపై పిచికారి చేస్తున్నారు.

అప్పుల ఊబినుంచి గట్టెక్కేనా..



కమాన్‌పూర్ మండలంలో సాగు చేసిన పత్తి

ఈ ఏడాది పత్తిసాగు మండలంలో గణనీయంగా పెరిగినందున ధర కొంత మేర రెట్టింపు చేసి సీసీఐ ద్వారా కొనుగోలు చేపట్టితే రైతులు అప్పుల ఊబి నుంచి గట్టెక్కుతామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పెట్టుబడులు పెరిగాయి



ఈ ఎడాది నాలుగు ఎకరాల్లో పత్తిపంట సాగు చేస్తున్నా. ఇప్పటికే ఎకరాకు రూ. 12 వేల వరకు పెట్టుబడి పెట్టినాను. పెట్టినపెట్టుబడులకు ఈ ఎడాది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పండించిన పత్తిని సీసీఐ ద్వారా బహిరంగ మార్కెట్లో పత్తి కొనుగోలు చేసి పత్తిరైతులను అదుకోవాలి.

– వెంకటేశం, రైతు, గుండారం

తెగుళ్ల నివారణకు చర్యలు



ప్రస్తుతం పత్తిపంటపై చీడపీడలు అశిస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చీడపీడల నివారణకు వ్యవసాయాధికారులను సంప్రదించాలి. అధికారుల సలహాలు సూచనల మేరకు పురుగు మందులను వాడాలి.

– బండి ప్రమోద్‌కుమార్, ఏవో, కమాన్‌పూర్

న్యూస్ బాక్స్

'ప్రాజెక్టులను అడ్డుకోవద్దు'

రామగిరి(సెంటినరీకాలనీ): రైతులకు అత్యంత ప్రయోజనం చేకూర్చే ప్రాజెక్టులను కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవద్దని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పూదరి సత్యనారాయణగౌడ్ అన్నారు. సెంటినరీకాలనీలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు నిర్వాసితుల పక్షాన పోరాడుతున్నామని కేవలం వారి స్వ పయోజనాల కోసమే పార్టీని వాడుకుంటున్నారని అన్నారు. రైతులందరు నిక్కచ్చిగా ఇస్తామంటే కాంగ్రెస్ నాయకులు రాద్ధాంతం చేస్తూ ప్రయోజనాలను అందుకుండా చేస్తున్నారని ఎద్దేవ చేశారు. సమావేశంలో నాయకులు పొన్నం సత్యనారాయణ, బేతు కుమార్ పాల్గొన్నారు.

బ్లాక్ కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌చార్జిగా అజీంఖాన్

మంథని(మహదేవపూర్): మహదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ బూత్‌కమిటీల ఎన్నికలు నిర్వహించేందుకు మంథని మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ అజీంఖాన్‌ను నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. బూత్ కమిటీ ఎన్నికల అనంతరం గ్రామశాఖ, మండలశాఖ ఎన్నికలు నిర్వహించి బ్లాక్ కాంగ్రెస్ కమిటీని నియమిస్తారు.

గొర్రెలు పంపిణీ

మంథని(మహదేవపూర్): మహదేవపూర్ మండలం అన్నారం, మెట్‌పల్లి గ్రామాల్లోని యాదవులకు ఆదివారం 600 గొర్రెలు పంపిణీ చేసినట్లు పశు వైద్యాధికారి రాజబాపు తెలిపారు.

ఆదిముక్తీశ్వరాలయాన్ని పరిశీలించిన ఎస్సై

మంథని(కాళేశ్వరం): కాళేశ్వరాలయం అనుబంధదేవాలయమైన ఆదిముక్తీశ్వరాలయంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు తాళం పగులగొట్టిన విషయం తెలిసిందే. ఆదివారం ఉదయం కాళేశ్వరం ఎస్సై తిరుపతిరావు ఆలయాన్ని పరిశీలించారు. అనుమానితులు ఎవరైనా కనిపిస్తే సమాచారం ఇవ్వాలని నైట్ వాచ్‌మెన్‌లకు సూచించారు. ఆయన వెంట ఈఓ బుర్రి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ఉమమహేశ్వర్ ఉన్నారు.

ప్రార్థనా మందిరాల్లో మొక్కలు నాటండి



మొక్క నాటుతున్న మైనార్టీ వెల్ఫేర్ అధికారి సుధాకర్

మంథని: జిల్లాలోని ప్రార్థనా మందిరాలు, మసీదుల్లో మొక్కలు నాటాలని జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి సుధాకర్ అన్నారు. మంథనిలోని సియోను ప్రార్థనా మందిరంలో హరితహారంలో భాగంగా ఆదివారం మొక్కలు నాటారు. మొక్కలను మనం పోషిస్తే అవి మనకు మంచి జీవ వాయువులను అందిస్తాయన్నారు. మంథని డివిజన్‌లో మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా రెండు వేల మొక్కలు నాటుతామని తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్లు పల్లె మాణిక్యం, వల్లూరి ప్రభాకర్, మంథని నవీన్, దయారాజు, క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అక్బర్ అలీకి సన్మానం



అక్బర్ అలీని సన్మానిస్తున్న నాయకులు

కమాన్‌పూర్: కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అక్బర్‌అలీని మండలంలోని గుండారంలో మైనార్టీ నాయకులు శనివారం రాత్రి పూలమాలతో ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షుడిగా నియామకానికి సహకరించిన మాజీ మంత్రి శ్రీధర్‌బాబుకు రుణపడి ఉంటానన్నారు. మైనార్టీల సంక్షేమ అభివృద్ధికి సహాయసహకారం అందిస్తూ మైనార్టీలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చి కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనగంటి జగదీశ్వర్‌రావు, ము త్తారం జెడ్పీటీసీ చొప్పరి సదానందం, నాయకులు రఫీక్, మజీద్‌ఖాన్, నవాబ్, మంజూర్, లల్లు పాల్గొన్నారు.



మన మంథని

సాక్షి పెద్దపల్లి

సోమవారం | ఆగస్టు | 28 | 2017

వెండితెర



వీఐపీ2
శ్రీనివాస(ఫోన్–241688)
అర్జున్‌రెడ్డి
రాజేశ్(ఫోన్–244807)
ఫిదా
న్యూఅశోక(ఫోన్– 244885)
జయ జానకి నాయక
ఊర్వశి(ఫోన్–244885)
కమాన్‌పూర్
లై
వెంకటేశ్వర
11:00, 2:00, 6:00, 9:00.

పచ్చని పంటపొలాలు



కమాన్‌పూర్: కమాన్‌పూర్ మండలం గుండారం రిజర్వాయర్ ఆయకట్ట కింద సాగు చేసిన పంట పొలాలు పచ్చదనంతో విర జిల్లుతున్నాయి. రిజర్వాయర్ కట్ట నుంచి చూస్తే వందల ఎకరాల్లో సాగు చేసిన పంట పొలాలు పచ్చదనంతోపాటు సమీపంలోని రామగిరిఖిల్లా చూపరులను ఆకట్టుకుంటోంది.

ఏకదంతా నమోస్తుతే..

- మూడో రోజు పూజలందుకున్న గణనాథుడు
- పలుచోట్ల అన్నదానాలు



లద్నాపూర్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం



కమాన్‌పూర్‌లో గణనాథునికి పూజలు చేస్తున్న భక్తులు

మంథని: గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం ఆది దేవుడైన గణనాథుడికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపయ్యకు ఇష్టమైన వంటకాలను వండిపెట్టి చల్లంగా చూడాలని వేడుకున్నారు.

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని శ్రీనగర్‌కాలనీలో నెలకొల్పిన గణనాథునికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆయా గ్రామాల్లో అన్నదానాలు చేశారు.

ముత్తారం: లద్నాపూర్ బ్రాంచి పోస్టాఫీస్ వద్ద శ్రీగణేశ భక్తమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కర్రరంగు వినాయకుడు ఆకట్టుకుంటోంది.



మంథనిలోని ఫ్రెండ్లీ గణనాథుడు

Zone Guide

29న నిధుల దుర్వినియోగంపై విచారణ

ముత్తారం: ముత్తారం మండలం మచ్చుపేట పంచాయతీలో నిధులు దుర్వినియోగమయ్యాయని కాసు లాలుకుమార్ డీపీవోకు చేసిన ఫిర్యాదుపై ఈనెల 29న డీపీవో ఆదేశాల మేరకు గ్రామంలో విచారణ చేపట్టనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో విజయ్‌కుమార్ తెలిపారు. ఈమేరకు గ్రామ పంచాయతీ రికార్డులతోపాటు సిబ్బంది హాజరుకావాలని పంచాయతీ కార్యదర్శికి మోమో జారీ చేసినట్లు తెలిపారు. స్థానిక సర్పంచ్ గోవిందుల పద్మ గ్రామపంచాయతీ నిధులను పెద్దమొత్తంలో దుర్వినియోగానికి పాల్పడిందని డీపీవోకు గతంలో ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈమేరకు స్పందించిన డీపీవో వేముల సుదర్శన్ నిధుల దుర్వినియోగంపై గ్రామంలో విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని ఎంపీడీవోను ఆదేశించారు.

గౌడ సంఘం యూత్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా విష్ణుగౌడ్



ముత్తారం: కౌండిన్య సర్వాయి పాపన్న గౌడ సంఘం యువజన విభాగం మంథని నియోజకవర్గ ఇన్‌చార్జిగా లక్కారంకు చెందిన తాళ్లపెల్లి విష్ణుగౌడ్‌ను నియమిస్తూ సంఘం జిల్లా అధ్యక్షుడు బాలసాని ఈశ్వర్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు నియామకపు పత్రాన్ని ఆదివారం విష్ణుగౌడ్‌కు అందజేశారు. కౌండిన్య సర్వాయి పాపన్న గౌడ సంఘం నియమ నిబంధనలు పాటిస్తూ గౌడ కుల అభ్యున్నతికి పాటుపడతానని విష్ణుగౌడ్ తెలిపారు.

ఇంటర్వ్యూ





డాక్టర్ ప్రణవ్
అంశం : మెదడువాపు వ్యాధి
వైద్యాధికారి, ముత్తారం

ప్రశ్న: మెదడువాపు వ్యాధి ఎలా వస్తుంది?

జవాబు: క్యూలెక్స్ దోమకాటు వల్ల మెదడు వాపు వ్యాధి వస్తుంది.

ప్రశ్న: వ్యాధి ఎలా వ్యాపిస్తుంది?

జవాబు: క్యూలెక్స్ దోమ ద్వారా 2 నుంచి 14 ఏళ్ల లోపు పిల్లలకు ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది.

ప్రశ్న: వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయి?

జవాబు: అకస్మికంగా జర్వం వచ్చి తీవ్రత ఎక్కువ కావడం, కళ్లు అసాధారణంగా తిప్పుడు, అపస్మారక స్థితి సంభవించడం, పక్షవాతానికి గురికావడం, వాంతులు, విరోచనాలు, శరీరం మెలికలు తిరిగి కొట్టుకోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

ప్రశ్న: వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలేమిటి?

జవాబు: వ్యాధిగ్రస్తులను గుర్తించి త్వరగా వైద్యం చేయించాలి. వాంతులు అవుతున్నట్లయితే నోటిలోని ద్రవాలను బయటకు తీయాలి. పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

ప్రశ్న: వ్యాధికి చికిత్స ఏమిటి?

జవాబు: మెదడు వాపు వ్యాధికి పూర్తిస్థాయిలో చికిత్స లేదు. లక్షణాలను బట్టి ఉపశమన చర్యలు చేపట్టాలి. ఎంత త్వరగా వైద్యం చేయిస్తే అంత ఎక్కువ ఉపశమనం లభిస్తుంది. వ్యాధి ముదరడం వల్ల కలిగే దుష్ఫలితాలు జీవితాంతం ఉండిపోతాయి.

ప్రశ్న: వ్యాధికి నివారణ చర్యలు ఏమిటి?

జవాబు: జ్వరం వచ్చిన వెంటనే పిల్లలను ఆస్పత్రికి తీసుకెళ్లాలి. పిల్లలకు తప్పకుండా మెదుడువాపు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి. పందులను ఊరికి కనీసం 5కిలోమీటర్ల దూరంలో ఉంచాలి. దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

– ముత్తారం

పీఆర్‌టీయూ మండల కమిటీ నియామకం



గాదర్ల కొంరయ్య

ముత్తారం: పీఆర్‌టీయూ నూతన మండల కమిటీని ఆదివారం నియమించుకున్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో 2017–19 సంవత్సరానికి కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గాదర్ల కొంరయ్య, ప్రధాన కార్యదర్శిగా మద్దెల కొంరయ్య, అసోసియేట్ అధ్యక్షుడిగా గుండె కూచయ్య, మహిళా ఉపాధ్యక్షురాలిగా అనుముల రమాదేవి, కార్యదర్శిగా ఆడెపు రవి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా మేరుగు రాజు, గోవిందరావు, యేల్పుల రాధిక, జిల్లా కార్యదర్శిగా వేగోళపు సత్యనారాయణ, మహిళా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నిర్మలామేరిలను నియమించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్రు సురేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్, ఎన్నికల అధికారిగా బండారి రాజమల్లు పాల్గొన్నారు.

అసంపూర్తిగా కమ్యూనిటీ భవనం



అర్ధంతరంగా నిలిచిన భవనం

కమాన్‌పూర్: మండలంలోని గుండారంలో వీరభద్ర కుల సంఘానికి ఆరేళ్ల క్రితం నిర్మించన కమ్యూనిటీహాల్ భవనం నిధుల కొరతతో నిర్మాణ పనులు నిలిచి అసంపూర్తిగానే దర్శనమిస్తోంది. పలుమార్లు కుల సంఘం పెద్దలు నిధులు మంజూరు చేయాలని కోరినా స్పందించడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

నేటి నుంచి మండలస్థాయి క్రీడాపోటీలు

కమాన్‌పూర్: మండల స్థాయి అండర్–14, అండర్–16 బాలబాలికలకు మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో సోమవారం నుంచి క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో పల్లెపాటి సంపత్‌రావు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కన్వీనర్ సత్యనారాయణరెడ్డి తెలిపారు. 28న బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, 29న బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

సోమవారం | ఆగస్టు | 28 | 2017 సాక్షి

కొత్త కొత్తగా..

ఇంజినీరింగ్ అదో సరికొత్త ప్రపంచం. పుష్కరకాల విద్యాభ్యాసంలో కనీవిని ఎరుగని కొత్త పరిసరాలు. సహచర విద్యార్థుల పరిచయాలు. మూడేళ్ల సీనియర్ల చిలిపి అల్లర్లు. అధ్యాపకులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల హుందాతనం. సరికొత్తల్యాబ్‌లు. ఇలా ఇంజినీరింగ్ కళాశాలలు కొత్తకొత్తగా ఉంటాయి. ఇంటర్ పూర్తి చేసుకుని జీవిత లక్ష్యాన్ని ఎంచుకుని విద్యార్థులు సరికొత్త ఆశలతో నెలరోజుల క్రితం ఇంజినీరింగ్‌లో అడుగు పెట్టారు. ఈ సందర్భంగా వారి అనుభూతులపై కథనం..


పరిచయం చేసుకుంటున్న విద్యార్థులు

- కొత్త పరిసరాలు.. సరికొత్త పరిచయాలు
- ఇంజినీరింగ్‌లో అడుగుపెట్టిన ఫ్రెషర్స్
- లక్ష్యంవైపు తొలి అడుగు
- సీనియర్లు.. అధ్యాపకుల సహకారం
- విజయతీరాలకు చేరుతామంటున్న ‘టెక్’ స్టూడెంట్స్

అల్గునూర్(మానకొండూర్): తిమ్మాపూర్ శివారులో శ్రీచైతన్య, వాగేశ్వరి, జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయి. ఒక్కో కళాశాలలో ట్రిపుల్‌ఈ, ఈసీఈ, మెకానికల్, సివిల్, కంప్యూటర్స్ కోర్సులు ఉన్నాయి. ప్రతీ కోర్సులో 60 మంది చొప్పున ప్రతీ కళాశాలలో ఈసారి 500 మంది విద్యార్థులు అడుగు పెట్టారు. మూడు కళాశాలల్లో కలిసి 1500 మంది విద్యార్థులు జాయిన్ అయ్యారు.

క్యాంపస్‌లో కొత్తకొత్తగా..

ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు ఎన్నో ఆశలతో అడుగు పెట్టిన ఫస్టియర్ విద్యార్థులకు ఆయా కళాశాలలు అందమైన మొక్కలు, పచ్చని వాతావరణం స్వాగతం పలుకుతున్నాయి. విశాలమైన క్యాంపస్ పరిసరాలు వారిలో టెన్షన్ తొలగిపోయేలా చేస్తున్నాయి.

సీనియర్ల స్వాగతం

ఆయా కళాశాలల్లో చదువుతున్న సీనియర్ ఇంజినీరింగ్ విద్యార్థులు జూనియర్లకు సాదర స్వాగతం పలుకుతున్నారు. ఇంజినీరింగ్ అంటే సీనియర్ల ర్యాగింగ్, వేధింపులు ఉంటాయను కున్న కొత్త విద్యార్థులు సీనియర్లు అందిస్తున్న సహకారం చూసి ఆశ్చర్యపోతున్నారు.

సీనియర్లతో పరిచయం

జూనియర్లు, సీనియర్లు పరిచయం చేసుకుంటున్నారు. సీనియర్లే జూనియర్ల తరగతి గదులకు వెళ్లి.. ప్రతీ విద్యార్థి నిర్భయంగా మాట్లాడేలా ప్రోత్సహిస్తున్నారు.. పరిచయం కొత్తగా, వినూత్నంగా ఉండాలని సూచిస్తున్నారు. కొత్తకొత్త ఆలోచనలు, భావన, ఊహలకు అవకాశం కల్పిస్తున్నారు.

అనుభవ పాఠాలు పంచుతూ..

సీనియర్లు మూడేళ్లుగా కళాశాలలో తాము నేర్చుకున్న పాఠాలు, అనుభవాలు జూనియర్లకు వివరిస్తున్నారు. లక్ష్యాన్ని సాధించేందుకు దిశానిర్దేశం చేస్తున్నారు. తాము నేర్చుకున్న పాఠాలు, రికార్డులు, రైటింగ్ నోట్స్ అందించి వారికి ఉపయోగకరమైన అంశాల తెలియజేస్తున్నారు.

అధ్యాపకుల దిశానిర్దేశం

ఉన్నత లక్ష్యం.. అత్యున్నత ఆశయంలో కళాశాలలో అడుగుపెట్టిన నూతన విద్యార్థులకు ఆయా కళాశాలల్లోని అనుభవజ్ఞులైన అధ్యాపకులు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ప్రతీ విద్యార్థితో ముఖాముఖి పరిచయం చేసుకుని వారి లక్ష్యాన్ని, కుటుంబ నేపథ్యం గురించి తెలుసుకుంటున్నారు. ఆందోళన, భయం, టెన్షన్ ఫీల్‌అవుతున్నవారికి సైకాలజిస్టులతో కౌన్సెలింగ్ ఇప్పిస్తున్నారు. గమ్యం వైపు ధైర్యంగా సాగేలా ప్రోత్సహిస్తున్నారు. భవిష్యత్‌లో అవకాశాల గురించి వివరిస్తున్నారు.

నాన్న ఆశయం నెరవేరుస్తా



మా స్వగ్రామం జగిత్యాల జిల్లా సారంగాపూర్. మానాన్న స్వామిరెడ్డిరైతు. మేము ఇద్దరం అన్నదమ్ములం. మమ్మల్ని ఉన్నత స్థితిలో చూడాలనేది నాన్న ఆశయం. ఆయన ఆశయం నెరవేరుస్తా. మెకానికల్ ఇంజినీర్ అవుతా.

– పి.రాకేశ్, మెకానికల్, వాగేశ్వరి కళాశాల

అమ్మానాన్నల కష్టం తీరుస్తా



మాది చొప్పదండి. అమ్మానాన్న వ్యవసాయం చేస్తూ కష్టపడి నన్ను చదివిస్తున్నారు. చిన్నతనం నుంచి మాకోసం వాళ్లు నిరంతరం శ్రమిస్తున్నారు. నేను బీటెక్ పూర్తిచేసి మంచి ఉద్యోగం సాధించి అమ్మానాన్న కష్టాలు తీరుస్తా.

– జాహ్నవి, సీఎస్‌ఈ, జ్యోతిష్మతి కళాశాల

ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యం



మా స్వగ్రామం కొత్తపల్లి. ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే నాలక్ష్యం. టెక్నికల్ కోర్సులు చదవితే మంచి ఉద్యోగం వస్తుందనే ఈసీఈ కోర్సులో జాయిన్ అయ్యాను. కళాశాల వాతావరణం బాగుంది. సీనియర్లు సహకారం అందిస్తున్నారు.

– సాయిశ్రీజ, ఈసీఈ, శ్రీచైతన్య కళాశాల

కొత్త ఆవిష్కరణలకు ఆస్కారం



మన ఆలోచనలో కొత్తగా ఉండాలని ఎప్పుడూ మానాన్న అంటుంటారు. అందుకే నేను బీటెక్‌లో సివిల్ ఇంజినీరింగ్ కోర్సు ఎంచుకున్న. ఉన్నత చదువు చదివి నూతననిర్మాణాలు చేపడతా. మా కాలేజీలో సీనియర్ల ప్రోత్సాహం బాగుంది.

– సాహిత్య, సివిల్, శ్రీచైతన్య కళాశాల


విజయోస్తు...



కొత్తగా ఇంజినీరింగ్‌లో చేరిన విద్యార్థులు బీటెక్ విద్య ఇంతవరకు చదివిన చదువుకు చాలా భిన్నమైనది. ఇంటర్‌లో నిర్దేశించుకున్న లక్ష్యం నెరవేర్చుకునే సదావకాశం ఇది. మన కోసం తల్లిదండ్రులు ఎంత కష్టపడుతున్నారనే ఆలోచన మదిలో ఉండాలి. లక్ష్యం నిత్యం మన కళ్లలో మెదలాలి. అప్పుడే విజయం మన దరిచేరుతుంది.

– జువ్వాడి సాగర్‌రావు, జ్యోతిష్మతి విద్యాసంస్థల చైర్మన్

కలలు నిజం చేసుకోవాలి..



ప్రతీ విద్యార్థికి ఒక లక్ష్యం ఉండాలి. మా కళాశాలలో బీటెక్ ఫస్టియర్‌లో చేరిన విద్యార్థులంతా లక్ష్యసాధనకు మార్గాలు అన్వేషిస్తూ ఇక్కడకు వచ్చారని భావిస్తున్నాం. వారు గోల్ రీచ్‌కావడానికి సాకారం అందిస్తాం.విద్యార్థి వేసే ప్రతీ అడుగును నిశితంగా గమనిస్తాం.విజయ తీరాలకు చేరుస్తాం.

– గంట్ర శ్రీనివాస్‌రెడ్డి, వాగేశ్వరి విద్యాసంస్థల కరస్పాండెంట్

ఉన్నత భవిత



ఉన్నత లక్ష్యంతో ఇంజినీరింగ్ చదివేందుకు మా కళాశాలలో అడుగు పెట్టిన ప్రతీ విద్యార్థి భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దుతాం. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కన్న కలలు, వారి ఆకాంక్షలు అధ్యయనం చేస్తాం. ప్రతీ విద్యార్థి శక్తి సామర్థ్యాలను అంచనా వేస్తాం. ఆదిశగా బోధన అందిస్తాం.

– ముద్దసాని రమేశ్‌రెడ్డి, శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్

‘సర్వేంద్రియానాం నయనం ప్రధానం’.. అన్నారు పెద్దలు. అందమైన సృష్టిని చూడాలంటే కంటిచూపు ముఖ్యం. చీకట్లో మగ్గుతున్న వారెందరో కంటిచూపు కోసం ఎదురు చూస్తున్నారు. మనం మరణించిన తరువాత నేత్రాలు వృథాగా మట్టిలో కలవకుండా, బూడిద కాకుండా.. మరొకరికి చూపునిద్దాం. మనకళ్లకు పునర్జన్మను ప్రసాదిద్దాం. దివంగత రాజీవ్‌గాంధీ, సోనియా గాంధీ 1986 ఆగస్టు 25న మొట్టమొదటి సారిగా నేత్రదాన వాగ్దానం చేశారు. నాటి నుంచి ఏటా దేశవ్యాప్తంగా జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ప్రారంభమైన పక్షోత్సవాలు సెప్టెంబర్8 వరకు కొనసాగనున్నాయి. ఈ నేపథ్యంలో ‘సాక్షి’ కథనం..



లోకాన్ని చూపిద్దాం

సర్వేంద్రియానాం.. నయనం ప్రధానం

- ఒకరిగా మరణించి... ఇద్దరిగా జీవిద్దాం
- అంధులకు కంటి చూపును ప్రసాదిద్దాం
- విస్తృత ప్రచారం చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు
- ప్రారంభమైన ‘జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు’

కోల్‌సిటీ/కొత్తపల్లి: దేశంలో ఏటా కోటి మందికిపైగా వివిధ కారణాలతో మృతి చెందుతున్నారు. 12 లక్షల పైచిలుకు మంది కార్నియా అంధత్వంతో బాధపడుతున్నారు. వీరిలో 60శాతం 12 సంవత్సరాలోపు చిన్నారులే ఉన్నారనే నివేదికలు కలవర పెడుతున్నాయి. వీరంతా కార్నియల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. ఏటా 25వేల కొత్త కేసులు నమోదవుతున్నాయి. రెండు లక్షనేత్రాలు అవసరముంటే కేవలం 40వేల నేత్రాలను సేకరిస్తున్నారు. నేత్రదానంలో హైదరాబాద్ మొదటి స్థానంలో ఉండగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెండో స్థానం ఉంది. ఇప్పటి వరకు జిల్లాలో వివిధ సంస్థల ద్వారా 6 వేలకు పైగా నేత్రాదాన అంగీకర పత్రాలు సేకరించారు. 3100కు పైగా నేత్రాలు సేకరించారు.

కార్నియల్ అంధత్వం అంటే...

కంటి కనుపాపపై అద్దంలా కనిపించే పొరనే కార్నియా(శుక్ల పటలం) అంటారు. కంటి వ్యాధి సోకినా, గాయమైనా కార్నియా చెడిపోతే కంటి చూపు మందగించడం, కొన్ని సందర్భాల్లో చూపును కోల్పోవడం జరుగుతుంది. దెబ్బ తగలడం, పౌష్టికాహారం తీసుకోకపోవడం, వంశపారంగా సంక్రమించే వ్యాధి, గాయాలు, ఇన్‌ఫెక్షన్ తదితర కారణాలతో కంటి చూపు మసకబారుతుంది. దానం చేసిన నేత్రం ద్వారా కార్నియా మార్పిడితో, పోగొట్టుకున్న కంటి చూపును తిరిగి పొందవచ్చు.

ఒకరి నేత్రాలు.. ఇద్దరికి చూపు

ఒకరి నేత్రదానంతో ఇద్దరికి చూపు ప్రసాదించవచ్చు. 6 గంటల లోపు మరణించిన వ్యక్తి నేత్రాలు సేకరించాలి. నేత్రదానం చేయడానికి వయస్సు పరిమితి లేవు. మరణించిన వ్యక్తి నేత్రాల్లోని కార్నియాను స్టెరైల్ పద్ధతి ద్వారా అనుభవజ్ఞులైన ఆఫ్థాల్మిక్ అసిస్టెంట్లు లేదంటే శిక్షణ పొందిన వైద్యసిబ్బంది సేకరిస్తారు. మరణించిన వ్యక్తి కంట్లోని టిష్యూ తడిగా ఉండేందుకు జాగ్రత్తలు పాటించాలి. నేత్రదానం చేయాలనుకున్న వారు దగ్గరలోని స్వచ్ఛందసంస్థలకు, ఐబ్యాంక్‌లకు సమాచారం ఇవ్వాలి. మరణించిన వ్యక్తి ఇదివరకే నేత్రాలు దానం చేస్తున్నట్లు ప్రతిజ్ఞ చేసినా, చెయ్యకపోయినా వారి కుటుంబ సభ్యుల అనుమతితో నేత్రాలను తీసుకోవచ్చు.

దానం చేసిన కళ్లు విక్రయించొద్దు

మనదేశంలో దానం చేసిన కళ్లకు కొరత ఏర్పడింది. కళ్లను తొలగించిన తర్వాత వాటిని ఐ బ్యాంకులో విశ్లేషించి ప్రాసెస్ చేస్తారు. కార్నియాను 96 గంటలలోపు ట్రాన్స్‌ప్లాంట్ చేస్తారు. ఐ బ్యాంకులు మానవ అవయవ మార్పిడి చట్టం పరిధిలోకి వస్తాయి. దానం చేసిన కళ్లను కొనరాదు, విక్రయించరాదు. అది చట్ట ప్రకారం నేరం.

విస్తృత ప్రచారం...

జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకొని పలు స్వచ్ఛంద సంస్థలు నేత్రదానం ఆవశ్యకతపై కరపత్రాలు, సినిమా స్లైడ్స్. గోడప్రతులు ద్వారా ప్రచారం చేస్తున్నాయి. ఇప్పటికే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పలు స్వచ్ఛంద సంస్థలు, కరీంనగర్‌లో రేకుర్తి లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కల్పిస్తున్నారు. గోదావరిఖనికి చెందిన ‘సదాశయ ఆర్గాన్ ఫౌండేషన్’ సంస్థ విస్తృత ప్రచారం చేస్తోంది.

వృత్తి ఇంజినీర్.. ప్రవృత్తి సమాజసేవ



కరీంనగర్‌లోని కాపువాడకు చెందిన కోల అన్నారెడ్డిది వృత్తి ఇంజినీర్. ప్రవృత్తి సమాజసేవ. ఇంజినీర్‌గా లయన్స్, అలయన్స్ క్లబ్స్, రెడ్‌క్రాస్ సంస్థ, రేకుర్తి లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి ట్రస్టు బోర్డు సభ్యుడిగా సేవలందిస్తున్నారు. ఇప్పటి వరకు 4 వేలకు పైగా నేత్రాలను సేకరించారు. చూపులేని వారికి కంటిపాపగా నిలుస్తున్నారు.2017లో న్యూఢిల్లీకి చెందిన స్వచ్ఛందసంస్థ ఎడ్యుకేషన్ ఎక్స్‌లెన్సీ అవార్డు, 2016లోలయన్స్ క్లబ్, అలయన్స్ క్లబ్, రెడ్‌క్రాస్ సొసైటీల షైనింగ్ స్టార్ అవార్డు, 2014లో రాజీవ్‌గాంధీ గోల్డ్‌మెడల్, 2012లో అప్పటి కేంద్రమంత్రి చిరంజీవిచే ప్రశంసా పత్రం, 2012లో పీఎంజీఎఫ్ అవార్డు అందుకున్నారు.


మరణించిన వ్యక్తినుంచి నేత్రాలు స్వీకరిస్తున్న వైద్యులు


కోల అన్నారెడ్డికి సన్మానం (ఫైల్)

నేత్రాలు సేకరించే సంస్థలు

- జిల్లా ప్రధానాస్పత్రి నేత్రదాన సేకరణ కేంద్రం: 0878-2240337
- లయన్స్ క్లబ్ ఉదార కంటి ఆస్పత్రి రేకుర్తి, కొత్తపల్లి మండలం: 0878-2253131, 2285318
- లయన్ కోల అన్నారెడ్డి, నేత్రవైద్యశాల ట్రస్టుబోర్డు సభ్యుడు: 9849059538
- టి.శ్రవణ్‌కుమార్, సదాశయ ఆర్గాన్ ఫౌండేషన్, గోదావరిఖని: 9848609591
- తానిపర్తి గోపాల్‌రావు, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, నేత్రాల సేకరణ ఇన్‌చార్జి: 9849084589
- ఎల్‌వీ ప్రసాద్ ఐ బ్యాంక్ హైదరాబాద్: 9849545822, 040-23548266
- ఐ బ్యాంక్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంస్థ: టోల్‌ఫ్రీ 1919/1053


నేత్రదానానికి ప్రతిజ్ఞ చేశా



మరణానంతరం నా రెండు కళ్లు దానం చెయ్యడానికి 2014 ఆగస్టులో ప్రతిజ్ఞ చేశా. చూపులేని అంధులను చూస్తుంటే బాధగా ఉంటుంది. నేత్రదానంపై ప్రజల్లో అవగాహన రావాలి. ప్రతీ ఒక్కరూ నేత్రాలు దానం చేయడానికి ముందుకు రావాలి.

– కొంకటి లక్ష్మీనారాయణ, రామగుండం నగర మేయర్

220 మందికి చూపునిచ్చాం



సదాశయ ఆర్గాన్ ఫౌండేషన్ ద్వారా 400కు పైగా కార్యక్రమాలు చేపట్టడంతో నేత్ర, అవయవదానంపై వేలాది మంది ముందుకు వచ్చారు. ఇప్పటి వరకు మరణించిన 110 మంది నుంచి కార్నియాలను సేకరించి. 220 మందికి కంటి చూపును అందించడానికి కృషి చేశాం.

– టి.శ్రవణ్‌కుమార్, గోదావరిఖని

ప్రత్యేక చట్టం రావాలి



మనిషి మరణించాక కళ్లు వృథాకాకుండా నేత్రదానం చేయండి. ఇందు కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలి. కొన్ని దేశాల్లో మృతదేహాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అవయవాలను మరొకరిని అమర్చుతుంది. ఈ దిశగా కృషి చేయాలి.

– డి.నిరంజన్, నేత్ర వైద్యనిపుణులు